

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

18-11-2022 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 288, పేజీలు : 12 వెల : 6.50



ఇక ఎల్‌పిజి సిలిండర్లకు క్యూఆర్ కోడ్

కువైట్‌లో ఏడుగురికి సామూహిక మరణశిక్ష

9లో


# 'నవరత్న' సంక్షేమం నిరంతరం



● ఖర్చుకు వెనుకంజ వేసేది లేదు.. ● పట్టణాల్లో తక్కువ ధరకు ఇళ్లు ● మూడు కేటగిరీల్లో ప్లాట్ల కేటాయింపు ● రైతులకు తోడుగా ఆర్బీకేలు: సిఎం జగన్

**విజయవాడ.నవంబరు17, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు విషయంలో ఆర్థికంగా ఎంతటి వ్యయాన్ని చేయడానికైనా ప్రభుత్వం వెనకడుగు వేయదని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. నవరత్నాల పథకాల పరిధిలోని అన్ని సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియగా జరగాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి సూచించారు. ప్రయోజనంకోసం అర్జీలు దాఖలు చేసుకున్న వారికి అర్హత ఉంటే నిర్దిష్ట వ్యవధిలో లబ్ధికలిగించాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలోను రైతులకు అంతంత దగ్గరగా ఈ వ్యవస్థ ఉంటూ విత్తనం వేసే దగ్గర నుంచి పంటను అమ్ముకునేంత వరకు ప్రతి అడుగులోను రైతులకు తోడుగా ఉండే విధంగా ఆర్బీకెలు తీర్చిదిద్దబడ్డాయన్నారు.

ప్రస్తుతం అన్ని గ్రామాల్లోను రైతు భరోసా కేంద్రాలన్ని పని చేస్తున్నాయన్నారు. రైతులందరికి శాశ్వతంగా ఆర్బీకెల ద్వారా ప్రయోజనం కలిగే ఈ విధంగా వాటి నిర్వహణ కోసం సొంత భవనాల నిర్మాణం జరుగుతుందన్నారు. ఈ నిర్మాణాలు నిర్దిష్టవ్యవధిలో పూర్తయ్యే విధంగా ఒక ప్రణాళికను అనుసరించి చేపడుతున్నట్లు వివరించారు. రైతులకు సంబంధించిన అన్ని విషయాల్లో సలహాలు. సూచనలు ఇస్తునే ఆర్బీకేలు రైతులు ఏదైనా కొనుగోలు చేయాలంటే అందుకు అవకాశం లభిస్తోందన్నారు. విత్తనాల దగ్గరనుంచి పురుగు మందులు, ఎరువులు ఏదైనా సరే రైతులు కొనుగోలు చేసేటప్పుడు రైతులు నష్టపోకూడదన్నారు. నాణ్యతలేని వస్తువులు రైతులు కొనుగోలు చేసే పరిస్థితి ఇకపై ఉండకూడదన్నారు. అందుకు అనుగుణంగా రైతు భరోసా కేంద్రాలను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. విత్తనంగాని, ఎరువుగాని, పురుగు మందుగాని గవర్నమెంట్ టెస్ట్ చేసి, గ్యారంటీ ఇచ్చిన ఈ.క్వాలిటీ స్టాండర్డ్ మీద గవర్నమెంట్ స్టాంప్ వేసి, వాటిని గ్రామాల్లో రైతుల దగ్గర ఆర్డర్ ప్లేస్ చేసిన వెంటనే 48గంటల నుంచి 72 గంటల్లోపు పూర్తిగా అందుబాటులోకి తీసుకుని వచ్చి గ్రామాల్లోనే రైతులకు ఇచ్చే పరిస్థితి కన్పిస్తుందన్నారు. తద్వారా కల్తీలేని విత్తనాలు, పురుగు మందులు, ఎరువులు రైతులకు ఇవ్వాలనే తాపత్రయంతోనే అత్యంత పకడ్బందీగా రైతు భరోసా వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు వివరించారు. ఇప్పుడు ప్రతి గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలు కన్పిస్తున్నాయన్నారు. ఇదే ఆర్బీకెల్లోనే వ్యవసాయసహాయకులు అందుబాటులో ఉంటున్నారన్నారు. ఈ- క్రాపింగ్ విధానం ఇక్కడ నుంచే జరుగుతుందన్నారు. ఇదే కేంద్రాల పరిధిలోనే ఏ పంటలకు కనీస గిట్టుబాటు ధరలు మార్కెట్‌లో లభిస్తున్నాయనే అంశంపై అవగాహన లభిస్తోందన్నారు, సాగునుంచి ఉత్పత్తి వరకు వ్యవసాయదారుని పెట్టుబడి ఖర్చును దృష్టిలో ఉంచుకుని గిట్టుబాటు ధర ఉంటుందన్నారు. ఇందుకు అనుగుణంగా ప్రతి రైతు భరోసా కేంద్రంలో గిట్టుబాటు ధరలను వివరించే పోస్టరు అందుబాటులో ఉంటుందన్నారు. ఎవ్వరైనా రైతు ఆ గ్రామంలో గిట్టుబాటు ధరలకు భిన్నంగా తక్కువ ధరకు పంటను అమ్ముకోవాల్సిన పరిస్థితి ≫2

# అన్నీ తీరుస్తాం

## ఆందోళన వద్దు : ఉద్యోగులకు సూచించిన మంత్రి బొత్స

## ఉద్యోగులను రాజకీయాలకు వాడుకునే ఆలోచన ప్రభుత్వానికి లేదు : సజ్జల

**విజయవాడ,నవంబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వానికి ఉద్యోగులంటే క్రియాశీలక బాధ్యత ఉందని విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. ఉద్యోగుల సమస్యలన్నింటిని ప్రయత్నించే దిశలో ప్రభుత్వం ముందడుగులు వేస్తోందన్నారు. ఇదే సందర్భంలో వారి సమస్యలకన్నా రాష్ట్రంలోని కోట్ల మంది ప్రజల సమస్యలే ముఖ్యమన్నారు. సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతాంశాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమ సలహాదారుగా చంద్రశేఖర్‌రెడ్డి బాధ్యతలు చేపట్టారన్నారు. ఈ సందర్భంగా మంత్రి బొత్స సత్యనారాయణ, ప్రభుత్వ సలహాదారుల సజ్జల రామకృష్ణారెడ్డి ఉద్యోగులతో సమావేశమయ్యారు. ఉద్యోగులకు జీతాల రూపంలో ప్రభుత్వం రూ.80వేల కోట్లు ఖర్చు చేయాల్సి వస్తోందన్నారు. పీఆర్సీ వల్ల ఉద్యోగులకు నష్టం జరిగిందంటూ ప్రచారం చేయడం సరికాదన్నారు. ఉద్యోగుల సమస్యలు ఎప్పుడూ ఉంటాయన్నారు. వారికి తీరే కోరికలు ఉంటే మంచిదని వ్యాఖ్యానించారు. ఉద్యోగుల సమస్య లను ఆర్థికంశాలకు లోబడి పరిష్కరిస్తాం దన్నారు. 12వ పీఆర్సీ వేయమని కోరడం తప్పు లేదన్నారు. ఉద్యోగుల సమస్యలన్నింటిని సీఎం జగన్ సానుకూల రీతిలో తీసుకుంటారన్నారు. అయితే ప్రభుత్వాన్ని అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకోవడానికి, పరిష్కారం చేయడానికి అవకాశం ఇవ్వాలన్నారు. ఉద్యోగులు కొన్ని అంశాలపై కోర్టులకు వెళ్లటంవలన ప్రభుత్వానికి ≫2



రోడ్డు షోలో మాట్లాడుతున్న మాజీ సిఎం చంద్రబాబునాయుడు

# సంపద సృష్టించే పార్టీ 'తెలుగుదేశ'మే

## ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసింది నేనే..... కానీ అది కనుమరుగైంది

### 'బాదుడేబాదుడు' రోడ్ షో కార్యక్రమంలో మాజీ సిఎం చంద్రబాబు

**ఆదోనిలీగల్ / ఎమ్మిగనూర్ నవంబరు17, ప్రభాత వార్త ;** సంపదను సృష్టించేపార్టీ తెలుగుదేశం పార్టీయేనని, నాకు డబ్బు సంపాదించేమార్గం, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంబాగాతెలుసునని టిడిపి అధినేత, మాజీ సిఎం చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. 'బాదుడేబాదుడు' కార్యక్రమంలో భాగంగా ఆదోని, ఎమ్మిగనూర్ రోడ్ షో కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గురువారం పట్టణంలోని చేకూరి ఫంక్షన్‌హాల్‌లో ఉదయం నియోజకవర్గంలోని ముఖ్య నాయకులతో సంప్రదించారు. నియోజకవర్గ ఇన్‌చార్జిలు కె.మీనాక్షినాయుడు, జయనాగేశ్వరరెడ్డి, తిక్కారెడ్డి, కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి తదితరులు బాబు వెంట ఉన్నారన్నారు. స్థానిక పోలీస్ కంట్రోల్ రూం (వైజీఆర్ సర్కిల్)నందు భారీ జన సందోహం మధ్యలో చంద్రబాబునాయుడు ప్రసంగించారు. ఆదోనిలో భారీగా కర్నాటక మద్యం, ఇసుక అక్రమ రవాణా మూడు పువ్వులు, ఆరు కాయలుగా వర్థిల్లుతోందని విమర్శించారు. అధికార పార్టి నేతలు ఇంత అక్రమాలకు పాల్పడుతున్న అధికారులు చోద్యం చూస్తున్నారన్నారు. ఆదోని అన్ని విధాలుగా వెనకబడి ఉందని వైఎస్సార్సీ పాలనలో ప్రజలకు కష్టాలు అధికమయ్యాయన్నారు. డీజిల్, పెట్రోల్, నిత్యావసర ధరలు, గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. అలాగే ఆస్తి పన్ను, నీటి పన్నులతో పాటు చెత్తపై కూడా పన్నులు విధించే ఇలాంటి చెత్త సిఎంతో ప్రజలు విసుగు చెందారన్నారు.

హైదరాబాద్‌లో ఐటీరంగాన్ని అభివృద్ధి చేసింది తానేనని, అలాంటి ఐటీరంగంలో ఎందరికో ఉపాధి లభించిందన్నారు. యువత ఉపాధి లేక కష్టాలు పడుతున్నారన్నారు. వైఎస్సార్సీ పాలన గుండాలు, రౌడీల పాలనగా మారిందని, ≫2

# జనసేనతో కలిసి పోటీ

## ◆ టిడిపితో పొత్తు ఉండదు.. ◆ జనసేన ఆ పార్టీతో కలవదు.. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు



**విజయవాడ,నవంబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ (జెఎస్పీ)తో కలిసే తమ పార్టీ ఎన్నికల్లో పోటీ చేస్తోందని బిజెపి ఎపి అధ్యక్షుడు సోము వీర్రాజు స్పష్టం చేసారు. తెలుగుదేశం వారసత్వపు పార్టీ అని, టిడిపితో తాము కలిసి ముమ్ముందుకు వెళ్లే ప్రసక్తే లేదన్నారు. పవన్ తమతో ఉంటారని తమ పార్టీ అధిష్టానం తెల్చిచెప్పిందని వివరించారు. ఆ మేరకు మీడియాతో ఆయన మాట్లాడారు. ఈ విషయంలో ఎలాంటి అనుమానాలకు, అభ్యంతరాలకు తావులేదని స్పష్టంచేసారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు గతనెల నుంచి విశాఖ కేంద్రంగా కొనసాగుతుంది. జోరున వాన కురుస్తున్నా ఆ నగరంలో గత నెల15 విశాఖ గర్జన జరిగింది. ఈ గర్జనపై ఆయా రాజకీయ పార్టీలు బిన్న భాష్యాలు చెప్పినా, అధికార పార్టీ కార్యక్రమం విజయవంతమైనట్లు సంతోషాన్ని వ్యక్తం చేసింది. అదే రోజు రాత్రి జనసేన కార్యకర్తలు విశాఖ విమానాశ్రయంకు వస్తున్న అధికారపార్టీనేతలు. మంత్రుల వాహనాలపై దాడులు చేసారు. మంత్రి రోజా స్వల్పంగా గాయపడ్డారు. వీరంతా గర్జనలో తమ నాయకునిపై వైకాంగ్రెస్ నాయకులు విమర్శలు చేసారు.

ఆ సందర్భంలో పోలీసులు జనసేనాని పవన్‌ను తమ అదుపులోకి తీసుకుని ఓహోటల్ తరలించారు. ఇది పెద్దవివాదంగా మారింది. అధికార పార్టీ నేతలపై జరిగిన దాడిలో జెఎస్పీ కార్యకర్తలపై పోలీసులు కేసులు నమోదు చేసారు. న్యాయస్థానం జోక్యంతో ఈ కేసుల పరిధిలో నిందితులకు బెయిల్ మంజూరైంది. కొన్ని సెక్షన్లలో మార్పులు జరిగాయి. ఆ తరువాత జెఎస్పీ నేత జనవాణి కార్యక్రమాన్ని రద్దు చేసుకున్న పరిస్థితి. ఆయన విశాఖ నుంచి విజయవాడ వచ్చి నోవాటెల్‌లో బస చేసిన సందర్భంలో టిడిపి నేత చంద్రబాబు ఆయనను కలిసారు. ఉభయ నాయకులు రాజకీయ పొత్తులు ఎలా ఉన్నా, అధికార పార్టీపై కలిసి పోరాటం చేస్తామని ప్రకటించారు. ఈ ప్రకటనలో ఏపీ రాజకీయ వర్గాల్లో సంచలనం సృష్టించింది.

నిజానికి ఈ ప్రకటను ముందే విశాఖ పరిణామాలపై పవన్ బిజెపినేత సోము వీర్రాజు, విష్ణువర్దన్‌రెడ్డి, సత్యకుమార్‌లు తీవ్రంగానే స్పందించారు. వీర్రాజు పవన్‌ను నేరుగా కలిసి ఆయనను పరామర్శించారు. ఇది జరిగిన తరువాత కుడా మంగళగిరి జెఎస్పీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో తన మిత్రపార్టీపై విమర్శలు చేసారు. మోడీ అంటే గౌరవం ఉందంటునే బిజెపి వ్యవహారంలో ఆలోచన చేస్తామన్నట్లు అన్యాపదేశంగా మాట్లాడారు. అయితే పవన్ విశాఖలో ఇటీవల ప్రధాని పర్యటనల్లో భాగంగా ఆయనను విశాఖలో కలిసి 20 నిమిషాలకు పైగా జరిగిన ఈ సమావేశంలో పవన్ వ్యవహారసరళిపై ప్రధాని మోడీ పలు సూచనలు చేసినట్లు సమాచారం. తమ పార్టీ అధిష్టానం ఆదేశాలకు అనుగుణంగా అడుగులు వేస్తోందని మోడీ పవన్ సూటిగా ≫2



# మంత్రి ఉషాశ్రీచరణ్‌కు నాన్‌బెయిలబుల్ వారంట్

**అనంతపురం, నవంబరు 17 ప్రభాతవార్త బ్యూరో:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర, స్త్రీ శిశు సంక్షేమ మంత్రి ఉషాశ్రీ చరణ్‌పై కళ్యాణదుర్గం జూనియర్ సివిల్ కోర్టు బుధవారం నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. ఇందులో భాగంగా వివరాల్లో వెళ్లే 2017లో ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ర్యాలీ నిర్వహించడంతోపాటు నియమావలి ఉల్లంఘన కింద బ్రహ్మసముద్రం పోలీస్ స్టేషన్‌లో అప్పటి తహశీల్దారు డివి సుబ్రహ్మణ్యంఫిర్యాదు చేయడంతో పోలీసులు సెక్షన్ 188 కింద కేసు నమోదు చేశారు. విచారణకు పదే పదే గైర్హాజరు కావడంతో నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసినట్లు తెలిసింది





# తొలి ప్రైవేటు రాకెట్ నేడు ప్రయోగం

## 'షార్'లో అంతా సిద్ధం

**శ్రీహరికోట (తడ), నవంబరు 17 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలో భారత్‌కు శుక్రవారం ఒక కీలక మలుపు. ఆరు దశాబ్దాల పరిశోధనా యజ్ఞంలో పూర్తిస్థాయిలో ప్రైవేటు వారు ఒక రాకెట్‌ను తయారు చేసి ప్రయోగిస్తున్నారు. ప్రపంచంలో మేటి ప్రైవేటు సంస్థలు స్పేస్ఎక్స్ తదితర అంతరిక్ష పరిశోధన దిగ్గజాల సరసన మన స్కై రూట్ చేరనుంది. ఎక్కడికక్కడ విద్యార్థులు అంతరిక్ష పరిశోధన పాఠాలు నేర్చుకొని రాకెట్ల తయారీకి ముందుకు రావడం తథ్యమని శాస్త్రవేత్తలే అంటున్నారు. శుక్రవారం ఉదయం 11.30 గంటలకు శ్రీహరికోటలోని సౌండింగ్ రాకెట్ కాంప్లెక్స్ నుంచి విక్రమ్-ఎస్ పేరుతో భారతీయ మొట్టమొదటి ప్రైవేటు రాకెట్ అంతరిక్షానికి దూసుకెళ్లనుంది. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ≫2

# ◉ లిక్కర్ కుంభకోణం శరత్, బినయ్‌కి మరో 4 రోజులు కస్టడీ

## బుచ్చిబాబు, అరుళ్‌పిళ్లైనికూడా విచారణ జరుపుతాం: సిబిఐ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు17:** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో శరత్ చంద్రారెడ్డి, వినయ్‌బాబులకు ఈడీ కస్టడీ గడువును మరో నాలుగు రోజులకు పొడిగిస్తూ సిబిఐ స్పెషల్‌కోర్టు తీర్పు ఇచ్చింది. శరత్ చంద్రారెడ్డి, బినయ్‌బాబు ఇన్వెస్టిగేషన్‌కి సహకరించట్లేదని, మరో వారం పాటు కస్టడీకి ఇవ్వాలని ఈడీ వాదనలు వినిపించింది. విచారణ సందర్భంగా అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయని ఈడీ తరఫు లాయర్ వెల్లడించారు. బినయ్‌బాబు విచారణలో వెల్లడైన విషయాలు ఆధారంగా కొన్ని సోదాలు నిర్వహించి, కొన్ని డిజిటల్ ఆధారాలు సేకరించినట్లు ఈడీ కోర్టుకు తెలిపింది. సేకరించిన ఆధారాల ద్వారా తదుపరి విచారణ కోసం శరత్ చంద్రారెడ్డి, బినయ్‌బాబు కస్టడీకి పొడిగించాలని కోరింది. ఈడీ దర్యాప్తునకు శరత్ చంద్రారెడ్డి సహకరించడం లేదని కోర్టుకు ఈడీ తెలిపింది. అదే కేసులో బుచ్చిబాబు, అరుణ్ పిళ్లైలనుకూడా విచారించాల్సిన అవసరంఉందని పేర్కొంది. వీరి ద్వారా మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని కోర్టుకి విన్నవించింది. శుక్రవారంనాడు విచారణకు రావాలని వారికి సమన్లు ఇచ్చామని కోర్టుకు వివరించారు. బుచ్చిబాబు, అరుణ్ పిళ్లై ఇచ్చే స్టేట్మెంట్ ఆధారంగా కేసులో అనేక విషయాలు బయటు వచ్చే అవకాశం ఉందని, ఈ సమయంలో ఇద్దరికీ బెయిల్ ఇస్తే వారిని ప్రభావితం చేసే అవకాశం ఉందన్నారు.

శరత్ చంద్రారెడ్డి తరఫు లాయర్ వాదనలు వినిపిస్తూ,, 'కస్టడీలో ఎలాంటి విషయాలు ఈడీకి దొరకలేదు. కావాల్సిన సమాచారం మొత్తం ఈడీకి ఇప్పటికే శరత్ చంద్రారెడ్డి చెప్పారు. హైదరాబాద్‌లోని శరత్ కార్యాలయంలో సోదాలు నిర్వహించినా ఏమీ దొరకలేదు. శరత్ చంద్రారెడ్డికి సంబంధించిన కంపెనీ ఉద్యోగులను కూడా ఈడీ అధికారులు వేధిస్తున్నారు. రెండు ≫2







గురువారం న్యూఢిల్లీలో జరిగిన సిఐఐ సమ్మిట్‌లో పాల్గొన్న కేంద్రమంత్రి పీయూష్ గోయల్ తదితరులు

# జనసేనతో కలిసి పోటీ

≫ చెప్పారంటున్నారు. ఎవ్వరో ప్రోత్సహించారని సున్నిత పరిస్థితులు రెచ్చగొట్టే రీతిలో నాయకుడే కార్యకర్తలను ప్రభావితం చేయడం మంచి కాదని ఆయన పవన్‌కు హితవు చెప్పారంటున్నారు. బిజెపి స్టాండ్ అనుగుణంగా ఏపీ బిజెపికి ఉంటుందని వ్యాఖ్యానించినట్లు జెఎస్పీ వర్గాలే చెబుతున్నాయి. నిజంగా జనంలో అసంతృప్తి ఉన్న అంశాలపైన దృష్టి కేంద్రీకరించాలని ప్రధాని సూచించినట్లు సమాచారం. ఆయా సందర్భంలో తనకు ఒక ఛాన్స్ ఇవ్వాలని ప్రజలను కోరడాన్ని ప్రధాని కార్నర్ పాయింట్‌గా ప్రస్తావించారంటున్నారు. దీంతో ఈ సమావేశంలో బయటకు వచ్చిన పవన్ రాష్ట్రానికి మంచి జరుగుతుందని ఒక రకంగా వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. పవన్, మోదీ సమావేశంలో ఏమి జరిగిందనే దానిపై సామాజిక మాధ్యమాల్లో పలు కథనాలు వచ్చాయి. అంటే ప్రధానితో కలయిక సందర్భంలో జరిగిన భేటీ తరువాత కృష్ణన్ మార్చు కామెంట్ చేసిన పవన్ ట్వీటరు వేదికగా తన స్వరం మార్చారు. ప్రధానితో సహా బిజెపి అధిష్ఠానాన్ని పొగిడారు. రాష్ట్ర తాజా పరిణామాలపై భిన్నమైన వ్యాఖ్యలు చేసారు. జగనన్న కాలనీలు, ప్రజల కన్నీళ్ళు కార్యక్రమం పేరిట కాలనీలపై ఆయన సోషల్ ఆడిట్ చేసారు. దీనిపై విభిన్న కథనాలు వచ్చాయి. ఈ రాజకీయ పరిణామాల నడుమ గురువారం బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు మీడియాతో సంచలన వ్యాఖ్యలు చేసారు. ఎట్టి పరిస్థితుల్లో తమ పార్టీ జెఎస్పీతోనే వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తుందని తెలిపారు. ఇందులో మార్పు ఉండదన్నారు. తమకు ఈ విషయాన్ని అధిష్ఠానం స్పష్టం చేసిందన్నారు. ఎందుకు పవన్ తమతో ఉంటారనే అంశంపై తాను వేచిచూడాలన్నారు. టిడిపితో పోటీ ఉండదని, వంశపార్యపర పార్టీలను తమ పార్టీ పూర్తి వ్యతిరేకమని స్పష్టం చేసారు. 2024తో జెఎస్పీతోనే తాము పోటీ చేస్తున్నామన్నారు. బిజెపితోనే జెఎస్పీ పొత్తు కచ్చితంగా ఉంటుందని భారతీయ జనతాపార్టీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు కూడా మీడియాకు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో జెఎస్పీతో పొత్తు ఉండదంటూ తెలిసిన తరువాత చంద్రబాబు వైరాగ్యంతో మాట్లాడుతున్నారు.

# నితిన్ గడ్కరీకి అస్వస్థత

న్యూఢిల్లీ, నవంబరు 17: కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అస్వస్థతకు గురయ్యారు. ఉత్తర బెంగాల్‌లోని డార్జిలింగ్‌లో నేషనల్ హైవేల శంకుస్థాపనకు హాజరైన సమయంలో స్టేజిపై ఆయన అస్వస్థతకు గురయ్యారు. వెంటనే అధికారులు కార్యక్రమాన్ని ఆపేశారు. ఆయనను పక్కనున్న గ్రీన్ రూమ్‌లోకి విశ్రాంతి కోసం తీసుకెళ్లారు. అక్కడ ఆయనకు ప్రథమ చికిత్స చేసిన సెలైన్ ఎక్కించారు. ఆయనకు బ్లడ్ షుగర్ లెవెల్స్ తగ్గినట్లు డాక్టర్లు తెలిపారు. ఆ తర్వాత గ్రీన్ కారిడార్ ఏర్పాటు చేసి సిలిగిరి నుంచి సీనియర్ డాక్టర్లను ఆగమేఘాలపై రప్పించారు. ఆయన ఆధ్వర్యంలో చికిత్స కొనసాగింది. అనంతరం డార్జిలింగ్ బిజెపి ఎంపి రాజు బిస్తా నితిన్ గడ్కరీని తన నివాసానికి తీసుకెళ్లారు. మటిగారలోని తన నివాసంలో గడ్కరీకి చికిత్స అందించేందుకు ఏర్పాట్లుచేశారు. వైద్య బృందం రాజు బిస్తా నివాసానికి చేరుకుంది. రూ.1,206 కోట్ల విలువైన మూడు నేషనల్ హైవే ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసేందుకు నితిన్ గడ్కరీ వెళ్లారు.

# సంక్షేమం నిరంతరం

≫ ఉంటే, మార్కెటింగ్ శాఖ జోక్యం చేసుకుని గిట్టుబాటు ధరను ఇప్పిస్తోందన్నారు. అలా కాని పక్షంలో గిట్టుబాటు ధరకు మార్కెటింగ్ శాఖ నేరుగా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 9.899 కోట్ల బల్క్‌మిల్క్‌కూలింగ్(బీఎంసీ) సెంటర్లను ఏర్పాటు చేయాలని సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు. సెప్టెంబరు నెల్లో బీఎంసీలను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. పార్లమెంటు నియోజకవర్గ భూసేకరణలోగాని, తర్వాత ఏ విషయంలోనైనా సమస్యలు వస్తే వెంటనే తన దృష్టికి తీసుకురావాలన్నారు. అప్పటికప్పుడు వాటిని పరిష్కరించే దిశలో చర్యలు తీసుకుందామన్నారు. ప్రస్తుతం ఉన్న ఆస్పత్రులు...కొత్తగా నిర్మాణం అవుతున్న ఆస్పత్రులు, బోధనాస్పత్రుల నిర్వహణపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. ఎవరైనా ఆస్పత్రులకు వెళ్లేటప్పుడు ఎలాంటి సదుపాయాలు, సౌకర్యాలు కోరుకుంటామో అవన్నీ కూడా ప్రభుత్వ ఆస్పత్రుల్లో పేదవాడికి లభ్యం కావాలన్నారు. బెడ్‌షీట్ల దగ్గర నుంచి, శానిటేషన్ సహా అన్ని అంశాల్లోను ఉత్తమ ప్రమాణాలు పాటించాలన్నారు. పేషెంట్‌కు ఇచ్చిన గది, పడక దీంతో పాటు ఆస్పత్రి వాతావరణం, రోగులకు అందిస్తోన్న భోజనం ఈ మూడు అంశాల్లో మార్పులు కచ్చితంగా కనిపించాలని తెలిపారు. ఎక్కడా కూడా అపరిశుభ్రత అన్నది కన్పించకూడదన్నారు. ఇందుకు అనుగుణంగా తీసుకోవాల్సిన చర్యలు, అమలు చేయాల్సిన విధానాలపై ఎస్ఓపీలను తయారు చేయాలని తెలిపారు. ఆస్పత్రిలో పరికరాలు పనిచేయట్లేదన్న మాట ఎక్కడా వినిపించకూడదన్నారు. ప్రతి ఆస్పత్రిని ఒక నిర్దిష్టమైన యంత్రాంగం సమర్థవంతంగా ఉండాలని తెలిపారు. ఆస్పత్రుల నిర్వహణలో అనుభవమున్న నిపుణులను ఇందులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఆస్పత్రిలో కార్యనిర్వహణ, క్లినికల్ వ్యవహారాలు రెండింటిని వేర్వేరుగా చూడాలన్నారు. విలేజ్ క్లినిక్ దగ్గర నుంచి బోధనాస్పత్రుల వరకు ఈ విధానం అమలు కావాలన్నారు. దీనికి ఎస్ఓపీలను తయారు చేయాలని తెలిపారు. సామాజిక తనిఖీలసమయంలోనే అర్హులైన వారి పేర్లు రాలేదని గుర్తించిన వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా పథకాలకు సంబంధించి ఏవరైనా అర్హులు మిగిలిపోతే పథకం అమలు చేసిన తేదీ నుంచి నెల రోజుల పాటు వారు దరఖాస్తును చేసుకునే అవకాశం ఇవ్వాలన్నారు. తరువాత నెల్లో వెరిఫికేషన్ చేయాలన్నారు. వాటిని వెంటనే పరిష్కరించి, మూడు నెల్లలో వారికి నిధుల విడుదల చేయాలన్నారు. అప్పటితో ఆ స్కీం సంపూర్ణంగా ముగిసినట్టు అవుతుందన్నారు. దరఖాస్తుచేసిన 90రోజుల్లో ఇంటిపట్టా అందాలన్నారు. నిర్దేశిత సమయంలోగా ఇంటిపట్టా అందించాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు. దరఖాస్తు చేసిన 90 రోజుల్లోగా ఇంటి పట్టా అందించాలన్నారు. ఈ విషయంలో అవినీతికి తావులేకుండా పూర్తి పారదర్శకతో వ్యవహరించాలన్నారు. నవరత్నాలు పేదలకు ఇళ్లు కార్యక్రమంలో 15.5లక్షల ఇళ్లను నిర్మించే కార్యక్రమాలు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. తొలి విడుతలో 8692 ఇళ్లను బోర్, విద్యుత్తు సౌకర్యం ఉండే విధంగా లక్ష్యానికి అనుగుణంగా నిర్మిస్తామన్నారు. పట్టణాల్లో తక్కువధరలకు సామాన్య మధ్యతరగతి వర్గాలకు ఇళ్ల కేటాయిస్తామన్నారు. ఇందుకోసం పట్టణాలు నగరాల్లో 100 నుంచి 150 ఎకరాల స్థలం సేకరించాలన్నారు.

# సూపర్ స్టార్ కృష్ణ పేరుతో మెమోరియల్

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** సూపర్ స్టార్ కృష్ణ పేరు మీద హైదరాబాద్‌లో మెమోరియల్‌ను ఏర్పాటు చేయాలని కుటుంబ సభ్యులు నిర్ణయించుకున్నారు. కృష్ణ జ్ఞాపకాలను ఎప్పటికీ పదిలంగా ఉండేలా కుటుంబ సభ్యులు అంతా ఈ నిర్ణయానికి వచ్చారు. అయితే దీన్ని హైదరాబాద్‌లో ఎక్కడ ఏర్పాటుచేయాలనే విషయంపైచర్చలు జరుగుతున్నాయి. పద్మాలయా స్టూడియోస్‌లోనా, లేక ఆయన సొంత ఫామ్‌హౌస్‌లోనా, మరెక్కడైనా అనేదానిపై తర్జన భర్జనలు చేస్తున్నారు. అయితే అందరికీ అందుబాటులో ఉండే చోట ప్రధానంగా పద్మాలయా స్టూడియోస్‌లో ఏర్పాటు చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మెమోరియల్‌లో కృష్ణ కాంస్య విగ్రహంతో పాటు, ఆయన నటించిన 350 చిత్రాలకు సంబంధించిన వివరాలు, రీల్స్, ముఖ్యమైన ఫొటోలు, మెమోంటోలను ఇందులో ఉంచాలని ప్రాథమికంగా నిర్ణయించుకున్నారు. వీటితోపాటు, రాజకీయ రంగంలో రాణించిన కృష్ణ జ్ఞాపకాలు, ముఖ్య సంఘటనలు, వాటి తాలూకా చిత్రాలను కూడా ఈ మెమోరియల్‌లో అందుబాటులో ఉంచనున్నారు. అభిమానుల సందర్శనార్థం దీన్ని అందరికీ అందుబాటులోఉండేలా ప్లాన్‌చేస్తున్నారు. ఈ హాల్‌లో అభిమానులు ఎంత సేపు అయినా ఉండి వాటిని తిలకించే అవకాశం కల్పించాలని భావిస్తున్నారు.



గురువారం న్యూఢిల్లీలో రక్షణ కార్యదర్శి గిరిధర్ అరమనేతో భేటీ అయిన అమెరికా నౌకాదళ కార్యదర్శి కార్లోస్ డెల్‌టోరో

# అన్నీ తీరుస్తాం

≫ఇబ్బందేమీ లేదన్నారు. కోర్టు నిర్ణయం మేరకు ముందుకు వెళితే ఉద్యోగులకే సమస్య అని మంత్రి వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి జగన్ దృష్టిలో ఉద్యోగులంతా సమానమనిని ఏపీ ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి ఈ సమావేశంలో భాగంగానే తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఉద్యోగుల పట్ల అత్యంత ప్రేమాభిమానాలతో ఉంటారన్నారు. వారి సహకారంతోనే సంక్షేమాభి వృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించ గలుగుతున్నామనే గౌరవ భావంతోనే ఆయన ఉన్నారన్నారు. గత ప్రభుత్వాలు ఉద్యోగులను వాడు కోవాలనే ధోరణిని కనబరిచాయన్నారు. ఉద్యోగులకు రాజకీయాలు వద్దని సీఎం జగన్ స్పష్టంగా చెప్పారు. పథకాల అమలులో మంచి ఫలితాలు రావాలంటే ఉద్యోగుల పాత్ర ముఖ్యమన్నారు. ఉద్యోగులను రాజకీయాలకు వాడుకునే ఉద్దేశం తమకు లేదన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో ఉద్యోగుల మరింత భాగస్వామ్యం కావాలన్నారు.

# 4 రోజులు కస్టడీ

≫రోజులు మాత్రమే ఈడీ కస్టడీని పొడిగించాలి' అని పేర్కొన్నారు. ఇరుపక్షాల వాదనలు విన్న సీబీఐ స్పెషల్ కోర్టు న్యాయమూర్తి 4 రోజుల కస్టడీ ఇస్తూ ఆదేశాలు జారీ చేశారు. తదుపరి విచారణను సోమవారం మధ్యాహ్నం 2 గంటలకి వాయిదా వేసింది. మరోవైపు లిక్కర్ కేసులో అరెస్ట్ అయిన సమీర్ మహేంద్ర జ్యుడీషియల్ కస్టడీ గడువును కూడా పెంచారు. ఈనెల 26వరకు ఆయన కస్టడీని పెంచిన సిబిఐ స్పెషల్ కోర్ట్, శుక్రవారం, శనివారం జైలులో సమీర్ మహేంద్రుని విచారించేందుకు పోలీసులకు అనుమతి ఇచ్చింది. దీంతో తీహార్ జైలులో 2 రోజుల పాటు ఈడీ అధికారులు వీరిని ప్రశ్నించనున్నారు. కాగా, శుక్రవారంనాడు అరుణ్ పిళ్లై, బుచ్చిబాబును ఈడీ అధికారులు ప్రశ్నించనున్నారు. ఈనెల 21న రాజ్‌కుమార్ విచారణకు హాజరవుతారని ఈడీ కోర్టుకు తెలిపింది.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:17/11/22

DAY - SINGAM SERIES Dr No:161
1st Prize Rs.100000/- 635929
2nd Prize Rs.7000/- 73219
3rd Prize Rs.3500/-
30512 38582 41324 47346 54611
57078 62929 75720 84142 86592
4th Prize Rs.200/-
1163 1454 3240 5541 5618 6795 8268
8348 8434 9401
5th Prize Rs.100/-
0700 1434 2875 4469 5383 5616 5710
7744 8999 9142
6th Prize Rs.50/-
0365 1441 3285 5535 6854 8114 8923
0497 1539 3872 5582 6899 8223 8958
0504 1761 3938 5594 6929 8261 8993
0592 1829 3989 5722 7103 8284 9106
0627 1830 4032 5732 7121 8331 9114
1007 1850 4186 5750 7219 8354 9333
1009 1971 4314 5805 7262 8404 9353
1155 1979 4693 5806 7398 8463 9461
1182 2489 4700 5941 7493 8600 9911
1233 2506 4726 6145 7575 8606 9991
1283 2564 5056 6469 7831 8618
1305 2582 5120 6538 7853 8649
1341 2797 5122 6550 7877 8656
1388 3003 5142 6563 7957 8665
1406 3136 5402 6831 8054 8900

DAY - KUIL SERIES Dr No:161
1st Prize Rs.100000/- 563285
2nd Prize Rs.7000/- 65488
3rd Prize Rs.3500/-
02587 05592 15570 30283 33488
50750 53731 55246 65620 73129
4th Prize Rs.200/-
0230 0918 1025 2258 2910 3572 3683
4709 9596 9866
5th Prize Rs.100/-
1413 1511 1712 2134 5848 6362 7360
7814 9346 9582
6th Prize Rs.50/-
0216 1240 3352 4704 6392 7869 9372
0227 1322 3440 4872 6444 7903 9428
0292 1355 3490 4922 6514 8249 9440
0317 1506 3498 4999 6651 8465 9451
0347 1772 3587 5195 6660 8516 9689
0376 1805 3641 5251 6737 8662 9731
0412 2076 3911 5370 6773 8779 9754
0635 2172 3999 5419 6820 8823 9778
0771 2520 4028 5557 6963 8838 9888
0784 2613 4127 5635 7083 8977 9912
0964 2761 4396 5989 7142 8990
1120 2896 4494 5998 7318 9200
1121 2909 4543 6012 7821 9206
1209 3034 4586 6289 7832 9280
1234 3321 4605 6294 7866 9338

ROSA DEER PLATINUM THURSDAY
DrawDate on:17/11/22

DAY - ROSA SERIES Dr No:161
1st Prize Rs.100000/- 438592
2nd Prize Rs.7000/- 48837
3rd Prize Rs.3500/-
02525 03106 13453 40366 58052
61434 78390 79887 92242 96694
4th Prize Rs.200/-
2643 3380 3773 4869 5252 5570 5802
6512 6984 8477
5th Prize Rs.100/-
0560 2646 3242 3592 4393 4660 4803
5518 5605 6589
6th Prize Rs.50/-
0129 1536 3065 4568 5720 7004 8407
0357 1574 3068 4651 5842 7022 8936
0745 1757 3307 4747 5959 7114 9135
0753 1854 3350 4797 5969 7299 9141
0832 1914 3358 4976 5978 7363 9236
0992 2019 3458 4977 6009 7572 9310
1038 2073 3589 5002 6149 7575 9485
1087 2258 3629 5020 6265 7736 9552
1105 2276 3843 5060 6440 7743 9935
1175 2386 3910 5161 6516 7774 9977
1177 2526 4037 5243 6558 7856
1222 2812 4168 5412 6569 7984
1225 2895 4355 5502 6627 8061
1369 3011 4432 5589 6880 8083
1394 3033 4511 5712 6950 8349

DAY - DEER SERIES Dr No:161
1st Prize Rs.100000/- 369137
2nd Prize Rs.7000/- 69873
3rd Prize Rs.3500/-
18168 19164 20177 32002 47051
53159 64320 70678 75155 91113
4th Prize Rs.200/-
0216 1319 1398 3802 4429 4578 4634
6609 8220 9854
5th Prize Rs.100/-
0465 2366 3143 4417 5414 6758 7000
8346 8540 9876
6th Prize Rs.50/-
0039 0952 2037 3251 4557 6770 9032
0088 0979 2079 3287 4559 6844 9092
0242 1033 2150 3314 4689 6993 9182
0341 1039 2271 3496 4897 7004 9352
0350 1051 2382 3509 4955 7052 9539
0357 1190 2388 3531 5269 7235 9561
0395 1409 2497 3539 5417 7322 9677
0541 1431 2513 3584 5584 7395 9764
0658 1494 2868 3719 5776 7705 9767
0669 1495 2911 3753 5837 7747 9940
0686 1631 2980 3777 5961 7916
0696 1825 2982 4269 6135 8153
0713 1923 3011 4442 6233 8236
0814 1969 3167 4512 6474 8474
0838 2019 3173 4540 6757 8626

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:17/11/22

DAY - THANGAM SERIES Dr No:161
1st Prize Rs.100000/- 296871
2nd Prize Rs.7000/- 51111
3rd Prize Rs.3500/-
02985 03950 04925 13890 45556
50298 51523 65901 69893 90715
4th Prize Rs.200/-
0431 0600 2479 2493 2938 4100 5261
5337 7537 7660
5th Prize Rs.100/-
2785 2974 3001 3384 3999 4231 5731
7176 7571 8310
6th Prize Rs.50/-
0065 1554 3133 4332 6021 7710 9226
0210 1660 3146 4337 6252 7914 9275
0236 2008 3479 4576 6486 7925 9294
0438 2172 3532 4767 6561 8015 9316
0491 2319 3572 4792 6819 8078 9344
0512 2380 3800 4805 6883 8136 9434
0702 2627 3822 4907 7054 8190 9724
0841 2674 3831 4918 7146 8227 9741
0880 2795 3856 4952 7155 8503 9772
1040 2850 3902 5511 7334 8778 9862
1046 2891 3964 5516 7346 8951
1097 2909 4158 5569 7421 8962
1196 2975 4202 5603 7486 8995
1283 3017 4223 5696 7551 9019
1378 3031 4305 5867 7697 9196

DAY - VAIRAM SERIES Dr No:20
1st Prize Rs.50000/- 107438
2nd Prize Rs.7000/- 96926
3rd Prize Rs.3500/-
10355 21083 25171 29757 38237
60881 63349 63742 84659 91582
4th Prize Rs.200/-
0476 0821 1475 1485 1754 1955 3484
5423 6467 7204
5th Prize Rs.100/-
0512 2344 3431 3670 4681 6731 6852
7366 8479 8617
6th Prize Rs.50/-
0002 1390 3723 5413 6489 8403 9402
0259 1442 3741 5433 6529 8506 9433
0378 1576 3769 5441 6951 8585 9491
0526 2140 3803 5448 7112 8749 9618
0595 2182 3807 5569 7134 8848 9624
0629 2464 3878 5576 7203 8880 9703
0801 2484 4167 5582 7360 8930 9723
0805 2516 4337 5710 7365 8978 9762
0916 2743 4447 5891 7474 9122 9833
0919 3163 4471 5924 7684 9165 9999
1142 3170 4511 6127 7767 9206
1262 3214 4588 6170 7813 9211
1277 3250 4638 6173 7954 9255
1318 3591 5155 6204 7965 9270
1372 3689 5241 6281 8195 9351

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:17/11/22

DAY - NALLANERAM SERIES Dr No:161
1st Prize Rs.50000/- 156213
2nd Prize Rs.7000/- 71470
3rd Prize Rs.3500/-
00815 02741 26599 36379 55475
76486 80510 91758 97860 98607
4th Prize Rs.200/-
0626 1158 1282 2323 2622 4678 5012
7933 8070 8644
5th Prize Rs.100/-
0825 1202 1730 2943 3096 3176 3696
5717 7106 9200
6th Prize Rs.50/-
0050 1021 2752 4072 5830 7530 9060
0070 1323 3121 4109 5845 7855 9302
0112 1325 3213 4119 5858 7887 9389
0117 1438 3224 4154 5899 7903 9511
0184 1522 3237 4220 5942 8057 9605
0228 1682 3290 4279 5967 8155 9622
0375 1954 3330 4642 6099 8164 9629
0386 2016 3629 4664 6328 8286 9632
0411 2125 3681 4722 6398 8337 9682
0507 2337 3695 4767 6622 8476 9925
0516 2400 3703 4768 6683 8519
0610 2459 3773 4817 6927 8525
0708 2641 3801 5512 7033 8961
0785 2682 3831 5598 7325 8973
0819 2714 3905 5762 7346 9043

DAY - MANI SERIES Dr No:20
1st Prize Rs.50000/- 598321
2nd Prize Rs.7000/- 90938
3rd Prize Rs.3500/-
14404 18995 21655 41887 49114
58693 60376 74883 88580 93369
4th Prize Rs.200/-
0173 0802 2126 3730 3969 4266 4812
7441 7608 9303
5th Prize Rs.100/-
0131 0698 0800 2792 2980 3479 3518
3856 6961 8614
6th Prize Rs.50/-
0022 1909 3412 4800 6022 7988 8963
0512 2140 3596 4802 6064 7998 8968
0547 2344 3638 4816 6130 8049 9065
0553 2376 3642 4845 6223 8153 9169
0577 2604 3723 4865 6235 8241 9220
0644 2617 3861 4951 6259 8268 9234
0767 2765 3881 5077 6577 8276 9280
0776 2825 4387 5108 6716 8326 9314
1109 2851 4570 5112 6772 8353 9666
1117 3015 4577 5139 6855 8484 9852
1191 3041 4599 5207 6859 8687
1324 3084 4630 5288 7363 8719
1464 3291 4677 5605 7383 8770
1555 3323 4738 5652 7458 8805
1611 3370 4767 5845 7666 8817

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:17/11/22

DAY - KUMARAN SERIES Dr No:161
1st Prize Rs.50000/- 823820
2nd Prize Rs.7000/- 37460
3rd Prize Rs.3500/-
08197 30008 42883 51564 54086
58460 72004 75616 93316 94665
4th Prize Rs.200/-
0142 0472 0999 1550 1581 3591 4458
6052 8566 8596
5th Prize Rs.100/-
0034 0570 0973 1018 1940 3946 5745
5793 5848 6208
6th Prize Rs.50/-
0137 1173 2761 3821 5334 7005 8763
0151 1468 2899 3905 5744 7103 8890
0160 1499 2909 3924 5854 7210 9134
0239 1627 2914 3935 5992 7249 9225
0272 1738 3103 4112 6028 7424 9298
0373 1814 3119 4264 6206 7431 9393
0392 1893 3173 4267 6227 7617 9486
0450 2098 3239 4352 6301 7886 9497
0470 2101 3412 4448 6320 7964 9831
0686 2191 3503 4656 6349 8039 9972
0848 2311 3555 4725 6415 8510
0850 2429 3564 5096 6752 8515
1026 2499 3587 5128 6838 8625
1035 2558 3667 5221 6916 8677
1129 2624 3679 5282 6938 8729

DAY - VISHNU SERIES Dr No:161
1st Prize Rs.50000/- 843476
2nd Prize Rs.7000/- 64297
3rd Prize Rs.3500/-
00229 11881 30700 47636 54399
70573 72367 79878 82374 92149
4th Prize Rs.200/-
0012 0562 4085 4547 5668 6063 6261
6855 7587 7591
5th Prize Rs.100/-
1933 2373 2986 3121 4441 5959 8248
9625 9813 9971
6th Prize Rs.50/-
0161 0977 2100 4148 5590 7099 8311
0227 1073 2105 4192 5670 7223 8332
0369 1267 2106 4299 5750 7430 8396
0460 1438 2130 4325 6202 7474 8868
0472 1492 2182 4397 6219 7523 9266
0501 1508 2493 4448 6252 7666 9279
0554 1648 2710 4562 6347 7728 9363
0616 1654 2714 4689 6359 7739 9471
0666 1784 3261 5087 6462 7742 9511
0694 1812 3730 5203 6464 7794 9566
0725 1885 3770 5303 6573 7826
0730 2047 3791 5319 6645 7878
0744 2067 3869 5362 6712 7889
0871 2075 4022 5370 6831 7942
0905 2099 4109 5569 6878 8197

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:17/11/22

SWARNALAXMI SERIES Dr No:161
1st Prize Rs.50000/- 564730
2nd Prize Rs.7000/- 86237
3rd Prize Rs.3500/-
18579 28952 29325 31130 42601
53611 64114 75313 86710 97644
4th Prize Rs.200/-
1087 1182 1673 1936 1950 2691 4143
5867 7414 7543
5th Prize Rs.100/-
0137 0324 1460 1794 2328 3489 7183
7420 8143 9503
6th Prize Rs.50/-
0090 1397 2524 3499 5702 6985 9161
0207 1413 2592 3527 5757 7023 9186
0222 1441 2610 3592 5766 7127 9336
0353 1559 2664 3603 5829 7198 9393
0418 1561 2790 3620 6011 7211 9422
0433 1618 2884 3914 6017 7314 9528
0606 1620 2897 3934 6048 7318 9588
0612 1686 2953 4138 6099 7523 9658
0762 1715 2999 4357 6146 7547 9664
0829 1738 3002 4750 6270 7625 9995
0935 1901 3053 4876 6448 7928
1154 2007 3230 5097 6505 8518
1157 2086 3279 5102 6800 8804
1174 2110 3342 5275 6803 8972
1375 2371 3384 5677 6852 9037

DAY - LION SERIES Dr No:20
1st Prize Rs.50000/- 139873
2nd Prize Rs.7000/- 52202
3rd Prize Rs.3500/-
17480 28197 28908 39106 41262
52792 63469 74938 85610 96631
4th Prize Rs.200/-
0184 0983 3043 4948 5612 5943 8034
8294 8392 9272
5th Prize Rs.100/-
1272 2374 3825 4600 4664 6406 6687
6765 8592 8705
6th Prize Rs.50/-
0068 0939 2625 4831 5865 7155 8890
0164 1072 2720 4835 6044 7267 9112
0177 1208 2886 4840 6132 7335 9117
0239 1231 3159 4856 6284 7395 9607
0278 1590 3239 4881 6336 7464 9735
0281 1705 3587 5132 6411 7503 9798
0403 1781 3876 5165 6416 7663 9800
0410 1898 4002 5175 6527 7740 9859
0494 1925 4296 5195 6545 7755 9920
0531 1969 4366 5318 6789 7802 9927
0677 2045 4540 5470 6854 7901
0697 2051 4556 5479 6874 8121
0710 2140 4617 5492 7036 8190
0810 2196 4742 5523 7089 8304
0824 2298 4808 5712 7152 8809

# తెలంగాణ కొత్త సచివాలయం రెడీ!

## పనుల పురోగతిని పరిశీలించిన సిఎం కెసిఆర్

### 9 లక్షల చ.అ. విస్తీర్ణం, ఆరు అంతస్తుల్లో, అధునాతన సౌకర్యాలతో నిర్మాణం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు17:** నూతన సచివాలయ నిర్మాణ పురోగతిని టిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు గురువారం సాయంత్రం పరిశీలించారు. సిఎం వెంట మంత్రులు, ఉన్నతాధికారులు ఉన్నారు. సచివాలయ ప్రాంగణంలో గంటన్నరపాటు ఉన్న కెసిఆర్ పనుల గురించి ఇంజనీర్లను, అధికారుల్ని అడిగి తెలుసుకున్నారు. పనులు దాదాపుగా పూర్తి కావొచ్చాయి. ఇంటీరియర్ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. దాదాపు 9లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో 6 అంతస్తుల మేర భవనాన్ని నిర్మిస్తున్నారు. రాష్ట్ర అవసరాలకు పనికొచ్చే విధంగా పటిష్టంగా నిర్మాణం చేస్తున్నారు. చాంబర్లు, ఇంటీరియర్ డిజైన్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్, కలరింగ్, ఫ్లోరింగ్, మార్బుల్స్, పోర్టికోల నిర్మాణం ఏకకాలంలో చేపడుతున్నారు. గ్రీన్ బిల్డింగ్ పద్ధతిలో సచివాలయానికి ఇప్పటికే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పేరు పెట్టారు. త్వరలోనే ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్న నేపథ్యంలో సిఎం కెసిఆర్ పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. భవనం లోపల కలియ తిరిగిన సిఎం పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనుకున్న సమయానికి నిర్మాణంపూర్తయ్యేలా అధికారులు, ఇంజనీర్లకు సిఎం కెసిఆర్ పలు సూచనలు చేశారు. అనంతరం సచివాలయం నుంచి ముఖ్యమంత్రి అక్కడ నుంచి బయల్దేరి వెళ్లారు. తొలుత 6లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో సచివాలయ భవన సముదాయాన్ని నిర్మించాలని నిర్ణయించినా ప్రస్తుతం అది 8.60 లక్షల చదరపు అడుగులకు చేరింది. గ్రౌండ్ ఫ్లోర్ కాకుండా ఏడు అంతస్తులు నిర్మిస్తున్నారు. 2019 జూన్‌లో సచివాలయ నూతన భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి కెసిఆర్ శంకుస్థాపన చేశారు. నమూనాలు సిద్ధమై తొలి స్లాబు వేసేందుకు 2021 జనవరి అయింది. కరోనా కారణంగా నాలుగు నెలల పాటు ఆశించిన స్థాయిలో పనులు జరగలేదు. ఆ తర్వాత నుంచి పనుల వేగాన్ని పెంచారు. అన్ని అంతస్తుల్లోనూ పనులు ఒకేసారి జరిగేలా రహదారులు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ప్రణాళికను రూపొందించడంతో పాటు పనుల తీరుతెన్నులను రోజులవారీగా సమీక్షిస్తున్నారు. త్వరలో భవన ప్రాంగణాన్ని పూర్తి స్థాయిలో అందజేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.

# సంపద సృష్టించే పార్టీ'తెలుగుదేశ'మే

≫విశాఖపట్నంలో మెడల మీద కత్తులు పెట్టి ఆస్తులు రాయించుకుంటున్నారన్నారు. పోలీసుల అండతో నా మీద ఎన్నో కేసులు పెట్టారని, భయపడే ప్రసక్తే లేదన్నారు. నా మీద కోపంతో అన్నా క్యాంటీన్‌లను మూసివేసి పేదల కడుపు కొట్టారన్నారు. చేయి అడ్డం పెట్టి సూర్యకాంతిని ఎవ్వరూ ఆపలేరని, నేను చదివింది తిరుపతి యూనివర్సిటీలో ఎంఏ ఎంఫిల్ చదివానని, వైస్ జగన్ ఎక్కడ చదవారో ఎవ్వరికీ తెలియదన్నారు. ఎన్నికలుఎప్పుడొచ్చినా తెలుగు తమ్ముళ్లు సిద్ధంగా ఉండాలన్నారు. అదేవిధంగా ఎమ్మిగనూర్ శివసర్కిల్ నుండి తేరు బజారు వరకు బాబు రోడ్ షో కొనసాగింది. వైఎస్సార్సీ పాలనలో చేనేత వర్గాలు కుదేలయ్యాయన్నారు. స్థానికంగా ఇసుక దొరకడంలేదని హైదరాబాదు, బెంగళూర్ నగరాలకు పెద్ద ఎత్తున ఇసుక తరలిపోతుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కోట్ల సుజాతమ్మ, నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి గుడిసె క్రిష్టమ్మ, సీనియర్ నాయకులు దేవేంద్రప్ప, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ మదిరె భాస్కర్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఫకృద్దీన్, సాదీరావూఫ్, రామస్వామి, రామచంద్రా, బుద్ధారెడ్డి, కె.భూపాల్‌చౌదరి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు ప్రయోగం

≫ ఈ రాకెట్ ప్రయోగం చిన్నది అయినప్పటికీ మన స్పేస్ టెక్నాలజీకి పెద్ద మలుపు. భూమికి 120 కిలోమీటర్ల ఎత్తులో ఈ రాకెట్ మూడు పేలోడ్లను ప్రవేశపెట్టనుంది. వాతావరణ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడానికి ఈ పేలోడ్లు విక్రమ్-1, విక్రమ్-2, విక్రమ్-3 పేరుతో తయారు చేశారు.

**గతంలో శాటిలైట్లు, ఇప్పుడు రాకెట్లు**

అంతరిక్ష పరిశోధనలో ప్రైవేటు సహకారం ఇస్రోకు ఎప్పటి నుంచో ఉంది. కొన్ని ప్రైవేటు సంస్థల శాటిలైట్లను మన శ్రీహరికోట నుంచి ఇస్రో రాకెట్ల ద్వారా ప్రయోగించి ఉన్నారు. రాకెట్ల తయారీలోనూ, కొన్ని విడిభాగాలు రూపొందించడానికి ప్రైవేటు సంస్థల సహకారం తీసుకుంటున్నారు. అయితే ఒక రాకెట్‌ను మొత్తం ప్రైవేటు వారే తయారు చేసి వారే వాణిజ్య లాభాల కోసం ప్రయోగించడం ఇదే తొలిసారి. మన శ్రీహరికోటలోని సౌండింగ్ రాకెట్ కాంప్లెక్స్ నుంచి ఈ ప్రయోగం జరగనుంది. భారత ప్రభుత్వం రెండేళ్ల క్రితమే ప్రైవేటు వారికి ద్వారాలు తెరిచింది. రాకెట్లు నిర్మాణం ఈ కారణంగా వేగం పుంజుకుంటుందని అటు భారత ప్రభుత్వ పెద్దలు, ఇటు ఇస్రో శాస్త్రవేత్తలు కూడా నమ్ముతున్నారు.

**మరిన్ని ప్రైవేటు సంస్థలు సిద్ధం**

భారత ప్రధాని నరేంద్రమోదీ ఆహ్వానం మేరకు రాకెట్ల తయారీలో ప్రైవేటు సెక్టార్లు భాగం పంచుకోవడంతో శుక్రవారం నాటి ప్రయోగం విజయం సాధిస్తే మరిన్ని ప్రైవేటు సంస్థలు తమ తమ రాకెట్లను తయారు చేసే అవకాశం ఉంది. ఇప్పటికే హైదరాబాద్‌కు చెందిన స్కై రూట్ అంతరిక్ష పితామహుడు విక్రమ్ సారాభాయ్ పేరుతో విక్రమ్-ఎస్‌ను త్వరితగతిన రూపొందించి శుక్రవారం ప్రయోగిస్తున్నారు. చెన్నైకి చెందిన మరో ప్రైవేటు సంస్థ రాకెట్ నిర్మాణాన్ని దాదాపు పూర్తి చేసింది. అది కూడా షార్ నుంచి అతి త్వరలో నింగికి ఎగరనుంది. భారత శాస్త్రవేత్తలు ఎప్పటికప్పుడు సరికొత్త పరిశోధనలకు ఉపయోగించిన పీఎస్ఎల్వీ రాకెట్ల తయారీలను కూడా ప్రైవేటు సంస్థలకు అప్పగించింది. కనీసం ఐదు ప్రైవేటు పీఎస్ఎల్వీలు షార్ నుంచి ప్రయోగించనున్నారు. శుక్రవారం స్కై రూట్ వారి విక్రమ్-ఎస్ రాకెట్‌ను ప్రయోగిస్తున్న నేపథ్యంలో శ్రీహరికోటలో సందడి నెలకొంది. ఇన్‌స్పేస్ ఛైర్మన్ పవన్‌గోయింక స్కై రూట్ నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఈ సంస్థ యజమానులైన యువకులను స్వయంగా అభినందించారు. కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖమంత్రి డాక్టర్ జితేంద్రసింగ్ ఆధ్వర్యంలో ఈ రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు.

## వారం - వర్జ్యం

18-11-2022 శుక్రవారం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, కార్తిక మాసం, కృష్ణ పక్షం, కార్తి విశాఖ
దశమి పూర్తి; పుబ్బ రా.08-10
వర్జ్యం తె.3-46 ల 05-27
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగులకు బాధ్యతలు అధికం. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**వృషభం:** కుటుంబంలో మనస్పర్థలు. బ్యాంకు రుణాలు తీరుస్తారు.

**మిథునం:** వివాదాలు సమసిపోతాయి. వ్యవసాయ భూమి కొనుగోలు సూచన.

**కర్కాటకం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. దేశాంతర ప్రయాణం చేస్తారు.

**సింహం:** ఆలోచనలు ఫలిస్తాయి. శత్రువులు మిత్రులవుతారు. గృహ యోగం.

**కన్య:** ముఖ్యమైన పనులు వాయిదా పడతాయి. చిరు వ్యాపారులకు సామాన్యం.

**తుల:** ఎదురు చూస్తున్న శుభ సమాచారం తెలుస్తుంది. ఉద్యోగులకు స్థాన చలనం.

**వృశ్చికం:** విద్యార్థులకు పోటీ పరీక్షల్లో విజయం. ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది.

**ధనుస్సు:** స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి. వృత్తి వ్యాపారస్తులకు సామాన్యం.

**మకరం:** శ్రమకు తగిన ప్రతిఫలం పొందలేకపోవచ్చు. ప్రముఖులతో పరిచయం.

**కుంభం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది.

**మీనం:** కోర్టు వ్యవహారాలు సానుకూలం. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు లాభం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 64.17కోట్లు
మరణాలు-66.20 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 626
మరణాలు - 2

**తెలంగాణలో**
తాజా కేసులు- 39
మృతులు -0

# స్వర్ణమ్మ హారతులకు సన్నాహాలు



## ఏర్పాట్లను పరిశీలించిన ధర్మకర్తల మండలి ఛైర్మెన్ శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి,నవంబరు 17 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయం సారధ్యంలో ఈ నెల 22న చేపట్టనున్న 'స్వర్ణమ్మ హారతుల'ఏర్పాట్లను గురువారం ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అధికారులతో కలసి నదిలో పరిశీలించారు. శ్రీకాళహస్తీశ్వరాలయం సారధ్యంలో 'స్వర్ణమ్మ హారతులను' నూతనంగా 2019లో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి శ్రీకారం చుట్టారు. ఇదోనూతన సంప్రదాయంగా కార్తీక మాసంలో నదిలో నిండుగా నీరు ప్రవహిస్తుంది కాబట్టి హారతుల కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అయితే తరువాత రెండేళ్ళ పాటు 'కరోనా కారణంగా' ఏకాంతంగా నిర్వహించటం జరిగింది. ఈ ఏడాది పరిస్థితులు అనుకూలించటంతో ప్రతి ష్టాత్మకంగా నిర్వహించాలని నిర్ణయించారు. ఈ మేరకు ఇప్పటికే శాసనసభ్యుడు మధుసూధనరెడ్డి అధికారులు, అర్చకులు, వేదపండితులతో సమీక్షించారు. పలుమార్లు ధర్మకర్తల మండలి ఛైర్మెన్‌కు పలు సూచనలు ఇచ్చారు. జగనన్న ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత ప్రవేశ పెట్టిన ఈ కార్యక్రమాలు జనరంజకంగా భక్తి భావంతో నిండి ఉండాలని సూచించారు.

**నదిలో పరిశీలనలు:**
శ్రీకాళహస్తీశ్వరాలయం కార్తీక మాసంలో నిర్వహించే 'కార్తీక స్వర్ణమ్మ హారుతుల ఏర్పాట్ల'ను గురువారం ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అధికారులతో కలసి పరిశీలించారు. ఎంఎల్ఏ సూచన మేరకు ఏర్పాట్లను పరిశీలించారు.
జలవినాయక ఆలయం నుంచి నదిలోకి దిగువకు వెళ్ల మార్గంలో ఒక వేళ వర్షం వచ్చినా ఇబ్బంది లేకకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ నెల 22న మాస శివరాత్రి పర్వదినాన స్వర్ణమ్మ హారతులు నిర్వ హించాలని వేదపండితులు, అర్చకులు నిర్ణయిం చారు. ఈ సందర్భంగా నదిలో ఎలాంటి అపరి శుభ్రత లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. హారతులు నిర్వహించటానికి ఇబ్బంది లేకుండా 80కి 80 ప్రత్యేక షెడ్డు నిర్మించాలని ఇంజనీరింగ్ విభాగానికి ఆదేశించారు. ఈ కార్యక్రమాలకు అత్యధికంగా మహిళలు హాజరౌతారు కాబట్టి ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆ రోజు మహిళలు నదిలో దీపాలు వెలిగించుటకు ప్రయత్నిస్తారు కాబట్టి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయటానికి ఆలయాధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.
ఇక భద్రత దృష్ట్యా ముందుజాగ్రత్తగా నదిలో బారికాడ్లు నిర్మించాలని సూచించారు. కాగా అంజూరు తారక శ్రీనివాసులు మీడియాతో మాట్లాడుతూ ఈ ప్రాంతంలో 500 సంవత్సరాలకు పూర్వం ఈ నదీహారతుల కార్యక్రమాలు జరిగేవని కానీ వాటిని విస్మరించారని వివరించారు. శాసన సభ్యుడు వాటిని పునర్దురించారని వివరించారు. సంప్రదాయాలు, సంస్కృతికి ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించారు.
ఈ పరిశీలనల్లో డిఇఇ మురళీధర్‌రెడ్డి, ఎఇఇ కిషోర్, ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



వివాహిత స్త్రీల హక్కుల పోరాటంలో అనుసరించాల్సిన అంశాలపై ప్రచురితమైన పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న గవర్నర్ బిశ్వభూషణ్

## వైవాహిక జీవితంలో కష్టాల్లో ఉన్న మహిళలు ఆత్మస్థైర్యంతో

# సమస్యలను పరిష్కరించుకోవాలి: గవర్నర్

**విజయవాడ,నవంబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** వైవాహిక జీవితంలో కష్టాల్లో ఉన్న మహిళలు ఆత్మస్థైర్యంతో తమ సమస్యల పరిష్కారానికి కచ్చితమైన, స్థిరమైన మార్గాన్ని ఎన్నుకోవాలని గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ వ్యాఖ్యానించారు. వివాహితులు తమ హక్కులను నిలబెటు ్టకోవడానికి సమయస్ఫూర్తిగా వ్యవహరించాలన్నారు. రాజ్‌భవన్‌లో సుప్రసిద్ధ సామాజికవేత్తలు, స్వాతంత్ర్య సమరయోధుడు రావూరి అర్జున రావు, రావూరి మనోరమలు మార్పు ట్రస్టు ద్వారా ప్రచురించిన "వివాహిత స్త్రీల హక్కులు, హక్కుల కోసం పోరాడుతున్న సందర్భంలో చేయవలసినవి, చేయకూడనివి" అనే హ్యాండ్‌బుక్‌ను గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ఆవిష్కరించారు. విద్య, పోషకాహారం, మహిళా సాధికారత వంటి ఇతర కార్యక్రమాల్లో పనిచేయడానికి అవసరమైన సూచనలను ఈ పుస్తకంలో పొందుపరిచారు. తమ వైవాహిక జీవితంలో ఏవైనా సమస్యలు ఎదురైన ప్పుడు వారి హక్కుల గురించి తెలియజేయటానికి, వారు ఏమీ చేయాలి, ఏమీ చేయకూడదనే తెలియ జేసేందుకు ట్రస్ట్ హ్యాండ్ బుక్‌ను విడుదల చేయడం మంచి పరిణామన్నారు. గవర్నర్ బిశ్వ భూషణ్ హరిచందన్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌సి సిసోడియా మార్పు డైరెక్టర్ సూయజ్, మహిళా కమిషన్ మాజీ డైరెక్టర్ అనుపమ దార్ల, హైకోర్టు న్యాయవాది ఆర్.సాధిక్, మిషాగోరా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



## తిరుమలలో భారీగా రద్దీ

**తిరుమల, నవంబరు 17 ప్రభాతవార్తప్రతినిధి:** వారాంతం సమీపిస్తుండటంతో కలియుగవైకుంఠం తిరుమలలో గురువారం ఉదయానికే భక్తులు భారీగా తరలివచ్చారు. గత రెండురోజులుగా సాధారణంగా ఉన్న భక్తులు గురువారం ఉదయానికి అనూహ్యంగా పెరిగారు. మధ్యాహ్నానికి కొండపై వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్- 2లో 26 కంపార్ట్‌మెంట్లు నిండిపోయాయి. పెరిగిన భక్తుల రద్దీతో స్వామివారి సాధారణ సర్వదర్శనానికి 30గంటలు సమయం పడుతోంది. సమయ నిర్దేశిత సర్వ దర్శనం టోకెన్లు, 300రూపాయలు ప్రత్యేక ప్రవేశ ఆన్‌లైన్ టిక్కెట్లు కలిగిన భక్తులకు సుమారు ఆరు గంటల సమయం పడుతోంది. సాయంత్రానికి సర్వ దర్శనంలో 52వేలమంది భక్తులు మహాలఘులో ఇష్టదైవాన్ని దర్శనం చేసుకున్నారు. ఆలయం లోపలకు వెళ్లే భక్తుల సంఖ్యకు తగ్గట్లు స్వామివారి దర్శనానంతరం అంతేసంఖ్యలో భక్తులు వెలుపలకు చేరుకుంటున్నారు. ఈ రద్దీ ఆదివారం వరకు ఇలాగే కొనసాగే అవకాశం ఉందని సమాచారం.

# శత్రువులను ఎదుర్కొనే ధైర్యం ఇవ్వాలని కోరుకున్నా



## పుట్టినరోజున మంత్రి రోజా సంచలనవ్యాఖ్యలు

**తిరుమల,నవంబరు 17ప్రభాతవార్తప్రతినిధి:** తన కుమార్తె అన్షుమాలిక చదువుల్లో రాణిస్తోందని, చిన్నవయస్సులోనే సామాజిక సేవలపట్ల ఆకర్షితురాలై ఓ స్వచ్ఛందసంస్థకు సహాయసహకారాలందిస్తోందని నగరి ఎమ్మెల్యే, రాష్ట్రపర్యాటకశాఖ మంత్రి ఆర్‌కె రోజా తెలిపారు. తన కుమార్తె బాగా చదువుకుని సైంటిస్ట్‌కావాలనే ఆలోచన ఉందని, ఇప్పటివరకైతే తను సినిమాల్లోకి వచ్చే ఆలోచన లేదని తేల్చేశారు. ఒకవేళ తను సినిమాల్లోకి వస్తే మాత్రం ఓ తల్లిగా ప్రోత్సహించి ఆశీర్వదిస్తానని, అండగా నిలబడతానని స్పష్టం చేశారు. తనకుమార్తె, కుమారుడు సినిమాల్లోకి రావాలంటే తల్లిగా, నటిగా సంతోషిస్తానని అన్నారు. తనకు శత్రువులను ఎదుర్కొనేధైర్యం, శక్తిని ఇవ్వమని శ్రీవేంకటేశ్వర స్వామిని మొక్కుకున్నానన్నారు. తనకు ఆరోగ్యం ప్రసాదించమని స్వామివారిని కోరినట్లు తెలిపారు. సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులతో రాజకీయంగా ఉన్నతమైన స్థానానికిచేరానని ఆనందం వ్యక్తంచేశారు. కార్తీకమాసంలో శ్రీవారిని దర్శించుకున్నానని, ఆ దివ్యమంగళస్వరూపాన్ని ఎన్నిసార్లు చూసినా సంతోషంగా ఉంటుందన్నారు. తన కెరీర్‌లో అన్నమయ్య చిత్రంలో నటించడం గొప్ప అనుభూతి కలిగించిందని అన్నారు. స్వామివారిని చూడగానే మనంకూడా దేవుని కుటుంబసభ్యులుగా అనుభూతి కలుగుతుందని రోజాఅన్నారు. మంత్రిహోదాలో తొలిసారిగా ఆర్‌కె రోజా తన పుట్టినరోజును గురువారం ఉదయం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉదయం జబర్దస్త్ టీం సభ్యులు వర్షిణీ, సింగర్ మంగ్లీతో కలసి ఆమె తిరుమలకు చేరుకున్నారు. ఉదయం ఉదయం విఐపి బ్రేక్ దర్శనసమయంలో ఆమె శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో మంత్రి రోజాను వేదపండితులు వేదాశీర్వచనంచేశారు. ఆలయ అధికారులు శేషవస్త్రంతో, స్వామివారి తీర్థప్రసాదాలు, నూతన సంవత్సర క్యాలండర్లు, డైరీలు బహుకరించారు. కుటుంబసభ్యులతో కూడా మంత్రి రోజా వెంకన్నను దర్శించుకున్నారు. అంతకుముందు తన పుట్టినరోజు సందర్భంగా తిరుపతి నగర గ్రామదేవత తాతయ్యగుంట గంగమ్మ ఆలయానికి విచ్చేసి అమ్మవారి ఆశీస్సులందుకున్నారు.

# వైద్యశాఖ మంత్రికి కృతజ్ఞతలు



ఆరోగ్యశాఖ మంత్రితో ప్రభుత్వ నర్సెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు

**విజయవాడ, నవంబరు 17, ప్రభాతవార్త :** గవర్నమెంట్ నర్సెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు డి మంజులాదేవి రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని'ని మినిష్టర్ చాంబర్‌లో కలిసిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ గత కొద్ది కాలంగా పిహెచ్‌సి'లలో స్టాఫ్ నర్స్‌లు పడుతున్న టువంటి ఇబ్బందులు, రాష్ట్రంలో అని ప్రభుత్వ ఆసుపత్రులలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న స్టాఫ్ నర్సులను క్రమబద్ధీకరించాలని, గత 12 సంవత్సరాల రెగ్యులర్ రిక్రూట్‌మెంట్ లేనందున నర్సులను రెగ్యులర్ రిక్రూట్‌మెంట్ క్రింద తీసుకోవాలని ప్రభుత్వ ముఖ్య సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని మరియు ప్రభుత్వ అధికారులకు వివరించి వినతి పత్రాలు ఇవ్వడంతో వారు సానుకూలంగా స్పందించి 527 స్టాఫ్ నర్సు పోస్టులను వెంటనే భర్తీ చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారని, అందుకు వారి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేస్తున్నామన్నారు.
జీవో నెం.143లో గతంలో రాష్ట్రంలో ప్రతి పిహెచ్‌సి'లలో ముగ్గురు స్టాఫ్‌నర్స్‌లతో పనివత్తిడి పెరుగుతోందని, 24 గంటల డ్యూటీలో ఇబ్బందికరంగా ఉంటోందని, ఏ ఒక్కరు సెలవు పెట్టినా ఇద్దరితో ఇబ్బందికరమైన పరిస్థితి ఉన్నందున 4గురు లేక 5గురు సిబ్బందిని నియమించాలని కోరగా వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని కోరినందుకు మా గవర్నమెంట్ నర్సెస్ అసోసియేషన్ తరపున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నా మని తెలిపారు.

# ఉద్యోగుల సంక్షేమంతో పాటు రాష్ట్ర ప్రజల అభివృద్ధి ముఖ్యమే: సజ్జల



బాధ్యతులు స్వీకరిస్తున్న ఉద్యోగుల సంక్షేమం సలహాదారు చంద్రశేఖర్‌రెడ్డి

**సచివాలయం, నవంబరు 17, ప్రభాతవార్త:** ఉద్యోగుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని దీంతో పాటు రాష్ట్ర ప్రజల అభివృద్ధికి పెద్ద పీట వేయాల్సిన బాధ్యత మా ప్రభుత్వంపై ఉందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. గురువారం సచివాలయంలోని ఐదో బ్లాకులో ఉద్యోగుల సంక్షేమం సలహాదారుగా ఎం చంద్రశేఖర్‌రెడ్డి ఛాంబర్‌ను ప్రారంభించిన సందర్భంగా పై విధంగా తెలిపారు.
ప్రభుత్వానికి ఉద్యోగులకు మధ్య వారధిలాగా ఉంటూ సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యతను గుర్తు చేసుకో వాలన్నారు. ఉద్యోగుల డిమాండ్‌కు సంబంధించి అర్థిక వనరులు, ఆర్థిక పరిస్థితులు సహకరించకపోవడంతో కొన్ని ఇబ్బందులు తొలగించలేకపోయామని తెలిపారు. సాధ్యమైనంత మేర ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.

**ఉద్యోగుల సహకారంతోనే పథకాలు అమలు: మంత్రి బొత్స**

ఉద్యోగుల సహకారంతో క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు జరుగుతాయని వారి సహకారానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి బొత్స సత్యనారాయణ ఈ సందర్భంగా తెలిపారు. ఉద్యోగుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ముందుకు వెళుతుందని అన్నారు. ఉద్యోగుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తే ముఖ్యమంత్రితో మాట్లాడి మా వంతుగా సహకారం అందిస్తామన్నారు. ఉద్యోగుల పదవీ విరమణ వయసును 62 సంవత్సరాలకు పెంచి వారి సేవలను ప్రభుత్వం ఉపయోగించుకుంటుందన్నారు.

## సిట్ ఏర్పాటుపై తీర్పు రిజర్వు చేసిన సుప్రీంకోర్టు

**విజయవాడ,నవంబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాజధాని అమరావతి ప్రాంతంలో భూములు కొను గోళ్ళు, గత ప్రభుత్వ విధాన నిర్ణయాలపై సిట్ ఏర్పాటు అంశంలో సుప్రీం కోర్టులో గురువారం వాదనలు ముగిచింది. తీర్పును రిజర్వు చేసింది. రాజధానిపై రాష్ట్ర హైకోర్టు విధించిన స్టేను ఎత్తి వేయాలంటూ ఏపీ ప్రభుత్వం గతంలో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన సుప్రీకం కోర్టు ఫిర్యాదుదారుల తరుపు న్యాయ వాదులు, ప్రభుత్వ న్యాయవాదుల వాద నలను విన్నది. గత ప్రభుత్వ హయంలో తీసుకున్న విధాన నిర్ణయాలు, ఆర్థిక, ఇతర అంశాలపై వైకాంగ్రెస్ ప్రభుత్వం 2020 ఫిబ్రవరి 21 సిట్ ఏర్పాటు చేసింది. ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు సిట్ ఏర్పాటుపై స్టే విధించింది.



## తిరుప్పావై ప్రవచనాల నిర్వహణకు 25 లోపు అంగీకారపత్రాల ఆహ్వానం

**తిరుమల, నవంబరు 17ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ వైష్ణవ ఆలయాలలో పవిత్రమైన ధనుర్మాసంలో ఈ ఏడాది రానున్న డిసెంబర్ 17నుంచి జనవరి 14వతేదీ వరకు దేశంలోని వివిధ ప్రాంతాల్లో తిరుప్పావై ప్రవచనాలు నిర్వహించేందుకు సమర్ధులైన శ్రీవైష్ణవ సిద్ధాంతం తెలిసిన విద్వాంసుల నుంచి అంగీకారపత్రాలను టిటిడి ఆహ్వానిస్తోంది. 2015వ సంవత్సరం నుండి 2022 వరకు తిరుప్పావై ప్రవచనాలు నిర్వహించిన విద్వాంసులు ఈ సంవత్సరం కూడా నిర్వహించేందుకు అంగీకారపత్రం తెలపాలని కోరింది. అర్హులైన వారు ఈనెల 25వతేదీ సాయంత్రం 5గంటల లోపు "ప్రత్యేక అధికారి, ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు, శ్వేత భవనం, టిటిడి తిరుపతి-517502" చిరునా మాకు అంగీకారపత్రాలు పంపాల్సి ఉంటుంది. నమూనా అంగీకారపత్రాన్ని "డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. తిరుమల. ఓఆర్‌జి" వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. పూర్తి వివరాలకు టిటిడిధార్మిక ప్రాజెక్టుల కార్యాల యాన్ని 9676120226 నంబర్‌కు కార్యాలయం పనిరోజుల్లో సంప్రదించాల్సి ఉంటుంది.

## రైల్వేస్‌లో ఆధునిక అన్‌మేన్డ్ సిగ్నలింగ్ వ్యవస్థ

**విజయవాడ, నవంబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** రైల్వేశాఖ ప్రమాదాలను నివారించే దిశలో పలు చర్యలు తీసుకుంటుంది. అందులో భాగంగా త్వరలోనే ఆధునిక అన్‌మేన్డ్ సిగ్నలింగ్ వ్యవస్థను రైల్వేశాఖ ప్రవేశపెట్టబోతుంది. భారతీయ రైల్వే దశాబ్దాలుగా సంప్రదాయ సిగ్నలింగ్ వ్యవస్థనే కొనసాగిస్తోంది. ట్రాక్ సర్క్యూట్లు, యాక్సెల్ కౌంటర్లు ద్వారా రైళ్ళ గమనాన్ని తెలుసుకుంటూ రంగుల లైట్ల ద్వారా రైల్వే లోకో పైలట్లకు సిగ్నల్స్ తెలిపే విధానాన్ని అనుసరిస్తోంది. రైళ్ళగమనాన్ని తెలుసుకోవడానికి ,నియంత్రించడానికి ఈ విధానం సరైనదేననే అభిప్రాయం రైల్వేస్‌ది. అయితే మన దేశంలోని 68,103 కి.మీ పొడవైన రైల్వే ట్రాక్‌లను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోడానికి ప్రస్తుత వ్యవస్థ సరిపోవడం లేదన్నారు. అందుకే ప్రస్తుత సిగ్నలింగ్ స్థానంలో ఐ-సీబీటీసీ పేరుతో మానవ రహిత సిగ్నలింగ్ వ్యవస్థను రూపొందిస్తోంది.
దీంతో అనేక దశాబ్దాలూ అమలు ఉన్న సంప్రదాయ సిగ్నలింగ్ వ్యవస్థ స్థానంలో ఇండీజినస్ కమ్యూనికేషన్ బేస్డ్ ట్రెయిన్ కంట్రోల్ సిస్టమ్ (ఇ-సీబీటీసీ) విధానాన్ని ప్రవేశపెట్టాలని నిర్ణయించింది, భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బీఈఎల్)తో ఒప్పందం కుదుర్చుకుంది. రైల్వేస్ ఈ నూతన సిగ్నల్ విధానం అమలుతోపాటుగా బోగిల్లో ప్రయాణీకులకు పలు సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వస్తోంది. స్టేషన్స్ అన్నింటిలోని పలు సాంకేతిక మార్పులు తీసుకుని వచ్చింది.

# రెండేళ్లలో రెండులక్షల ఉద్యోగాలిచ్చాం

## రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి



**సచివాలయం, నవంబర్17, ప్రభాతవార్త:** అభివృద్ధి, సంక్షేమం ఏపీలో పెద్ద ఎత్తుననాయని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తెలిపారు. గురువారం సచివాలయంలోని పబ్లిసిటీ సెల్ నందు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఐదేళ్లలో గత ప్రభుత్వం రూ.11 వేల కోట్లు పెట్టుబడులు తెస్తే కోవిడ్ ఉన్న కూడా రూ.13 వేల కోట్లు పెట్టుబడులు మా ప్రభుత్వం సరాసరి రాబట్టిందని అన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వం ఇంటికో ఉద్యోగం అని ప్రజలను మోసం చేసి 34 వేల ఉద్యోగాలే ఇవ్వగలిగారన్నారు. అదే మా ప్రభుత్వం రెండేళ్లలో రెండు లక్షల ఉద్యోగాలు కల్పించిందని తెలిపారు. 2019 తరువాత అధికార చేపట్టిన వైఎస్సార్ ప్రభుత్వం విద్య, వైద్యంపై ప్రత్యేక శ్రద్ధతో నిధులు కేటాయించామన్నారు. టిడిపి ప్రభుత్వంలో కొన్నివేల ప్రభుత్వ పాఠశాలలు మూతపడిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు పెద్ద వయసు కావడంతో ఏం మాట్లాడుతున్నారో ఆయనకే అర్థం కావడం లేదని కర్నూలు జిల్లాలో జరిగిన బహిరంగ సభలో వ్యక్తిగత విషయాలు చెప్పుకుంటూ రాజకీయ బిక్షాటన చేస్తున్నారన్నారు. ఎన్నికల్లో గెలిపిస్తేనే రాజకీయాలు చేస్తానంటూ ప్రజలను బెదిరించడం విడ్డూరంగా ఉందని 73 ఏళ్ల వయసు, 45 ఏళ్ల రాజకీయ చరిత్ర ఉందని చెప్పుకుంటూ దిగజారుడు రాజకీయాలకు పాల్పడడం సరికాదన్నారు. రాష్ట్రానికిగాని రాష్ట్ర ప్రజలకు మీదు ఏదైనా చేశారు అంటే అది అన్యాయంతప్ప మీరు రాజకీయ జీవితంలో ఏమీ చేయాలేకపోయారని విమర్శించారు. ఆర్థిక మంత్రిగా ఉన్న నన్ను అప్పుల మంత్రి అంటూ విమర్శిస్తున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండి పాలవ్యాపారంచేసిన మిమ్మల్ని పాల నాయుడు, అబద్ధాలు మాట్లాడే మిమ్మల్ని అబద్దాల నాయుడని అనాల్సినపరిస్థితి ఉందన్నారు. గతంలో 20 శాతం అప్పు పెరిగితే మా ప్రభుత్వంలో 15 శాతానికి తగ్గించామన్నారు. టీడీపీ ప్రభుత్వంలోనే 20 డిస్టలరీ కంపెనీలకు అనుమతులు ఇచ్చారని తెలిపారు. రాష్ట్రానికి మూడు రాజధానులపై అర్థం లేని విమర్శలు చేసే మీకు దేశంలో 8 రాష్ట్రాలో హై కోర్టులు రాజధానిలో లేకుండా వేరో ప్రాంతాల్లో ఏర్పాటు చేశారన్నారు.

## స్త్రీ శిశు సంక్షేమ అభివృద్ధి శాఖ ప్రభుత్వ సలహాదారుగా పద్మజ



**విజయవాడ, నవంబరు17, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ స్త్రీ, శిశు సంక్షేమాభివృద్ధిశాఖ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా నారమల్లి పద్మజను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖలో సలహాదారుగా ఆమె నియామకం తక్షణమే అమలులోకి వస్తుందని ప్రభుత్వం తెలిపింది. ఆ మేరకు స్త్రీ,సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి ఎఆర్ అనురాధ పేరిట ప్రభుత్వ పద్మజ నియామక ఉత్తర్వులను జారీ చేసింది. తిరుపతికి చెందిన పద్మజ ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి రెండేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగుతారు. ఆమె ప్రభుత్వ సలహాదారుగా వివిధ స్త్రీ,శిశు సంక్షేమ కార్యక్రమాల అమలుపై ప్రభుత్వానికి సూచనలు చేస్తారు. సంబంధిత శాఖాంశాలను పర్యవేక్షిస్తారు. ప్రభుత్వం పద్మజకు వేతనంతో పాటుగా, ప్రత్యేక కార్యాలయాన్ని, వాహనాన్ని, సిబ్బందిని కేటాయిస్తోంది. ప్రభుత్వం స్త్రీ.శిశు సంక్షేమశాఖ పట్ల పూర్తి శ్రద్ధ తీసుకుంటుంది. అంగన్‌వాడీ, పూర్వప్రాథమిక విద్యాలయాల పర్యవేక్షణతో పాటుగా, దిశయాప్‌పై అవగాహన కల్పించడంలో భాగస్వామ్యం, సమన్వయం కలిగి ఉంటుంది.

## 26 మంది విద్యార్థులకు తీవ్ర అస్వస్థత

**రాయచోటి/వీరబల్లి.నవంబరు17 ప్రభాతవార్త:** అన్నమయ్య జిల్లా వీరబల్లి మండలంలోని కస్తూరిభా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో మొత్తం 240 మంది విద్యార్థినిలలో 26 మంది విద్యార్థినిలకు గురువారం ఉదయం కడుపునొప్పి, నీళ్ల విరోచనాలతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. దీనికి కారణం బుధవారంరాత్రి కలుషిత భోజనం తినడం వల్ల అనితెలుస్తోంది. వీరిలో ఇద్దరు విద్యార్థులను రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. మిగతా 24 మంది విద్యార్థినిలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వీరబల్లి నందు చేర్చి ప్రాథమిక చికిత్స చేయడం జరిగింది.

# రాజకీయ దురుద్దేశ్యంతోనే శ్రీధర్‌పై అసత్య ప్రచారం

**మంగళగిరి, నవంబరు17, ప్రభాతవార్త :** రాజకీయ దురుద్దేశ్యంతోనే మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్‌పై ఆరోపణలు, అభినందన సంస్థపై అసత్య ప్రచారం జరుగుతుందని అభినందన హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ గాలిచాణక్య అన్నారు. మంగళగిరి రత్నాలచెరువు అభినందన భూములపై అధికారపార్టీ నేతల ఆరోపణలపై గురువారం మంగళగిరి కార్యాలయంలో సంస్థ ప్రతినిధులు వివరాలను ఆధారాలతో వెల్లడించారు. హైకోర్టు ఉత్తర్వుల మేరకు రిట్ పిటీషన్ అర్డర్ ప్రకారం మంగళగిరి సర్వేనెం 134లో రెవెన్యూ, సబ్ రిజిస్ట్రార్ వారికి రిజిస్ట్రేషన్లు చేయవద్దని ఆదేశాలు జారీ చేసే అధికారం లేదని హైకోర్టు సూచించినట్లు చెప్పారు. రెవెన్యూ వారి అభ్యంతరాలను పట్టించుకోకుండా సర్వే నెం 134లో హైకోర్టును అశ్రయించిన 23మందికి చెందిన భూములను రిజిస్ట్రేషన్ చేయాలని సంబంధిత అధికారులకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. అభినందన హౌసింగ్ ప్రైవేట్ సంస్థ మంగళగిరి రత్నాలచెరువు, లక్ష్మీనరసింహస్వామి కాలనీలో 2004లో సర్వేనెం 134లో 4.70ఎకరాల భూమిలో మాత్రమే లబ్ధిదారుల నుంచి కొనుగోలు చేయడం జరిగిందన్నారు.
ఆయా ఉత్తర్వులను సేల్ డీడ్‌లో పొందుపరిచి రిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరిగిందన్నారు. 23.06.2005న గుంటూరు రెవెన్యూ డివిజన్ అధికారి హైకోర్టు ఉత ్తర్వులు, రిట్ పిటిషన్ల ప్రకారం మంగళగిరి సర్వే నెం.134లో భూముల రిజిస్ట్రేషన్‌కు ఎటువంటి అభ్యంతరం కలుగచేయవద్దని మంగళగిరి సబ్‌రిజిస్ట్రార్‌కు లేఖలో పేర్కొన్నారు. అభినందన సంస్థవారు హైకోర్టును ఆశ్రయించగా రిట్ పిటిషన్ దాఖలు చేయగా 04.10.2017న పై విధంగా ఉత్తర్వులు జారీ చేయడంతో పాటు స్టేటస్‌కో ఉత్తర్వులు కూడా జారీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఇప్పటికి స్టేటస్ కో ఉత్తర్వులు అమల్లో ఉన్నట్లు గాలి చాణక్య తెలిపారు. అభినందన సంస్థ ఎవరిని మోసం చేయలేదని, నిబంధనలు ప్రకారమే అన్ని అనుమతులతో క్రమ విక్రయాలు జరిపినట్లు గాలి చాణక్య పేర్కొన్నారు.

**ఆంధ్రప్రదేశ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ**
లెనిన్ సెంటర్, గవర్నరుపేట, విజయవాడ-520002.

**నోటీసు**

ఫైల్ నెంబర్: MAU61-PLGOOTH/12/2022

ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ చట్టం 2014 నందు సెక్షన్ 41(3) గల అధికారముల ప్రకారం జి.ఓ.ఎం.స్ నెం.687 తేది: 30/12/2006 ద్వారా ఆమోదించిన మంగళగిరి జోనల్ డెవలప్మెంట్ ప్లాన్ లోని, డి.నెం.87-A1, 87-A3, 87-F1, 87-G1B, 88-A1B, 88-B, 86-2B, 80-A5 మరియు డి.నెం.87-G1A ఆత్మకూరు గ్రామ పంచాయతి, మంగళగిరి మండలం, గుంటూరు జిల్లా పరిధిలోని విస్తీర్ణమును Ac.11.23 సెంట్లను, వ్యవసాయ భూవినియోగము నుండి నివాసిత భూవినియోగమునకు (లేఔట్ డెవలప్మెంట్) కొరకు మార్పు చేయుటకు ప్రతిపాదించటం జరిగింది.

ఏ వ్యక్తి అయినా లేదా ఏ స్థానిక సంస్థ అయినా పైన ప్రతిపాదించిన మార్పు ద్వారా ప్రత్యక్షముగా లేదా పరోక్షముగా ప్రభావితం అయితే గెజెట్ నందు ప్రచురించిన తేది నుండి 15 రోజుల లోపు తమ అభ్యంతరములను లేదా సలహాలను కమీషనర్, ఏ.పి.సి.ఆర్.డీ.ఏ వారికి అందచేయవచ్చును. తదుపరి వివరాలను సి.ఆర్.డీ.ఏ వెబ్ సైట్ http://crda.ap.gov.in లోను, సి.ఆర్.డీ.ఏ విజయవాడ కార్యాలయంలో, మంగళగిరి-తాడేపల్లి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో పని దినములలో చూడవచ్చును.

సం/- కమిషనర్, ఎ.పి.సి.ఆర్.డి.ఎ.

మానవత్వం విజయం పొందాలంటే, సాత్వికశక్తి అవసరం.

-బాబా సాహెబ్

# మళ్లీ బరిలోకి ట్రంప్!

అమెరికా చట్టసభల్లో పార్టీలప్రాబల్యాలు మారుతున్నాయి. రెండేరెండుపార్టీలు ఎవరికి వారుపట్టుకోసం పోరాడుతున్నారు. డెమొక్రాట్ అభ్యర్థిగా జోబైడెన్ పాలన పగ్గాలుచేపట్టిన తర్వాత ఈనెలలో జరిగిన మధ్యంతర ఎన్నికల్లో సెనేట్‌లో తన పట్టును నిరూపించుకోగలిగారు. ప్రతినిధుల సభలో పోటాపోటీగా వచ్చినా స్వల్ప మెజార్టీతో ప్రతినిధుల సభపై రిపబ్లికన్లు పట్టును నిరూపించుకోవడంతో ఒక్కసారిగా అగ్రరాజ్యం సమీకరణాలు మారిపోయాయి. దీనికితోడు బైడెన్‌కు ముందు అధ్యక్షుడుగా కొనసాగిన డొనాల్డ్ ట్రంప్ మళ్లీతాను అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేస్తానని ప్రకటించడంతో సమీకరణాలు కూడా ఒక్కొక్కటిగా మారుతున్నాయి. 435 మంది సభ్యులున్న ప్రతినిధులసభలో రిపబ్లికన్లు ఇపుడు 218 స్థానాలు దక్కించుకోగలిగారు. కేవలం ఒకే ఒక్కస్థానం మెజార్టీతో రిపబ్లికన్లు ఇపుడు బైడెన్‌కు చెక్‌పెట్టే పని మొదలుపెట్టారని తెలుస్తోంది. చివరిస్థానంలో ఎన్నికైన మెక్‌కార్తీ మాట్లాడుతూ అమెరికా ప్రజలు కొత్త దిశగా మారుతున్నారని, రిపబ్లికన్ల ప్రతినిధులసభ ఆ దిశగానే ముందుకు తీసుకువెళుతుందని చేసిన వ్యాఖ్యలు రానున్న ఎన్నికల్లో విజయం దిశగా తాము పనిచేస్తామని సంకేతాలిచ్చినట్లయింది. దీనికితోడు ట్రంప్ హయాంలోనే అమెరికా పార్లమెంటు భవనంపై దాడి ఆయన్ను అప్రతిష్టపాలుచేసింది. అంతేకాకుండా వీధుల్లోకి వెళ్లాలని, నిరసనలు, ర్యాలీలు చేయాలని పిలుపునిచ్చినట్లుగా అప్పట్లో భారీ ఎత్తున జరిగిన ప్రచారం ట్రంప్ వ్యక్తిగత ప్రతిష్టను కూడా కొంత దెబ్బతీసిందనే చెప్పాలి. వీటన్నింటినీ అధిగమించి ముందుకువెళ్లినా ట్రంప్ హయాంలో కొవిడ్ నిర్వహణ పర్యవేక్షణపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తిన సంగతి తెలిసిందే. వీటికితోడు ఉత్తరకొరియా అధ్యక్షునితో చర్చలు, చైనాతో మరింత దిగజారిన సంబంధాలతో అమెరికా విదేశాంగవిధానాన్ని కూడా ప్రజలకు అంతగా నచ్చలేదు. ఈనేపథ్యంలోనే అమెరికా ఫస్ట్, అమెరికన్లు ఫస్ట్ అనే ఏకైక నినాదంతో ఎన్నికైన ట్రంప్ గతఎన్నికల్లో డెమొక్రాట్ల విజృంభణతో ఓటమి అంగీకరించక తప్పలేదు. మధ్యంతర ఎన్నికల్లో సహజంగానే అధికార పార్టీపై వ్యతిరేకత ఎక్కువ వస్తుంది. అందరూ అనుకున్నట్లుగానే ద్రవ్యోల్బణం పెరుగుదల డెమొక్రాట్లకువ్యతిరేకతను పెంచుతుందని భావించారు. అందుకు విరుద్ధంగా ఒకే ఒక్కస్థానం మెజార్టీతోప్రతినిధుల సభ చేజారినా సెనేట్‌లో మాత్రం పట్టును పెంచుకోగలిగింది. ఈనేపథ్యంలోనే ట్రంప్ మళ్లీ అధ్యక్ష ఎన్నికల బరిలోకి వచ్చినా ఆయనకు పోటీగా రిపబ్లికన్ల నుంచే ఎక్కువమంది ఉన్నారు. ట్రంప్ తాను బరిలో ఉన్నానని ప్రకటించడంతోపాటు అందుకు సంబంధించిప్రత్యర్థులపై వ్యతిరేక ప్రచారానికి అజెండాను కూడా సిద్ధంచేసుకుంటున్నారు. ఉక్రెయిన్‌పట్ల అమెరికా వైఖరి, బైడెన్ కుటుంబసభ్యులకు విదేశాల్లో ఉన్న వ్యాపారాలతోపాటు తన ప్రసంగంలోప్రధానంగా ద్రవ్యోల్బణం, వలసల విధానం,వాతావరణ మార్పులు, నేరాల్లో పెరుగుదల వంటి వాటిని ప్రయోగిస్తారని అంచనా. మెక్సికోతో సరిహద్దు గోడ నిర్మాణం, ఉత్తరకొరియాతో అనుసరిస్తున్న వైఖరిని కూడా ఆయన ప్రధానంగా ఇటీవలి తన ప్రసంగంలో ప్రస్తావించారు. ట్రంప్ అధ్యక్ష ఎన్నికలబరిలో సిద్ధమేనని చెప్పినా ప్రతినిధుల సభలో స్వల్పమెజార్టీ సాధించడానికి ట్రంప్‌వర్గానికి చెందిన రిపబ్లికన్ల తీరే కారణమని కూడా పార్టీపరంగా వ్యతిరేకత కనిపిస్తోంది. ఈసారి ఎన్నికల్లో సరైనవ్యక్తిని రంగంలోకి దించాలని చూస్తూ మొదటి వ్యక్తిగా ఫ్లోరిడా గవర్నర్ రాన్‌డిశాంటిస్‌ను సూచిస్తున్నారు. మధ్యంతర ఎన్నికల్లో ఆయన భారీ మెజార్టీతో ఎన్నికైన సంగతి తెలిసిందే. ఈసారి ట్రంప్‌కు పోటీగా రిపబ్లికన్లనుంచి డిశాంటిస్‌తోపాటు మాజీ ఉపాధ్యక్షుడు మైక్ పెన్స్,టెక్సాన్ సెనేటర్ టెడ్‌క్రజ్, వర్జీనియా గవర్నర్ గ్లెన్ యంగ్‌కిన్,మాజీ విదేశాంగమంత్రి మైక్‌పాంపియో, మాజీ సౌత్‌కరోలినా గవర్నర్ నిక్కీ హ్యాలీలు కూడా అధ్యక్ష ఎన్నికలవైపు దృష్టిసారించడంతో ఇపుడు రిపబ్లికన్ అభ్యర్థిగా ట్రంప్ తన అభ్యర్థిత్వాన్నినిలుపుకోడానికి అంతర్గతంగానే పరీక్షలను ఎదుర్కోనాల్సి ఉంటుంది. 1884లో గ్రోవర్ క్లీవ్‌లాండ్ ఎన్నికయ్యారు. తర్వాత 1888లో పరాజయం చవిచూసి తిరిగి1892లో మళ్లీ అధ్యక్షుడుగా ఎన్నికయినట్లు ట్రంప్ గుర్తుచేస్తున్నారు. ఈసారి అధ్యక్ష ఎన్నికలకు రెండేళ్లముందుగానే రంగం సిద్ధంచేసుకుంటున్న ట్రంప్ ముఖ్యంగా ప్రజల్లోకి వెళ్లాలంటే జనాకర్షకహామీలు కూడా అవసరం అనిచెప్పాల్సిందే. ఉగ్రవాదంపై ఉమ్మడి పోరు అజెండాతోపాటే అమెరికా ఫస్ట్, అమెరికన్లు ఫస్ట్ నినాదం గతంలో ఎంత మేరకు అమలైందన్న వాదనను పరిగణనలోనికి తీసుకోవాలి. ఆనాడు ట్రంప్ చేసిన ఈ ప్రచారం కార్పొరేట్ సంస్థలన్నింటికీ ఎంతమాత్రం రుచించలేదు. సరికదా తీవ్ర వ్యతిరేకతను వెల్లడించాయి. నైపుణ్యం ఉన్నవారిని తీసుకోవడంలో తప్పేముందని, తద్వారా అమెరికా ఆర్థిక వ్యవస్థకు వారిసేవలు ఎంతో ప్రయోజనకరం అవుతాయని తీవ్ర నిరసన తెలిపిన కార్పొరేట్ రంగంప్రభావంతోనే ట్రంప్‌ఓటమి చవిచూసారని ఒకవిధంగా చెప్పాలి. స్థానిక నినాదం పనిచేసినా ఎన్నికైన తర్వాత ట్రంప్ అనుసరించిన విదేశాంగ విధానం,అఫ్ఘనిస్థాన్ నుంచి సేనలను ఉపసంహరించాలన్న నిర్ణయం కూడా మరోసారి ఇస్లామిస్ట్ తీవ్రవాదం పట్ల అంటీముట్టనట్లు వ్యవహరించారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. రక్షణ వ్యయాన్ని నియంత్రించుకునే లక్ష్యంతోనే ట్రంప్ హయాంలోకొన్ని కఠిననిర్ణయాలు తీసుకోవాల్సివచ్చిందని ఆనాడుశ్వేతసౌధం స్పష్టంచేసినా ప్రత్యేకించి కరోనా కట్టడి వైఫల్యమేట్రంప్‌ను వెంటాడి ఓడించిందని చెప్పకతప్పదు. ఈసారిట్రంప్ తన అధ్యక్ష ఎన్నికల అజెండాపట్ల మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరాన్ని గత ఓటమి స్పష్టం చేస్తున్నదని రిపబ్లికన్లు గుర్తించాల్సిన అవసరం కూడా ఎంతో ఉంది.

> కోపావేశంలో ఉన్న శక్తిమంతుని కన్నా, మౌనంగా ఉన్న చిన్నారి హృదయం ఇచ్చే శాపం తీవ్రమైనది.



ఎలిజబెత్ బారెట్ బ్రౌనింగ్

> యాచన వల్ల మానవుడు అల్పుడవుతాడు. బలి చక్రవర్తిని యాచించడానికి విష్ణుమూర్తి వామనుడు కావలసి వచ్చింది.



రామకృష్ణ పరమహంస

# సత్వర న్యాయానికి ఇక మంచిరోజులొచ్చేనా?

**చిన్నచిన్న కేసుల్లోనూ ఏళ్లతరబడి స్టేల వల్ల అత్యున్నత న్యాయస్థానం అంతిమంగా కక్షిదారుకి ఏమి చెప్పదలచుకున్నదో? కోర్టుకెక్కి తప్పు చేశానని బాధ పడటమొక్కటే కక్షిదారుని వంతయింది. అందుచే అన్నదమ్ముల ఆస్తి విభజన వ్యాజ్యాలయితే ఏళ్లు గడిచినా పరిష్కారాలు ఉండవు. అందుకేనేమో 'ఓడిన వాడు కోర్టులో ఏడిస్తే, నెగ్గినవాడు బయట ఏడుస్తాడు' అనే నానుడి ఉండనే ఉంది. తండ్రి చనిపోయే నాటికి ఆస్తి ఎవరి స్వాధీనంలో ఉంటే వారే తాత్కాలికమైన కోర్టుల జాప్యం వలన ప్రయోజనం పొందుతారు. ఇది అందరికీ అవగతం అయ్యే విషయం. ఈ లెక్కన కోర్టుకెక్కితే సత్వర న్యాయం ఎండమావేకదా!**

**వరిగొండ కాశీ విశ్వేశ్వర రావు**

ఈసారి రెండేళ్లపాటు ఉద్యోగ నిర్వహణలో ఉండే ప్రధాన న్యాయమూర్తి సుప్రీంకోర్టు అత్యున్నత న్యాయపీఠాన్ని అధిష్టించడం భారత ప్రజల అదృష్టమనే చెప్పాలి. గత రెండేళ్ల కాలంలో తరచూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తుల పదవీకాలం పూర్తికావడం, ఆ వెనువెంటనే కొత్త న్యాయమూర్తి పదవీ బాధ్యతలు స్వీకరించడం జరిగేది. చాలా రోజుల తర్వాత ఆంధ్రప్రదేశ్‌కి చెందిన నూతలపాటి వెంకటరమణ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదవిచేపట్టి ఒక యేడాది నాలుగు నెలల కాలం మాత్రమే ఆ బాధ్యతలు నిర్వహించారు. ఆయన కాలంలో ఎంతో కాలంగా ఖాళీగా ఉన్న హైకోర్టు జడ్జిల నియామకాన్ని ప్రధాన బాధ్యతగా ముమ్మరంగా చేపట్టారు. చివరికి పదవీ విరమణ చేస్తూ చివరిరోజున కొన్ని కీలక తీర్పులు వెలువరించారు. సుప్రీంకోర్టులో వాదప్రతివాదనలను ప్రసారం చేసేందుకు అనుమతినిచ్చారు. చివరిరోజు కొన్నికీలక కేసుల ప్రసారం కూడా భారత ప్రజలు వీక్షించారు. ఆయన తర్వాత ఆ ఉన్నత స్థానాన్ని అలంకరించిన జస్టిస్ యూ.యు. లలిత్ కేవలం రెండున్నర నెలలపాటు అధికారంలో ఉన్నారు. న్యాయవ్యవస్థలో మార్పులు తీసుకొచ్చేందుకు ఆయనకు పెద్దగా సమయం లేకపోవడం గమనార్హం. కానీ 50వ ప్రధాన న్యాయమూర్తిగా అధిరోహించిన డి.వై. చంద్రచూడ్ (ధనుంజయ్ యశ్వంత్ చంద్రచూడ్)కి మాత్రం పని చేసేందుకు తగినంత సమయం ఉంది. వీరు 44 ఏళ్ల క్రితం తన తండ్రి అధిష్టించిన సుప్రీంకోర్టులో మహోన్నత స్థానాన్ని తన విశేష ప్రతిభతో అలంకరిస్తున్నారు. ఈ సమయంలో న్యాయవ్యవస్థ ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటోంది. ఇప్పటికే పలుమార్లు న్యాయవ్యవస్థ అనేక కుదుపులకు గురైంది. అయినా ప్రతి సందర్భంలోనూ తనకు తానుగా నిలదొక్కుకుంది. తన అస్తిత్వాన్ని నిలబెట్టుకుంది. ఏళ్లతరబడి కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్నకేసుల విషయంలో వచ్చిన ప్రతి ప్రధాన న్యాయమూర్తి సత్వర న్యాయం కోసం ప్రణాళికలు వేస్తూనే ఉన్నారు. అయినా అడుగు ముందుకు పడడంలేదు. లోక్ అదాలత్‌ల నిర్వహణ ద్వారా ఎన్నోకేసులు రాజీ అవుతున్నట్లు ప్రకటించినా, చాలా కేసుల్లో సామాన్యుడికి న్యాయం అందని ద్రాక్షగా మాదిరిగానే ఉంది. శ్రీ చంద్రచూడ్ మాత్రం తన పనితీరు ద్వారానే సామాన్యుడికి న్యాయం చేకూర్చడం తన ప్రథమ కర్తవ్యమని ప్రమాణస్వీకారం సందర్భంగా తన మనోగతాన్ని తెలియచేశారు. ఒక ఇష్టాగోష్టిలో మాట్లాడుతూ తాను మాటల ద్వారా కాకుండా పనిద్వారా మాత్రమే ప్రజలకు విశ్వాసం కల్పిస్తామన్నారు. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవడం, రిజిస్ట్రీని ప్రభావవంతంగా సంస్కరిస్తానన్నారు. ఇకపై కోర్టు కార్యకలాపాల విషయంలో న్యాయవాదులు,కక్షిదారులకు ఒత్తిడి లేకుండా చూస్తామన్నారు. ఆధునిక స్వేచ్ఛా భావాలున్న న్యాయమూర్తిగా ఆయనకు పేరుంది. చట్టానికి మానవీయ కోణం తీసుకొచ్చిన న్యాయమూర్తిగా తాను గుర్తుండిపోవాలన్నది తన ఆకాంక్షయని ఆయనే స్వయంగా స్పష్టం చేసినందున ఇకపై ఆ దిశగా అడుగులు పడతాయని ఆశిద్దాం. న్యాయమూర్తులకు, న్యాయవాదులకు, కక్షిదారులకు అనువుగా ఉండే టెక్నాలజీని న్యాయవ్యవస్థలో ప్రవేశపెట్టాలని ఆయన సంకల్పం చెప్పుకున్నారు. కనుక న్యాయవ్యవస్థలో అలాంటి మార్పులు వస్తాయని భావిద్దాం. న్యాయస్థానాల్లో తగినంత మంది న్యాయమూర్తులు లేకుండా, ఖాళీ భర్తీ చేయకుండా సామాన్యునికి సత్వర న్యాయం సాధ్యంకాదు. ఎవరెన్ని చెప్పినా న్యాయస్థానాల్లో ప్రభుత్వ లిటిగేషన్‌లు ఎక్కువయిపోయి సామాన్యుడి కేసుల పరిష్కారానికి అవకాశం దక్కని సందర్భాలు ఎన్నో ఉన్నాయి. వాటినన్నిటినీ క్రోడీకరించుకొని ఏళ్లతరబడి పేర్కొని పోయిన న్యాయ వివాదాలను పరిష్కరించి తగ్గించగలిగినప్పుడే న్యాయస్థానాలకు, న్యాయ ప్రక్రియకు, న్యాయ పరిష్కారానికి ఓ పరమార్థం చేకూరుతుంది. స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్లయినా న్యాయస్థానాల్లో వలసవాద విధానాలను అంటిపెట్టుకోవడం మంచిది కాదన్న ఆయన వాదన సరైనదే. కానీ పిల్లిమెడలో గంట ఎవరు కడతారు. ఎలా అన్నదే ఇక్కడి సమస్య. పెండింగ్ కేసుల సత్వర పరిష్కారం విషయంలో ఎలాంటి చర్యలు చేపట్టాలన్న విషయంపై ఇప్పటికీ న్యాయస్థానాలు, న్యాయవాదుల సంఘాల మధ్య ఒక ఏకాభిప్రాయం కుదరలేదు. అత్యున్నత న్యాయపీఠాన్ని అధిష్టించిన ప్రతి ప్రధాన న్యాయమూర్తికి తొలి ప్రాధాన్యతగా పెండింగ్ కేసుల పరిష్కారంలో చేపట్టాల్సిన అంశాలపైనే దృష్టి పెడతారు. వారి పదవీ కాలం పెద్దదా? చిన్నదా! అన్న సందిగ్ధత లేకుండా కొన్ని చర్యలు తీసుకుంటూనే ఉంటారు. అయినా కక్షిదారులకు సంతృప్తి కలిగించే ముగింపు దొరకడం లేదు. వివిధ రాష్ట్ర హైకోర్టుల్లో ఎన్నో కేసులపై సుదీర్ఘకాలంగా స్టేలు ఉండిపోయాయి. ఆ మధ్య ఇలాంటి స్టేల విషయంలో నిర్ణీతకాల పరిమితినిచ్చి స్టేలు ఎత్తివేయడం అనే ప్రక్రియకు అంకురార్పణ జరిగినా ఎందుకో ఫుల్‌స్టాప్ పడింది. అతి చిన్నచిన్న కేసుల విషయంలో కూడా సంవత్సరాల తరబడి స్టేలు కొనసాగితే, వాస్తవానికి న్యాయం పొందాల్సిన కక్షిదారుడు ఇక్కడే నిస్పృహకులోనవుతాడు. ఇక్కడ ఒక ఉదాహరణ చెప్పాలి. తన ఎకరా పొలానికి కౌలుదారుడు కౌలుసొమ్ము సరిగాకట్టని పరిస్థితుల్లో ఆ భూ యజమాని కౌలుదారునిపై వ్యాజ్యం వేస్తే మక్తా బకాయిల నేపథ్యంలో కింది కోర్టులన్నీ పొలం ఖాళీ చేయమంటే కౌలుదారుడు మాత్రంహైకోర్టుకెళ్లి స్టే తెచ్చుకున్నాడు. ఇది జరిగి ఏడేళ్లయింది. న్యాయం కోసం చాతక పక్షిలా ఆ భూయజమాని ఎదురు చూస్తున్నాడు. ఇక్కడ ఎవరు నెగ్గినట్లు? ఎవరు ఓడినట్లు? న్యాయంకోసం కోర్టుకెక్కి ఆ భూయజమాని ఏమి సాధించినట్లు? ఇంట్లో కూర్చుని ఏడవడం తప్ప. ఇలాంటి చిన్న చిన్న కేసుల్లోనూ ఏళ్లతరబడి స్టేల వల్ల అత్యున్నత న్యాయస్థానం అంతిమంగా కక్షిదారుకి ఏమి చెప్పదలచుకున్నదో? కోర్టుకెక్కి తప్పు చేశానని బాధ పడటమొక్కటే కక్షిదారుని వంతయింది. అందుచే అన్నదమ్ముల ఆస్తి విభజన వ్యాజ్యాలయితే ఏళ్లు గడిచినా పరిష్కారాలు ఉండవు. అందుకేనేమో 'ఓడిన వాడు కోర్టులో ఏడిస్తే, నెగ్గిన వాడు బయట ఏడుస్తాడు' అనే నానుడి ఉండనే ఉంది. తండ్రి చనిపోయే నాటికి ఆస్తి ఎవరి స్వాధీనంలో ఉంటే వారే తాత్కాలికమైన కోర్టుల జాప్యం వలన ప్రయోజనం పొందుతారు. ఇదిఅందరికీ అవగతం అయ్యే విషయం. ఈ లెక్కన కోర్టుకెక్కితే సత్వర న్యాయం ఎండమావేకదా! ●



# పెరుగుతున్న జనాభాను నియంత్రించలేమా?

**ఎం.దామోదర్**

ప్రపంచంలోని ఏ దేశప్రగతికైనా, పతనానికైనా సహజ వనరులతోపాటు మానవ వనరుల పాత్ర గణనీయంగా ఉంటుంది. ప్రపంచ జనాభా ఎనిమిది వందల కోట్లకు చేరినట్లు ఐక్యరాజ్యసమితి వెల్లడించింది. ప్రపంచ దేశాలన్నీ జనాభా సమస్యను అధిగమించడానికి విస్తృత ప్రచారం, అవగాహన కార్యక్రమాలు సమితి ఆదేశాలతో సభ్యదేశాలు నిర్వహిస్తున్నాయి. ప్రపంచాన్ని, మన దేశాన్ని ప్రస్తుతం పట్టి పీడిస్తున్న జటిలమైన సమస్య అధికజనాభా. దీని వలన తలెత్తే దుష్పరిణామాలు ఆహార పదార్థాల కొరత, స్థలం కొరత, పేదరికం, ఉపాధి, ఉద్యోగలేమి సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ పెరుగుతున్న జనాభా అవసరాలను తీర్చడానికి పాలకులు చేస్తున్న కృషి సఫలీకృతం కావాలంటే జనస్థిరీకరణ, నియంత్రణ చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందనేది వాస్తవం. ప్రపంచంలోని ఏదేశ ప్రగతికైనా, పతనానికైనా జనాభా అతిప్రధాన కారణంగా నిలుస్తుంది. అవసరమైన స్థాయిలో పెరిగేజనం ఆదేశ అభివృద్ధికి దోహదపడుతుంది. మరణాల రేటు తగ్గుతూ అడ్డుఅదుపు లేకుండా జననాల రేటుపెరగడాన్ని 'జనాభా విస్ఫోటనం'గా మారడటంతో అది ప్రగతికిఆటంకంగా మారి అధోగతికి దారితీస్తుంది. అప్పటివరకు సాధించిన ఆర్థికాభివృద్ధిని హరించి అనర్థాలకు దారితీసి సామాజిక,రాజకీయ,ఆర్థిక సమస్యలను సృష్టిస్తూ పతనానికి కారణమవుతుంది. అందుకనే ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు జనాభానియంత్రణ చర్యలు చేపట్టాల్సి ఉంది. కానీ ప్రపంచమంతటా స్వార్థమే స్వైరవిహారం చేస్తుంది. వేర్వేరు రూపాల్లో మ్యాన్‌పవర్‌ను వాడుకోవాలని ఒకవైపు మూఢనమ్మకాలు,ఆచారాల పేరుతో ప్రాంతం, కులాలు, మతాలు,జాతులు, వర్ణాలు ఆధిపత్య భావజాలంతో అక్షరాస్యులు, నిరక్షరాస్యులనే బేధం లేకుండా ప్రాంతాల నుండి ప్రపంచం వరకు ప్రాంతీయ నాయకుల నుండిప్రపంచ నేతల వరకు బహిరంగంగా ద్వంద్వ విధానాలు అవలంభిస్తున్నారు. చిన్న,పెద్ద దేశాలు జనాభా పెరుగుదలను అడ్డుకోలేకపోతున్నాయి. జనాభా పెరుగుదల విపత్తును నియంత్రించడానికి ఐక్యరాజ్యసమితితో కలిసి ప్రపంచ దేశాలు సామాజిక బాధ్యతతో వ్యక్తులఉండి ప్రపంచం యావత్తు జనాభా నియంత్రణ అమలుకు పూనుకోవాలి. కాదు కూడదంటే పునరుత్పాదన లేని సహజసిద్ధ వనరులను ధ్వంసం చేస్తూ జనాభాను పెంచుకుంటూపోతే మనం తీసుకున్న గోతిలోమనమే పడి చావడం ఖాయం అని హెచ్చరిస్తున్నారు నిపుణులు. ఇలా ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న జనాభాను నియంత్రిస్తూ, మానవ వనరులను పాలకులు సద్వినియోగం చేసుకుంటూ ప్రజల్లో చైతన్యం అవగాహనతో ఆర్థికాభివృద్ధికి బాటలువేయాలి. ఇందులో పాలకులు,పాలితుల సమిష్టి కృషి ఎంతోఅవసరం అనివార్యమని భావించాలి. జనాభా పరంగా భారతదేశం ప్రపంచంలోనే రెండవ స్థానంలో ఉంది. కొద్ది కాలంలోనే మొదటిస్థానం చేరనుంది. మనదేశంలో స్వాతంత్ర్యానికి ముందు జనాభా లెక్కల సేకరణ తొలిసారిగా 1872లో లార్డ్ మేయో చేసినప్పటికీ పూర్తిస్థాయిలో 1881 లార్డ్‌రిప్పన్ కాలంలోచేశారు. ఆ తరువాత మనస్వతంత్ర దేశంలో 1948లో జనాభా లెక్కల సేకరణ చట్టం అమలులోకి వచ్చింది. అనంతరం 1951లో తొలిసారిగా జనాభా గణనప్రారంభించారు. అలా పదేళ్లకోసారి జనాభా లెక్కలు సేకరిస్తారు. ఈ విధంగా1951నుండి 2011 మధ్యఏడుసార్లు జనగణనచేశారు. 2020లో జనాభాగణన జరగాల్సి ఉండగా కరోనావలనవాయిదా పడింది. కేంద్రహోంశాఖ ఆధ్వర్యంలో జరుగుతుంది. డిజిటల్ విధానంలో చేయాలని చూస్తుంది. మనదేశ జనాభా నియంత్రణకు వ్యక్తిగతంగా, సామాజికంగా సమిష్టిబాధ్యతగా కుల, మత, వర్గ, లింగ వివక్షలుమాని నియంత్రణను నిర్బంధంగా అమలు జరపాలి. జనాభా పెరుగుదలను ఆపితీరాలి. ప్రభుత్వాలు స్థానిక సంస్థల్లో ప్రజాప్రతినిధులుగా నిలబడాలంటే ఇద్దరు పిల్లలకు మించి ఉండరాదనే చట్టం తెచ్చారు. అది పంచాయతీ నుండి పార్లమెంట్ ప్రజాప్రతినిధుల వరకు ఒకరికన్నా మించితే పదవి అర్హత ఉండకుండా చట్టాన్ని సవరించి కఠినంగా అమలు చేస్తే భావితరాలకు మేలు జరుగు తుంది. శాస్త్రీయంగా సాంకేతికంగా ఎంతో అభివృద్ధిచెందిన మనం భూగ్రహంనుండి ఇతర గ్రహాలపై ఉపగ్రహాలపై నివా సానికి పరిశోధనలు జరపడం అభినందనీయమే. కానీ ఒకవేళ సాధ్యపడినా అది ధనవంతులకే నివాస అవకాశాలుదొరకవచ్చు. జనాభా అంటే ఒక ప్రదేశంలో నివసించే జనసంఖ్యను జనాభా అంటారు. అదేవిధంగా ఒకదేశంలో ప్రతి చదరపు కిలోమీటరుకు నివసించే జనసంఖ్యను జనసాంద్రత అంటారు. మరణాల రేటును ప్రతివెయ్యి మందికిపుట్టేవారి, మరణించేవారి సంఖ్య ఆధారంగా లెక్కిస్తారు. సంతాన ఉత్పత్తి రేటు సగటున ఒకస్త్రీ (15-49 ఏళ్లమధ్య వయస్సు) తన పునరుత్పత్తి కాలంలో జన్మించే పిల్లలసంఖ్యను పరిగణనలోకి తీసుకుంటారు. శిశు మరణాల రేటును పుట్టిననాటి నుండి తొలిజన్మదినం చూడకుండా దేశంలోని ప్రతి వెయ్యి జననాలకు మరణించే శిశువుల సంఖ్యతో లెక్కిస్తారు. జీవన ప్రమాణం అంటే సగటు వ్యక్తి ఎన్ని సంవత్సరాలు జీవిస్తాడో తెలపడం, లింగ నిష్పత్తిని దేశంలో ప్రతి వెయ్యి మంది పురుషులకు, స్త్రీల సంఖ్యతో అంచనా వేస్తారు. యుఎన్‌పిఎఫ్-ఎస్‌డబ్ల్యూపి 2022 నివేదిక ప్రకారం మొత్తం మనదేశ జనాభా 140.66 కోట్లు. ఈ మొత్తం జనాభా లో 0-14 ఏళ్ల వయస్సుమధ్య జనాభా 25 శాతం, 10-19 ఏళ్లవారు 18 శాతం, 10-24 ఏళ్లవారు 27 శాతం, 15-64 ఏళ్ల వారు 68 శాతం, 65 సంవత్సరాలు దాటిన వారు ఏడు శాతం ఉన్నారు. సంతాన ఉత్పత్తి రేటు 2.1 శాతంగా ఉంది. పురుషుల సగటు జీవితం 69 ఏళ్లు. స్త్రీల సగటు జీవిత కాలం 72 ఏళ్లుగాఉంది. జనాభా నియంత్రణ పాటిస్తూ సహజ వనరు లను అవసరాల మేరకువాడుకుంటూ మూఢనమ్మకాలను వీడి, కుల,మతాలకు అతీతంగా మానవులు వనరుగా మారాలే తప్ప, భూమికి భారంగా మారరాదు. ●

# సరిహద్దు సైనికుల సేవలు అనుపమానం

**రామకిష్టయ్య సంగనభట్ల**

భారతదేశ ప్రజలు అనుక్షణం ప్రశాంత జీవనం గడుపుతూ సంతోషంగా ఉన్నారంటే కారణం భారత సైనికులు ఇరవై నాలుగు గంటలు సరిహద్దుల్లో దేశానికి కాపలా కాస్తూ ఎడారి ఎండల్ని, మంచుకొండల మంచును, నిరంతరం కురిసే వర్షాలను లెక్కచేయకుండా దేశ రక్షణలో ప్రాణత్యాగానికైనా సిద్ధపడి ఉండడం వల్ల మాత్రమే. కోట్లాది భారతీయుల కోసం తమ కుటుంబాలకు దూరంగా మంచుకొండల్లో,ఎముకలు కొరికే చలిలో విధులు నిర్వర్తిస్తూ దేశాన్ని కంటికిరెప్పలా కాపలా కాస్తూ, కేవలం దేశరక్షణకే పరిమితం కాకుండా వరదలు, భూకంపాల వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజల రక్షణలోనూ ముందుంటున్న సైనికుల రుణాన్ని ఏవిధంగా తీర్చుకోవడం సాధ్యం. దేశానికి అన్నం పెట్టేది రైతన్న అయితే, దేశాన్ని కాపాడేది సైనికుడు. అందులోనూ త్యాగానికి ప్రతీక సైనికుడు. అందుకే 'జై జవాన్ ఆ తరువాత జై కిసాన్' అని దేశ మలి ప్రధాని లాల్ బహదూర్ లాంటి పెద్దలు అన్నారు. దేశ సేవకోసం ఎంతో మంది సైనికులు, సరిహద్దులో విధులు నిర్వర్తిస్తున్నారు. సైనికులలో మూడు బృందాలుండేవి. మద్రాస్ శాపర్స్, బెంగాల్ శాపర్స్,బాంబే శాపర్స్ ఉండగా 1932 నవంబర్ 18న వీటిని విలీనం చేశారు. అప్పటి నుంచి వీరిఅత్యున్నత సేవలు చరిత్రలో భాగమయ్యాయి. అటు యుద్ధ సమయంలోనూ, ఇటు శాంతి సమయాలలోనూ వీరి సేవలు అసమానంగా సాగుతూ వస్తున్నాయి. భారతీయ సైన్యం చరిత్ర కొన్ని వేల సంవత్సరాలకు పైబడిందే. మహాభారత కాలాల్లో కురుక్షేత్ర సంగ్రామంలో లక్షలాది మంది యుద్ధంలో పాల్గొన్నారు. రథాలు, గుర్రాలు, ఏనుగులపై యుద్ధం సాగించడమే కాకుండా నేలపై నుంచి కూడా యుద్ధం చేశారు. అప్పట్లో విశ్వశాంతి, ధర్మ పరిరక్షణల కోసం అనేక యుద్ధాలు జరిగాయి. క్రమక్రమంగా రాజ్యవిస్తరణ కాంక్షతో,నాగరికత పెరిగే కొద్దీ వాయవ్య దిశగా హిందూకుష్ పర్వతాల ద్వారా చొరబాట్లు పెరిగాయి. ఎన్నో శతాబ్దాల పాటు అక్కడ పర్యవేక్షణ లేదు. ఆ తరువాత చొరబాట్లకు అనేక మార్గాలు ఏర్పడ్డాయి. వీటిని ఎదుర్కొనేందుకు ఆయా ప్రదేశాల రాజ్యాధినేతలు యుద్ధాలు చేయాల్సి వచ్చేది. స్వదేశీ తెగల్లోని సైన్యం ప్రధాన ఆయుధాలు విల్లు, బాణాలు. ఆనాటి యుద్ధకారణాలు పరిమితంగా ఉండేవి. మనుగడ, చొరబాట్లకు సంబంధించినవే ఎక్కువ. భారతీయరాజకీయ చరిత్రలో చెప్పుకోదగ్గ తొలి చొరబాటు క్రీ.పూ.327లో అలెగ్జాండర్ ఆధ్వర్యంలో గ్రీకులది. ప్రాచీన భారతీయ సాహిత్యంలో రాజకీయాల్లో యుద్ధాల ప్రస్తావనలు ప్రముఖంగా కనిపిస్తాయి. చంద్రగుప్త మౌర్యులు కాలంలోని సైన్యం ఈ సందర్భంగా ప్రస్తావనార్హం. ఆనాటి సైనిక చరిత్రకు అర్థశాస్త్రం ప్రామాణికం లాంటిది. కళింగ రాజుల కాలంలో యుద్ధభూమిలోకి ఏనుగులు వచ్చాయి. ఇవి 17వ శతాబ్ది దాకా సాగాయి. మౌర్యులకాలంలో శాంతిస్థాపన జరిగినది. గుప్తుల కాలంలో మనదేశానికి ప్రపంచ గుర్తింపు లభించినది. ఈ విధంగా రాజ్యాల రక్షణకోసం సైన్యం, సైనిక అవసరాలు కలిగాయి. స్వాతంత్ర్యం సాధించుకున్నాక, స్వతంత్ర రాజ్యమైన కాశ్మీర్ మహారాజు ఇటు భారతదేశంలో లేదా అటు పాకిస్థాన్‌లో విలీనానికి అంగీకరించలేదు. ఈ కారణంగా పాకిస్థాన్ కొంత మంది చొరబాటుదారులను కాశ్మీరుకుపంపి ఊళ్లను ఆక్రమించుకోసాగింది. మరికొద్ది రోజులను తనసైన్యాన్ని పంపి కాశ్మీరును ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్నప్పుడు మహారాజు భారత ప్రభుత్వాన్ని శరణుకోరి భారతదేశంలో కాశ్మీర్‌ను విలీనం చేయడానికి అంగీకరించి ఒప్పందం చేశాడు. అప్పుడు భారత ప్రభుత్వం జనరల్ తిమ్మయ్య నేతృత్వంలో సైన్యాన్ని పంపి పాకిస్థాన్ సైన్యాన్ని కాశ్మీర్ నుండి వెళ్లగొట్టే చర్యలు చేపట్టింది. ఆ సమ యంలో ఐక్యరాజ్యసమితి రెండు దేశాల మధ్య శాంతి చర్చలు ప్రారంభించి సరిహద్దురేఖను నిర్ణయించడంతో వివాదానికి తెరపడింది. తర్వాత బ్రిటిష్, ఫ్రెంచ్ సైన్యాలు భారతదేశాన్ని విడిచివెళ్లినా, పోర్చుగీసు సైన్యం విడిచి వెళ్లక గోవా, డామన్ డయ్యులను తన ఆధీనంలో ఉంచుకుంది. పోర్చుగీస్ అధికారులు చర్చలకు అంగీకరించకపోవడంతో భారతప్రభుత్వం ఆపరేషన్ విజయ్‌పేరుతో సైన్యాన్నిపంపింది. భారత సైన్యాన్ని తట్టుకోలేక పోర్చుగల్ దేశం భారతదేశంలో సంధికి ఒప్పుకొని అన్ని ప్రాంతాలను విడిచి వెళ్లేందుకు అంగీకరించింది. చైనాతో 1962లో జరిగిన యుద్ధంలో సైన్యం అంతులేని సాహసాలు ప్రదర్శించారు. కాశ్మీర్ ప్రజలు పాకిస్థాన్‌కు మద్దతు ఇస్తారుఅన్న అపోహలతో 1965లో పాకిస్థాన్‌అధ్యక్షుడు ఆయూబ్ ఖాన్ తన సైన్యాన్ని పంపికాశ్మీర్‌ను కొంతమేరకు ఆక్రమించుకున్నాడు. రెండవ ప్రపంచయుద్ధం తర్వాత ఈయుద్ధంలోనేఅత్యధికంగా యుద్ధ ట్యాంకులను ఉపయోగించారు. భారత ఆర్మీ హోరాహోరీగా పోరాడి అందుబాటులోఉన్న యుద్ధ ట్యాంకులన్నీవినియోగించి పాక్‌సైన్యానికి తానేమిటో చూపెట్టింది. భారత్ 128 ట్యాంకులను నష్టపోయింది. 150పాక్ ట్యాంకులను ధ్వంసం చేసి 152 ట్యాంకులను చేజిక్కించుకొంది. 1971లో తూర్పు పాకిస్థాన్‌లో జరిగిన తిరుగుబాటుతో దాదాపు కోటి మంది శరణార్థులు భారతదేశానికి రావడంతో భారత్-పాక్ యుద్ధం మొదలైంది. తూర్పు పాకిస్థాన్‌కు పశ్చిమ పాకిస్థాన్ నుండి విమోచన కల్పించడం భారత్‌కు అన్ని విధాలా శ్రేయస్కరమైంది. తన బలగాలన్నిటినీ పశ్చిమ పాకిస్థాన్ వైపే గురిపెట్టగలిగింది. భారత సైన్యం జనరల్ ఆరోరా నేతృత్వంలో పాక్ సైన్యాన్ని లాహోర్ వరకు తరిమికొట్టి 90వేల యుద్ధ ఖైదీలను పట్టుకొంది. పాక్ ఓటమిని అంగీకరించడంతో ఈ యుద్ధం ముగిసింది. 1999లో పాకిస్థాన్ తన సైన్యాన్ని పంపి తీవ్రవాదులతో కలిసి ఆ ప్రాంతాలు ఆక్రమించుకుంది. నెమ్మదిగా కీలకమైన బటాలిక్, ద్రాస్, టైగర్ హిల్‌లను ఆక్రమించుకోవడంతో భారత్ రెండు లక్షల మంది సైన్యాన్ని సిద్ధం చేసింది. కార్గిల్ యుద్ధం జరుగుతున్న ప్రాంతాలకున్న పరిమితుల వల్ల 30వేల మంది మాత్రమే పాల్గొన్నారు. సైన్యం అనేక కీలక పర్వతాలలో, చెక్ పోస్టుల వద్ద ఉన్న తీవ్రవాదులను సమర్థవంతంగా ఎదుర్కొని రెండు నెలల్లో అన్నింటినీ స్వాధీనం చేసుకుంది. ఇలా భారత సరిహద్దులలో సైన్యం అంతులేని ధైర్య సాహసాలు ప్రదర్శిస్తూ, సకల త్యాగాలకు సిద్ధపడి, ప్రాణాలను పణంగా పెట్టి అనుక్షణం అప్రమత్తులై దేశరక్షణ చేస్తున్నారు. ●



# ప్రజావాక్కు

## రోడ్లపై ధాన్యం ఆరబోయొద్దు

**రైతులు** పండించిన వరి ధాన్యాన్ని కొందరురోడ్లపై ఇష్టానుసారంగా ఆరబోస్తున్నారు. పగలు,రాత్రి వేళల్లో రోజుల తరబడి అలాగే ఉంచుతున్నారు. పంటను ఆరబెట్టడానికి అడ్డగోలుగా పోయడంవల్ల వాహనదారులకు, ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయి. ధాన్యం కుప్పలను తప్పించబోయి వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇటీవలే రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో ఇలాజరిగాయి. ప్రయాణికులకు, ప్రజలకు తీవ్రగాయాలైన సందర్భాలు ఉన్నాయి. అందువల్ల అన్నదాతలు పంటను తమ వ్యవసాయ కల్లాల్లోనే ఆరబెట్టుకోవాలి. లేదంటే ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలుకేంద్రాలవద్ద ఆర బోసుకోవాలి. ఎవరికీ ఇబ్బంది కలగకుండా పంటను అమ్ముకోవాలి.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రి జిల్లా

## జి20 దేశాల అధ్యక్ష స్థానంలో భారత్

**జి20 దేశాల** సమూహానికి నూతన అధ్యక్ష స్థానం భారత్ చేపట్టింది. ఇండోనేషియాలో ప్రస్తుతం ముగిసిన సమావేశంలో ప్రధాని మోడీకి బాధ్యతలు అప్పగించారు. ఏడాదిపాటునిర్వహించాల్సిన ఈబాధ్యతలో చివరగావచ్చే యేడాది సెప్టెంబరులో సమావేశాలు జరిపాక బ్రెజిల్ అధ్యక్ష స్థానాన్నిపొందుతుంది. ఇదిమనదేశానికి బాధ్యతతో కూడిన గౌరవం. ప్రపంచంలో60శాతంమంది ప్రజలకు,80 శాతం స్థూల ఉత్పత్తికి ప్రాతినిధ్యం వహించే 20 సంపన్న, వర్ధమాన దేశాల సమాహారమే జి20. ఈ ప్రభావవంతమైన దేశాలుఉమ్మడిగా ప్రపంచ ఆర్థికస్థితి,వాణిజ్యం, పర్యావరణం సంబంధిత విషయాలపై చర్చిస్తాయి. ప్రస్తుతం ఆర్థిక మందగమనం,రష్యా,ఉక్రెయిన్ యుద్ధ ప్రభావం, తదితర కారణాలతో ప్రపంచం అశాంతి, అభద్రతల వాతావరణంలో ఉంది. సంపన్న దేశాల మధ్య సయోధ్య కొరవడి వాణిజ్య బంధాలు బలహీనమయ్యాయి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## కల్తీలకు అడ్డుకట్ట వేయాలి

**ప్రస్తుతం** మార్కెట్‌లో దొరుకుతున్న నిత్యావసర వస్తువుల ఆహార పదార్థాల కల్తీ నకిలీ సరుకులకు ప్రభుత్వం అడ్డుకట్ట వేయాలి. ముఖ్యంగా ఆహార పదార్థాలు కృత్రిమంగా తయారీ జరుగుతుండడం విచారకరం. ప్లాస్టిక్ బియ్యం, ప్లాస్టిక్ గుడ్లు, కృత్రిమ మాంసం, నల్లబియ్యం తదితర కృత్రిమ నిత్యావసర ఆహార పదార్థాల కల్తీలకు అడ్డుకట్ట వేయాలి. లేదంటే ప్రజల ఆరోగ్యం పై వీటి ప్రభావం పడుతుంది. ఆహార పదార్థాలు సహజంగా ఉంటేనే బాగుంటుంది.

-డి. చాంద్‌బాషా, కర్నూలు

## ప్రజలపై మోపిన భారం మాటేమిటి?

**తొంభైఎనిమిది** శాతం వాగ్దానాలు అమలు చేశామని ముఖ్యమంత్రి పదేపదే వల్లిస్తున్నారు. నిజానికి ప్రజలకు చేసిన ఏ ఒక్క వాగ్దానమూ సమగ్రంగా అమలుచేయలేదు సరికదా. ప్రజలపై పలురకాల పన్నులువిధించి మోయలేని భారం మోపారు. ఇసుక, మద్యం, డీజిల్, పెట్రోల్ వంట గ్యాస్, విద్యుత్, బస్ ఛార్జీలు, ఇంటి పన్నులతోసహా అన్నీ పెంచేశారు. ఈ పన్నుల భారం పక్క రాష్ట్రాల కంటే చాలా అధికంగా ఉంది. ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేదు. యువతకు ఉద్యోగాలు లేవు. రోడ్ల పరిస్థితి దయనీయం. మహిళలపై అత్యాచారాలు, లైంగిక వేధింపులు పెరిగిపోయాయి. రుణాల ఊబిలో చిక్కుకొని రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. పాలన అంతా వివాదాస్పద, ప్రజావ్యతిరేక నిర్ణయాలతో కోర్టుల చుట్టూ తిరగడంతో పుణ్యకాలం అయిపోయింది.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## ముఖ్యమంత్రి చొరవ చూపాలి!

**గత మూడున్నర** సంవత్సరాలుగా రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టులు ముందుకు సాగనిపరిస్థితి ఉంది. వర్షాలు సమృద్ధిగా కురిసినా,నీటిని పంట పొలాలకు మళ్లించడానికి జలాశయాలు, పంట కాలువలు లేక వ్యవసాయం దైవాధీనంగా కొనసాగుతోంది. రవాణా సౌకర్యాలు అంతంత మాత్రమే. వివిధ కారణాలతో పెట్టుబడులుపెట్టడానికి పారిశ్రామికవేత్తలు ముందుకు రావడం లేదు. ఈనేపథ్యంలో ఉపాధిలేక గ్రామాలకు గ్రామాలు వలసలు పోతున్నారు. రాష్ట్ర విభజన హామీల్లో భాగంగా రాయలసీమకు రావాల్సిన నిధులు కేంద్రం ఇవ్వడం లేదు. అభివృద్ధి కానరాక ప్రజల్లో అసంతృప్తి పెరిగిపోతున్నది. ముఖ్యమంత్రి చొరవ తీసుకొని కేంద్రం నుంచి రావాల్సిన నిధులను రాబట్టి వెనుకబడిన రాయలసీమ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి పెట్టాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## గణాంకాలు వెల్లడించాలి

**విశాఖఉత్తర** నియోజకవర్గపార్టీ సమీక్షలో ముఖ్యమంత్రి నియోజకవర్గంలో ఒకలక్ష మూడువేల కుటుంబాల్లో 80వేల కుటుంబాలకు ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి చేకూరినట్లు గణాంకాలు వెల్లడించారు. నిజానికి ఇలా గత ప్రభుత్వంలో కూడా పేద కుటుంబాల వారులబ్ధిపొందారు. అయితే గతంలో లేని విధంగా ప్రభుత్వ పన్నుల బాదుడు మాత్రం మొత్తం లక్షా మూడువేల కుటుంబాలపైన పడింది. ముఖ్యమంత్రి గారు ఆ గణాంకాలు కూడా వెల్లడిస్తే ప్రజలకు వాస్తవాలు తెలిసేవి.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

విజయవాడ వార్త



# ఏ రాజకీయపార్టీకి చెందిన వాడిని కాదు

## - రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు స్పష్టీకరణ

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,నవంబరు17, ప్రభాతవార్త: రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షునిగా ఉన్నతాను ఏ రాజకీయ పార్టీకి చెందిన వాడిని కాదని ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వేదికగా ఈనెల 11 నుంచి 13వరకు 6వ ఏపి రెవెన్యూ అసోసియేషన్ ఆధ్వర్యంలో మూడు రోజులు క్రీడా, సాంస్కృతిక




ఉత్సవాలు నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో అధికమొత్తంలో నిధులు సేకరించి వాటిని దుర్వినియోగం చేశారని వచ్చిన ఆరోపణలపై గురువారం బొప్పరాజు స్పందించారు. తన బృందంతో ఏఎన్‌యుకు వచ్చిన ఆయన వీసి ఆచార్య పట్టేటి రాజశేఖర్, రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ బండి కరుణ, వ్యాయామ విద్య డైరెక్టర్ ఆచార్య పి.జాన్సన్‌లను మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. వర్సిటీలో క్రీడల నిర్వహణకు అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తనపై వచ్చిన ఆరోపణలను పాజిటీవ్‌గా తీసుకుంటున్నట్లు చెప్పారు. క్రీడల నిర్వహణకు వచ్చిన డొనేషన్‌లకు ప్రతీ ఒక్కదానికి లెక్క ఉందన్నారు. నేను రాజకీయ పార్టీ మనిషిని కాదని, ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి వచ్చినా రెవెన్యూ ఉద్యోగుల సమస్యలు వారి దృష్టికి తీసుకెళ్తున్నానన్నారు. తనపై ఆరోపణలు చేసిన వ్యక్తిని అసోసియేషన్‌నుంచి బహిష్కరించామని ఆ ఆవేదనతోనే ఇటువంటి ఇటువంటి చేస్తున్నట్లు పేర్కొన్నారు. తాము ఏతప్పుచేసినా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రతీ పైసాకు లెక్క ఉంటుందని, ఆడిట్ చేపిస్తున్నామని లెక్కల్లో తేడాలుంటే ప్రభుత్వమే చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. పోటీల నిర్వహణలో హోస్టింగ్ టీం గుంటూరు జిల్లా సహకారం మరువలేనిదన్నారు. మాకు అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, రెవెన్యూ శాఖా మంత్రి ధర్మాన ప్రసాదరావు, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, ఆర్థిక సహకారం అందించిన ఎంపిలు ఆళ్ళ దశరథరామిరెడ్డి, వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, తులసీ రామచంద్ర తదితరులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో కార్యదర్శి చేబ్రోలు కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు ఆర్.రాజేష్, గుంటూరు జిల్లా అధ్యక్షులు కిరణ్‌కుమార్, కోశాధికారి ప్రవీణ్‌కుమార్, కనపర్తి సంగీతరావు, ఎస్.మల్లీశ్వరరావు, పెంచెల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ఎంలో ఘనంగా 'ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ డే'

## --అలరించిన వివిధ దేశాల సంప్రదాయ నృత్యాలు

మంగళగిరి, నవంబర్ 17, ప్రభాతవార్త : ఏపి ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయంలో గురువారం "ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ డే" ఉత్సవాలు ఘనంగా జరిగాయి.యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్‌కుమార్ అరోరా ఉత్సవాలను ప్రారంభించి వివిధ దేశాలకు చెందిన



విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు.ఉన్నత విద్యాభ్యాసం కోసం వివిధ దేశాల నుంచి వచ్చి బిటెక్ చదువుతున్న విద్యార్థుల ప్రయోజనం కోసం ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ యాజమాన్యం అన్ని జాగ్రత్తలు తీసుకుంటుందన్నారు.మొత్తం 30దేశాలకు చెందిన విద్యార్థులు ఏపి ఎస్ఆర్ఎంలో విద్యనభ్యసిస్తున్నారనీ,ఉద్యోగ,ఉపాధి కల్పలన ద్వారా వీరందరి భవిష్యత్తు ఉజ్వలంగా మార్చేందుకు అవసరమైన కార్యక్రమాలను రూపొందిస్తున్నామన్నారు.త్వరలో డ్రోన్ టెక్నాలజీ,ఇంటర్ డిసిప్లినరీ,జీయో స్పెషల్ టెక్నాలజీ,కంప్యూటేషనల్ అండ్ ఇంటిగ్రేటివ్ ఎక్స్‌టెన్సన్స్ సెంటర్లను ఏర్పాటు చేయబోతున్నామని వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా నేపాల్,ఆఫ్రికా,ఘనా దేశాలకు చెందిన విద్యార్థులతో కలసి వైస్ చాన్సలర్ ఉత్సవాల కేక్‌ను కట్‌చేసి అభినందనలు తెలిపారు,అనంతరం ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ డిజిటల్ హ్యాండ్‌బుక్,మ్యాగజైన్లను వైస్ చాన్సలర్ ప్రారంభించారు.

### --అలరించిన నృత్యాలు

ఈ సందర్భంగా నేపాల్,ఘనా,ఆఫ్రికా దేశాలకు చెందిన పలువురు విద్యార్థులు ప్రదర్శించిన వారి వారి దేశాల సాంప్రదాయ నృత్యాలు ఎంతగానో అలరించాయి. ప్రధానం కూచిపూడి నృత్యాన్ని పలువురు విద్యార్థులు అన్నమాచార్య సంకీర్తనలకు అనుగుణంగా నృత్యాన్ని ప్రదర్శించి ఆహుతులను మంత్రముగ్ధుల్ని చేశారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ప్రేమ్‌కుమార్,ఇంటర్నేషనల్ రిలేషన్స్ అసోసియేట్ డైరెక్టర్ నాగశ్వేత,సీఎఫ్ఏవో సుమ,డాక్టర్ వినాయక్, సీఎల్ఎం అనూప్‌సింగ్ సూర్యవంశీ,డాక్టర్ అరుంధతి తదితరులు పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank
నిడమానూరు బ్రాంచ్ (13763)
డోర్ నెం. 10-10, ఎనికేపాడు మెయిన్ రోడ్డు, నిడమానూరు, విజయవాడ. ☎ 9492834257.

సెక్షన్ 13(4) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) (ఇకమీదట "చట్టం" గా పిలువబడును) ప్రకారం కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (2) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి ఋణగ్రహీత: M/s శివ నాగేశ్వర ప్లాస్టిక్ ఇండస్ట్రీస్, ప్రొప్రయిటర్: గద్దం విజయలక్ష్మి వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయిసొమ్ము రూ.10,90,816.99/- (అక్షరాల పది లక్షల తొంభై వేల ఎనిమిది వందల పదహారు రూపాయలు మరియు తొంభై తొమ్మిది పైసలు) మొత్తంను నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా కోరుతూ మీకు తేది 22.6.2022న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది మరియు ఆ నోటీసును ఇండియన్ ఎక్స్‌ప్రెస్, వార్తా దినపత్రికలలో 13.08.2022 వ తేదీన ప్రచురించడమైనది.

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని 15-11-2022 వ తేదీన స్వాధీనపరచుకున్నారని ఋణగ్రహీత, హామీదారు మరియు యావన్మంది ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత, హామీదారు మరియు ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి కెనరా బ్యాంక్, నిడమానూరు వారికి తేది 15.11.2022 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.11,87,413.49 + వడ్డీ కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీత లు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

స్థిరాస్తి వివరములు:
కృష్ణా జిల్లా, కంకిపాడు ఎస్ఆర్ఓ, కంకిపాడు మండలం, ఈడుపుగల్లు గ్రామ పంచాయితీ, ఆర్.ఎస్.నెం. 211/1,211/2,212/4, వివిటిఎమ్ ఉడా ఎల్‌పి. నెం. 2/2011/VIA, ఆర్.సి. నెం. C8-2045/2010, ఆర్.ఎస్.నెం. 211/2, ప్లాట్ నెం. 67, "వాహిని ఎన్‌క్లేవ్", మొత్తం ఎ. 7.66 సెంట్లు విస్తీర్ణంలో 166.66 చ॥గ॥ ఖాళీ రెసిడెన్షియల్ స్థలం. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం 81 స్థలం - 30.0 అ॥, దక్షిణం: ప్లాట్ నెం 86 స్థలం - 50.0 అ॥, పడమర: 40 అ॥ వెడల్పు రోడ్డు - 30.0 అ॥, ఉత్తరం: ప్లాట్ నెం. 68 స్థలం - 50.0 అ॥.

తేది: 15.11.2022, ప్రదేశం: నిడమానూరు సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

# చెస్ క్రీడాకారునికి సిపి అభినందన



విజయవాడ క్రైం,నవంబరు 17,ప్రభాతవార్త: నగరానికి చెందిన గ్లోబల్ ఛెస్ అకాడమీ క్రీడాకారుడు కెవికె కార్తిక్‌ను విజయవాడ సిపి క్రాంతి రాణా టాటా ప్రత్యేకంగా అభినందించి ఇంకా వృద్ధిలోకి రావాలాని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా 2014లో కామ న్వెల్త్‌లో గోల్డ్ మెడల్,ఐపీసీఏ బ్రాంజ్ మెడల్,మూడు సార్లు నేషనల్ చెస్ ఛాంపియన్ షిప్,2015, 2017,2018 సూపర్ హీరోస్ కప్పు,2021 ఛాంపియన్,ఫిడే ఛెస్ ఒలింపియాడ్,పారా ఏయేషన్ గేమ్స్ 2018లలో దేశం తరపున పాల్గొన్న విషయాలు, అతని విజయాలను అడిగి తెలుసుకొని ప్రశంసించారు.

# సిటీవాసులకు ఆహ్లాదకర వాతావరణం ఉండేలా కృషి

## జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు, కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విజయవాడ కార్పొరేషన్,నవంబరు 17,ప్రభాతవార్త: పార్క్ నందు ఖాళీ ప్రదేశాలలో ఉసిరి,సంపంగి,రాయల్ ఫామ్స్,ట్రావెలర్స్ ఫామ్స్,పారిజాతం,పున్నాగ మొక్కలను కొత్తగా నాటాలని, పార్క్‌లోని బయోడైవర్సిటీ మ్యూజియంలో కేటగిరీ సైజ్ మొక్కలు,జంతువులు,పక్షులు,బొమ్మలను కేటగిరీకి ఒకటి చొప్పున ప్రదర్శనకు ఉంచాలని జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు అధికారులను ఆదేశించారు. గురువారం ఆయనతో పాటు కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ ్కర్‌లు నగరం లోని రాజీవ్‌గాంధీ పార్కు ఆధునీకరణ పనులను అధికారులతో సందర్శించారు. పార్కు ఆవరణ మొత్తం పరిశీలన జరిపి చుట్టూ విశాలంగా సౌకర్యవంతంగా ఉండేటట్లు చూడాలన్నారు. నగర ప్రజలకు పూర్తి స్థాయిలో ఆహ్లాదకరమైన వాతావరణం అందించే విధంగా వింటర్ సీజన్ ఫ్లవర్స్ మొక ్కలను అన్నిచోట్ల నాటి పార్క్‌కు వచ్చే సందర్శకులకు ఆకర్షణీయంగా కనిపించేలా చూడాలని పలు సూచనలు చేశారు. మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ నగరంలో పచ్చదనంతో పాటు ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించాలనే లక్ష్యంగా పార్క్ అభివృద్ధి చేసి తిరిగి ప్రారంభం చేపట్టామన్నారు. 8.68 ఎకరాలు కలిగిన రాజీవ్ గాంధీ పార్క్‌లో 14వ ఆర్థిక సంఘ నిధులతో రూ.256 లక్షలతో అభివృద్ధి చేసామన్నారు. పార్కును ఇంకా ఉత్తమమైన పార్కుగా అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. రైల్వే గేటు స్థలంలో బయటకు వెళ్ళే వాహనాలను పంపటానికి రైల్వే పర్మిషన్ కోరగా దానికి జిల్లా కలెక్టర్ పాజిటివ్‌గా స్పందించారు. ఈ పర్యటనలో అదనపు కమీషనర్(ప్రాజెక్ట్స్)కెవి సత్యవతి,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏఎస్ఎన్ ప్రసాద్,ఏడిహెచ్ శ్రీనివాస ,పార్క్ సూపర్‌వైజర్లు,ఇతర అధికారులు పాల్గొన్నారు.



పార్కును సందర్శిస్తున్న జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు, కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

# సివిల్ పంచాయతీల్లో జోక్యం వద్దు

గుంటూరు క్రైం, నవంబరు 17, ప్రభాతవార్తః తమ స్టేషన్ పరిధిలో జరిగే సివిల్ పంచాయతీల్లో పోలీసులు జోక్యం చేసుకోవద్దని, అలాంటి అంశాలకు సిబ్బంది దూరంగా ఉండాలని గుంటూరు రేంజ్ డీఐజీ త్రివిక్రమ వర్మ సూచించారు. వార్షిక తనిఖీలో భాగంగా ఆయన గురువారం ఈస్ట్ డీఎస్పీ కార్యాలయం, అరండల్‌పేట పోలీసు స్టేషన్‌ను తనిఖీ చేశారు. తొలుత ఆయన లాలాపేట, అరండల్‌పేట పోలీసుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు.

## - డీఐజీ త్రివిక్రమ వర్మ

అనంతరం రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసులు, గ్రేవ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వార్డు మహిళా పోలీసులతో మాట్లాడారు. సచివాలయం పరిధిలో ఎలాంటి సమాచారం వచ్చినా వెంటనే సంబంధిత పోలీసులకు తెలియచేయాలన్నారు. స్టేషన్ పరిధిలో అసాంఘీక కార్యకలాపాలపై దృష్టిసారించాలని చెప్పారు. ప్రతి రోజు జైలు నుంచి విడుదలయ్యే వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. పోలీసు స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదు దారుల పట్ల మర్యాదగా మెసలుకోవాలని వివరించారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా ఎస్పీ అరిఫ్ హాఫీజ్, ఈస్ట్ డీఎస్పీ సీతారామయ్య, వెస్ట్ ఇన్‌ఛార్జి డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐలు సుబ్బారావు, శీలం శ్రీనివాసులురెడ్డి, వాసు, రామానాయక్, ఎస్‌బీ సీఐ నరసింహారావు, డీఐజీ సీసీ రాఘవ, ఎస్పీ సీసీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగుల,పెన్షనర్ల పెండింగ్ డిఏలపై ప్రభుత్వం స్పందించాలి

## --ఏపిజిఈఏ గుంటూరు జిల్లా అధ్యక్షుడు చాంద్‌భాషా




గుంటూరు విద్య, నవంబర్ 17, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యాలయం నందు ఆం ధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల జిల్లా పెన్షనర్ల కార్యవర్గ సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి ఏపిజిఈఏ గుంటూరు జిల్లా అధ్యక్షులు చాంద్‌భాష ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న 5డిఏలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని,అలాగే పెన్షనర్ ్లకు అన్ని ప్రభుత్వ నెట్‌వర్క్ హాస్పటల్స్‌లో క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్ అందజేయాలని,పెండింగ్‌లో ఉన్నటువంటి సరెండర్ లివ్ బిల్లులను జిపిఎఫ్ బిల్లులను తక్షణమే ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు చెల్లించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం డిఏల పైన స్పందించకుంటే ఏప్రిల్‌లో జరగబోయే ఆందోళనకు సిద్ధం కావాలని ఉద్యోగులకు ఉపాధ్యాయులకు పెన్షనర్లకు పిలుపునిచ్చారు.ఈ కార ్యక్రమంలో జిల్లా పెన్షనర్ల సంఘం అధ్యక్షులు పి.కేశవరెడ్డి,ప్రధాన కార్యదర్శి సిహెచ్ మత్తయ్య,గౌరవాధ్యక్షులు హనుమంతరావు,రామారావు,పెన్షనర్స్ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# 19న అతావుల్లా బాబా దర్బార్‌లో దివ్య సమాగమ దినోత్సవం

ఎ కొండూరు, నవంబరు 17, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు గ్రామంలో అతావుల్లా షరీఫ్ షాతాజ్ ఖాదరీ అవులియా ర.అ. దర్బార్ అండ్ దర్గా షరీఫ్‌లో శనివారం దివ్య సమాగమ దినోత్సవం ఈ నెల 19న చాదర్ - సుగంధ సమారాధన దివ్య భోజన మహాప్రసాదం పంపిణీ కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస ఉతన్నట్లు ఎఎంటికె దర్బార్ బాబె-ఎ-బాగ్దాద్ షరీఫ్ పీఠాధిపతి పీర్ జాదా ముహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ షాతాజ్ ఖాదరీ గురువారం ప్రభాత'వార్త'కు తెలిపారు. ప్రపంచ మానవాళికి ప్రేమ సుధలు




పంచేందుకు ప్రభవించిన పరమ గురువు, పవిత్రమూర్తి, నిరతాన్నదాత, నఖీబుల్ ఔలియా హజరత్ అతావుల్లాబాబా పవిత్ర ఆత్మ దివ్య మహాపరమాత్మలో విలీనమైన పరమపావన దినం ఈ నెల 19న ప్రతి ఏడాది దివ్య సమాగమ దినోత్సవం జరుపనున్నట్లు పీఠాధిపతి తెలిపారు. ఈ నెల 19న శనివారం చాదర్ - సుగంధ సమారాధన అనంతరం కులమతాల కతీతంగా పాల్గొనే వేలాది మంది భక్తులకు దివ్య భోజన మహాప్రసాదం సాయంత్రం 7.30 గంటల నుండి ప్రారంభించనున్నట్లు పీఠాధిపతి పీర్‌జాదా ముహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ షాతాజ్ ఖాదరీ తెలిపారు.

## మయోపియోతో పోరాడుదాం..

# బాలల కంటిచూపును కాపాడుదాం

విజయవాడ, నవంబరు 17, ప్రభాతవార్త : మయోపియో ఒక తీవ్రమైన సమస్య, దాని నియంత్రణకు వ్యతిరేకచర్యలు తీసుకోకపోతే 2050 కల్లా ప్రపంచంలో సగం మందిని ప్రభావితం చేస్తుందని ఎల్వీపిఇఎల్ చిన్నపిల్లల నేత్ర వైద్య నిపుణురాలు పీడియాట్రిక్ అప్తమాలజిస్ట్ కృష్ణప్రియ అన్నారు. గురువారం




తాడిగడపలోని ఎల్వి ప్రసాద్ నేత్రవైద్య విజ్ఞాన సంస్థ వెంకటాద్రి చౌదరి ప్రాంగణంలో బాలల దినోత్సవం, బాలల నేత్ర సంరక్షణ వారోత్సవాల సందర్భంగా ఎల్వీపిఇఐ ప్రత్యేక పిల్లల నేత్ర సంరక్షణ మయోపియా కేంద్రాల ద్వారా ఈ నెల 14 నుండి 20 వరకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. డిజిటల్ ఎక్స్‌పోజర్, మితిమీరిన హోంవర్క్, పోషకాహార లోపం, సూర్యకాంతి పిల్లలపై పడకపోవడంతో మయోపియా వ్యాధి వ్యాప్తి చెందుతుందన్నారు. ఈ లక్షణాలు గల పిల్లలు కాంతిని కేంద్రీకరించి చూడలేకపోవడం, దూరపు వస్తువులు అస్పష్టంగా కనబడటం లేదా కంటిని చికిలించడం, తలనొప్పి అని ఫిర్యాదు చేయడం పవర్‌లో మార్పులు గమనించినపుడు నేత్రవైద్యులను సంప్రదించాలన్నారు. లేనిపక్షంలో శాశ్వతంగా చూపు పోవడానికి దారితీయగలదన్నారు. అనంతరం డాక్టర్ నీరజ్ కుమార్ మాట్లాడుతూ నెలలు నిండకుండా జన్మించిన శిశువులకు కంటిలో బ్లీడింగ్ జరిగే అవకావం ఉంటుందని నెలలోపులోనే పరీక్షలు నిర్వహించాలని ఏమైనా లోపాలుంటే సరిదిద్దవచ్చున్నారు.

## నేడు జనవిజ్ఞాన వేధిక అద్వర్యంలో చెకుముఖి పోటీలు

**బాపట్ల, నవంబర్17, ప్రభాతవార్త:** జనవిజ్ఞాన వేధిక అద్వర్యంలో ఈ నెల 18వ తేదిన విద్యార్ధినీ, విద్యార్దులకు చెకుముఖి పోటీలను నిర్వహిస్తున్నట్లు జనవిజ్ఞాన వేధిక రాష్ట్ర నాయకులు కోటా వెంకటేశ్వరెడ్డి తెలిపారు. మండల పరిదిలోని వెదుళ్ళపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల్లో గురువారం చెకుముఖి పోటీల ఫ్లేక్సి ని అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా జనవిజ్ఞాన వేధిక అధ్వర్యంలో రాష్ట్రస్థాయి చెకుముఖి పోటీలునిర్వహింటంజరుగుతుందన్నారు. ప్రతి ఏటా లక్షలాధి మంది విద్యార్థులకు చెకుముఖి-సైన్సు సంబరాలు, టాలెంట్ టెస్టులు నిర్వహిస్తున్నామన్నారు. అదే విదంగా విద్యార్థుల్లో శాస్త్రీ అలోచలన ,సామజిక స్పృహాను పెంపోందించెందుకు నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. ఈ నెల 18వ తేదిన రాష్ట్రంలోని అన్నిజిల్లాలు, అన్ని మండలాల్లో పోటీలను నిర్వహించటం జరుగుతుందన్నారు. రెండవ దశ మండల స్థాయి చెకుముఖి సైన్సు సంబరాలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వివిఎస్ రత్నకౌశ్, బాస్కరరావు, భాషా, సుభాని, తదితరులు పాల్గొన్నారు.



చెకుముఖి పోటీల ఫ్లేక్సిలను అవిష్కరిస్తున్న జనవిజ్ఞాన వేదిక రాష్ట్రనాయకులు కోటా వెంకటేశ్వరరెడ్డి

## గ్రంధాలయ వారోత్సవాల్లో బాగంగా క్రీడా పోటీలు

**కర్లపాలెం, నవంబర్17, ప్రభాతవార్త:** ఈ రోజు కర్లపాలెం శాఖా గ్రంధాలయంలో 55వ జాతీయ గ్రందాయ వారోత్సవాలల్లో భాగంగా 4వ రోజు కవి సమ్మెళనం జరిగింది. ఇందులోబాగంగా కవుల గురించి స్మరించుకోవడం జరిగింది. ఎంపిపి స్కూల్ టీచర్ ఇందుమతి పాల్గొని విద్యార్ధులకు వివరించారు. అనంతరం జడ్పీ హైస్కూల్ విద్యార్ధులకు మ్యూజికల్ చైర్స్ అటల పోటీలునిర్వహించారని లైబ్రేరియన్ టివి. రమణమ్మ తెలియజేసారు.



## దళిత ఉధ్యమనాయకులు కత్తి పద్మారావు ప్రసంగాలు పుస్తక అవిష్కరణ

**బాపట్ల, నవంబర్17, ప్రభాతవార్త:** దళిత ఉధ్యమ నాయకులు, మేధావి, మహాకవి కత్తి పద్మారావు జీవితంలో ప్రముఖ ఘట్టాలను, ఉద్యమ ప్రస్తానంను ప్రసంగ పాఠాలను దళిత మహిళా కవి అడె బుజ్జి దృశ్యకావ్యంగా మలిచిన తీరు అద్భుతమని కత్తి స్వర్ణకుమారి అన్నారు. గుంటూరు జిల్లా పోన్నూరులోని అంబేద్కర్ కాలనీలో గల లుంబినీ వనంలో గురువారం దళిత మహాసభ అధ్వర్యంలో కత్తిపద్మారావు అనునాయురాలు, దళిత రచయిత అడె బుజ్జి రచించిన కత్తి పద్మారావు పుస్తకాలు గ్రంధాన్ని అబేద్కర్ రిసెర్జ్ సెంటర్ డైరెక్టర్ కత్తి స్వర్ణకుమారి అవిష్కరించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ 2012 నుంచి పద్మారావు జీవితంలోని ముఖ్య ఘట్టాలను ,ఉద్యమ ప్రస్థానంను ప్రసంగ పాఠాలను, మలిచిన తీరు అధ్భుతమన్నారు. కారంచేడు, చుండూరు ఉద్యమాల సమయంలో అప్పటి సన్నివేశాలను రికార్డు చేసినవారు లేరని కాని అడే బుజ్జి పద్మారావు ఇంటి వాతారవణం కుటుంబ నేపద్యం, కష్టాలు, కడగళ్ల కాక అనేక ముఖ్య ఉత్తేజకరమైన ప్రజలను చైతన్యవంతుల్ని చేసిన చారిత్రాత్మక సందర్భాలను క్రోడీకరించి ఒక గ్రంధంగా రూపోందించటం గొప్ప విషయమన్నారు. గోప్ప జీవిత చరిత్రను కళ్ళకు కట్టినట్లు చిత్రీకరించడానికి అనేక వ్యయప్రసాలకు గురైనా పట్టుదలతో దాదపు దశాబ్ద కాలం పద్మారావును అనుసరించి ప్రతి సన్నివేశాన్ని రికార్డు చేసుకుని ఎంతో అశక్తిగా ,ఉత్తైజవంతంగా వ్రాయడమే కాకుండా అధిక ధనాన్ని వెచ్చించి పుస్తక రూపంలో అందించటం అభినందనీయమన్నారు. మహాకవి పద్మారావు మాట్లాడుతూ ఒక అరుదైన జీవిత చరిత్రగా నిబద్దదతో, వ్యయంతో ఉద్మమాని ్న ప్రజాచైతన్య ప్రసంగ ముఖ్య ఘట్టాలను అందించిన దళిత తల్లి, కల్పవల్లి చెల్లి అడే బుజ్జిని తీర్చిదిద్దటంలో దళిత మహాసభ అదృష్టమన్నారు. తనకు ఎంతో గర్వగానూ, అనందంగానూ ఉందన్నారు. 600 పేజిలతో ఒక దశాబ్దకాలం ఉద్యమ జీవిత ప్రస్థానాన్ని చరిత్రకు అందించిన చారిత్రక రచయిత్రి అడే బుజ్జి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వేము మాధవ్, అక్కిరాజు జాషువా, తదితరులు పాల్గొన్నారు.



అడే బుజ్జి రచించిన కత్తి పద్యారావు ప్రసంగాలు పుస్తకాన్ని అవిష్కరిస్తున్న కత్తి స్వర్ణకుమారి

## గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా డిబెట్ పోటీలు

**బాపట్లరూరల్, , నవంబర్17, ప్రభాతవార్త:** 55వ గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా బాపట్ల శాఖా గ్రంధాలయంలో విద్యార్ధీనీ, విద్యార్ధులకు డిబెట్ పోటీలను నిర్వహించినట్లు గ్రంధాయలాదికారి ఎ. శివాజి గణేష్ తెలిపారు. స్థానిక శాఖా గ్రంధాలయంలో వారోత్సవాలసందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రంధాలయాల పఠనం విద్యార్ధులు ఎంతో మెలుకల్గుతుందన్నారు. వారోత్స వాల సందర్భంగా పట్టనంలోని వివిధ పాఠశాలల విదా ్యర్ధిని విద్యార్ధులకు డిబెట్ పోటీలు నిర్వహించటం జరిగిందన్నారు. దీనికి న్యాయనిర్ణేతులుగా చీరాల వెంకటేశ్వరరెడ్డి ,ఎ. మల్లికార్జునరావు, ఎం. నరసింహారావులు వ్యవహారించారన్నారు. ఈ డిబెట్‌లో విద్యార్ధులకు గ్రందాలయాలు ఏవిధంగా ఉపయోగపడతాయి అనే విషయం పై డిబెట్ నిర్వహించటం జరిగిందన్నారు. గెలుపోందిన విద్యార్ధులకు బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్దీనీ, విద్యార్ధులు, ఉపాధ్యాయులు, గ్రంధాలయ సిబ్బ ంది తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేదల కూలీలు వలసలు వెళ్ళకుండా చూడాలి

**నిజాంపట్నం, నవంబరు 17, ప్రభాతవార్త:** నిరుపేద కూలీలు ఉపాధి కోసం వలసలు వెళ్ళకుండా ఉండేందుకు మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టారని వైకాపా నాయకుడు మోపిదేవి హరనాథ్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో నిరుపేద కూలీలకు గ్రామంలోనే పని కల్పించే లక్ష్యంతో పథకాన్ని పెట్టారన్నారు. పేదవాని ఇంటిముంగిటకు పథకాన్ని చేర్చాలన్నారు. గ్రామంలో చేయాల్సిన పనులను అధికారులకు తెలియజేసి ప్రణాళికగా అమలు చేయాలన్నారు. ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా పనులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నాగలక్ష్మీ, ఎపిఒ శివపార్వతి, జడ్పిటిసి నర్రా సుబ్బయ్య, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, అధికారులు, ఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



ఎంజిఎన్ఆర్ఇజిఎస్‌పై సమీక్ష నిర్వహిస్తున్న వైకాపా నాయకుడు మోపిదేవి హరనాథ్

## జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**రేపల్లె, నవంబరు 17, ప్రభాతవార్త :** మండలంలోని గ్రామాల్లో ఉన్న గ్రంథాలయాల్లో గురువారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోటీలను నిర్వహించారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న పర్యవేక్షకురాలు బొమ్మిడి సుధ మాట్లాడుతూ విద్యార్థులు పుస్తక పఠనం అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

## ఆధార్ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

### - మునిసిపల్ కమిషనర్ డాక్టర్ నలమలపు రాధ

**పొన్నూరు, నవంబర్ 17, ప్రభాతవార్త:** ప్రజల సౌకర్యార్థం పట్టణంలోని అన్ని సచివాలయాల్లో ఆధార్ సెంటర్‌లను ఏర్పాటు చేసినట్లు మునిసిపల్ కమిషనర్ డాక్టర్ నలమలపు రాధ చెప్పారు. స్థానిక కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో ఆమె వివరాలను వెల్లడించారు. ఆధార్ కార్డుకు సంబంధించిన సవరణలు, కొత్తగా ఆధార్ తీసుకొనేందుకు, మరేవిధమైన ఆధార్ సేవలను వినియోగించుకోవాలని కోరారు. 2010సంవత్సరం నుండి 2016 సంవత్సరముల మధ్యలో ఆధార్ కార్డులు తీసుకొనినవారు తప్పని సరిగా మీ యొక్క ఆధార్ కార్డును రెన్యూవల్ చేయించుకోవాలని కోరారు. ఆధార్ నమోదు, సవరణల కోసం పి. కళ్యాణవర్మ సెల్:9100977400, డి. కిరణ్ సెల్ నెం:8341311282 సంప్రదించాలని కోరారు. సచివాలయం 1,2,17పరిధిలోని వారికి ఈ నెల18,19తేదీలలో సెట్టికోటయ్య మెమోరియల్ ఎలిమెంటరీ పాఠశాలలో ఆదార్ సేవలు పొందవచ్చన్నారు. 3,4సచివాలయాల పరిధిలోని వారు ఈ నెల 23వ తేదీన జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఆధార్ సేవలను పొందవచ్చన్నారు. 12వ సచివాలయం పరిధిలోని వారు ఈ నెల 24 తేదీన మునిసిపల్ ఎలిమెంటరీ స్కూల్(స్పెషల్) ఆధార్ సేవలు పొందవచ్చన్నారు. 15,16సచివాలయ పరిధిలోని వారు ఈ నెల 25వ తేదీన ప్రభుత్వ ప్రైమరీ పాఠశాల, 27వ వార్డులో సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. 5వ సచవాలయం క్యాబిన్‌పేట పరిధిలోని వారు ఈ నెల 18వ తేదీన డీవీసి కాలనీలోని ఎలిమెంటరీ పాఠశాలలో సేవలను పొందవచ్చన్నారు. 6వ సచివాలయం ఈ నెల 19వ తేదీన రైలుపేటలోని ఎలిమెంటరీ పాఠశాలలో సేవలు పొందవచ్చన్నారు. 7,8సచివాలయాల పరిధిలోని వారు ఈ నెల23వ తేదీన 5,16వార్డుల్లోని పాఠశాలల్లో సేవలను వినియోగించుకోవాలన్నారు. 9,10సచివాలయా పరిధిలోని వారు ఈ నెల 24వ తేదీ మునిసిపల్ ఎలిమెంటరీ, హైస్కూల్‌లలో సేవలను పొందవచ్చన్నారు. 11,13,14సచివాలయాల పరిధిలోని వారు ఈ నెల 25వ తేదీన ఎస్సార్సీ ఎయిడెడ్ పాఠశాల, ఎంపిపిఎస్ ఓల్డ్ పొన్నూరు, గాజులపాలెం, పాఠశాలల్లో సేవలను పొందవచ్చన్నారు. ఈ అవకాశాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ రాధ కోరారు.



వివరాలను వెల్లడిస్తున్న మునిసిపల్ కమిషనర్ డాక్టర్ నలమలపు రాధ

## ప్రతి విద్యార్థికి చదవడం-వ్రాయడం నేర్పాలి

**పొన్నూరు, నవంబర్ 17, ప్రభాతవార్త:** ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని, ప్రతి విద్యార్థికి చదవడం, వ్రాయడం నేర్పించాలని మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్ ఆదేశించారు. మండల పరిధిలోని వడ్డిముక్కల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆయన బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల అంతా కలియ తిరిగారు. పరిసరాలు పరిశు భ్రంగా ఉండే విధంగా శ్రద్ధ పెట్టాలన్నారు. విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. జగనన్న విద్యా కానుకల కిట్లకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకొన్నారు. విద్యార్థుల ప్రగతికి సంబంధించిన కార్డులను ఆయన పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న మెనూ ప్రకారం ఆహార పదార్థాలు విద్యార్థులకు అందుతున్నాయా?లేదా? అనే విషయాలపై ఆరా తీశారు. ఉపాధ్యాయులు ఎంఈఓకు పాఠశాలకు సంబంధించిన వివరాలను అందజేశారు.



విద్యార్థుల ప్రగతిని పరిశీలిస్తున్న మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్

## భావితరాలకు స్ఫూర్తిదాయకం కత్తి పద్మారావు ప్రసంగాలు

**పొన్నూరు, నవంబర్ 17, ప్రభాతవార్త:** దళిత మహాసభ వ్యవస్థాపకులు, అంబేద్కరిస్టు, మహాకవి డాక్టర్ కత్తి పద్మారావు తాడిత, పీడిత ప్రజల అభ్యున్నతి కోసం ఉద్యమిస్తున్న తీరు నచ్చి ఆయన ప్రసంగాలను పుస్తకరూపంలో తీసుకు రావాలనే ఉద్దేశంతో డాక్టర్ కత్తి పద్మారావు ప్రసంగాలు అనే పేరుతో పుస్తకాన్ని తీసుకురావడం జరిగిందని పద్మారావు అనునాయురాలు, దళిత రచయిత అడే బుజ్జి అన్నారు. పట్టణంలోని లుంబినీవనంలో డాక్టర్ కత్తి పద్మారావు ప్రసంగాలు పుస్తకావిష్కరణ సభ జరిగింది. అంబేద్కర్ రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్ కత్తి స్వర్ణకుమారి ఆవిష్కరించారు. పుస్తక రచయిత బుజ్జిని ఘనంగా సత్కరించారు. స్వర్ణకుమారి మాట్లాడుతూ 2012 నుండి పద్మారావు జీవితంలోని ముఖ్య ఘట్టాలను, ఉద్యమ ప్రస్థానాన్ని, అనేక సమావేశాల్లో ప్రసంగ పాఠాలను దృశ్యకావ్యంగా మలచినతీరు అత్యద్భుతమన్నారు. కారంచేడు, చుండూరు ఉద్యమాల సమయంలో ఇలా అప్పటి సన్నివేశాల్ని రికార్డు చేసినవాళ్ళు లేరని అడే బుజ్జిని కొనియాడారు. గద్దం విజయారావు మాట్లాడుతూ దశాబ్దకాలంపాటు డాక్టర్ కత్తి పద్మారావును అనుసరించి ప్రతి సన్నివేశాన్ని రికార్డు చేసుకొని ఎంతో ఆసక్తిగా, ఉత్తేజవంతంగా చదివించ గలిగేలా చేయి తిరిగిన రచయిత్రిలా వ్రాయడమే కాకుండా అధిక ధనాన్ని వెచ్చించి పుస్తకరూపంలో అందించడం ఇదొక అరుదైన చరిత్రగా అభివర్ణించారు. డాక్టర్ కత్తి పద్మారావు స్పందిస్తూ రచయిత అడే బుజ్జి తన గురించి అరుదైన జీవిత చరిత్రగా అత్యంత కమిట్‌మెంట్‌తో, ప్రేమతో, శ్రమతో, వ్యవయంతో ఉద్యమాన్ని, ప్రజా చైతన్య ప్రసంగ ముఖ్య ఘట్టాలను అందించినందుకు తనకెంతో గర్వకారణంగా ఉందన్నారు. మరింత నిబద్ధతతో మరిన్ని రచనలను అందించే కృషిని కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ పుస్తకం భావి తరాలకు, ఎందరో రచయితలు, కార్యకర్తలకు స్ఫూర్తివంతముగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వేము మాధవ్, అక్కిదాసు జాషువా, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం తీసుకొన్న సొమ్ము తక్షణమే ఇవ్వాలి

### - ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షుడు ఆరేటి రామారావు

**పొన్నూరు, నవంబర్ 17, ప్రభాతవార్త:** భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు నుండి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్న రూ. 12వందల కోట్లను తక్షణకే కార్మికుల సంక్షేమం కోసం తిరిగి ఇవ్వాలని ఎఐటియుసి నియోజకవర్గ అధ్యక్షుడు ఆరేటి రామారావు డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జాతీయ మహాసభలో ఈ నెల26వ తేదీ నుండి 28వ తేదీ వరకు రాజమండ్రిలో జరుగుతాయని చెప్పారు. ఈ మహాసభలకు కార్మికులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి వైకాపా ప్రభుత్వం చేసిందేమీలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తీసుకొన్న నిధులను వెనక్కి ఇచ్చి కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. సమావేశంలో కార్మిక సంఘాల నాయకులు ఏడుకొండలు, వై. పెద్దిరాజు, శివాజి, మద్ది రమేష్, టి. మేసెక్ తదితరులు పాల్గొన్నారు.



## మండలంలో అధికారులు విస్తృత తనిఖీలు

**నిజాంపట్నం, నవంబరు 17, ప్రభాతవార్త:** ఉద్యోగులు విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని మత్స్యశాఖ జెడి పి సురేష్ అన్నారు. గురువారం మండలంలోని ముత్తుపల్లి అంగన్‌వాడీ కేంద్రాన్ని , సచివాలయం, పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందికి పలు సూచనలు చేశారు. దిండిపంచాయితీలోని పాఠశాలలను, సచివాలయాన్ని, అంగన్‌వాడీ కేంద్రాన్ని తహాశీల్దార్ ఎం శిరీషలు తనిఖీ చేశారు. ఆముదాలపల్లిలోని సచివాలయాన్ని, అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎంపిడిఓ నాగలక్ష్మి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు అర్థమయ్యేలా ఉపాధ్యాయులు బోధించాలని కోరారు. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే బాలింతలకు, చిన్నారులకు, గర్భిణీలకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలన్నారు. సచివాలయాలకు వచ్చే అర్జీదారులనుంచి అర్జీలు స్వీకరించి రికార్డులలో నమోదు చేయాలన్నారు. రికార్డులు ఎప్పటికప్పుడు సక్రమంగా ఉంచాలన్నారు. అవకతవకలు జరిగితే కఠిన చర్యలు ఉంటాయన్నారు.

## బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరం

**పొన్నూరు, నవంబర్ 17, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ బాల్య వివాహాలపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని ఎంపిటిసి నెప్పలి సౌజన్య సూచించారు. కాకుమాను మండల పరిధిలోని కొండపాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికలకు రక్షణ-సంరక్షణపై అవగాహన జరిగింది. ఈ సందర్భంగా సౌజన్య మాట్లాడుతూ విద్యార్థినులు చక్కగా విద్యనభ్యసించి ఉన్నతులుగా ఎదిగేందుకు ఆలోచన చేయాలన్నారు. బాల్యంలో వివాహాలు చేసుకోవడం ద్వారా అనేక ఇబ్బందులు, నష్టాలు ఉన్నట్లు సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా బాల్య వివాహాలను నియంత్రించే దిశగా అడుగులు వేయాలన్నారు. సర్పంచి యర్రాకుల కామేశ్వరి మాట్లాడుతూ మహిళాభివృద్ధికి ప్రతి ఒక్కరూ విద్యనభ్యసించాలన్నారు. విద్య ద్వారానే అభివృద్ధి జరుగుతుందన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. ప్రతి ఆడపిల్ల చదువుకున్నప్పుడే జీవితాన్ని సుఖమయంగా గడిపేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసు, ఎఎన్ఎం, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.



బాల్య వివాహాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## అక్రమ మద్యం విక్రయాలు జరిపితే చర్యలు తప్పవు

**పొన్నూరు, నవంబర్ 17, ప్రభాతవార్త:** ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ మద్యం విక్రయాలు జరిపినా, మద్యం కలిగి ఉన్నా శిక్షార్హులు అవుతారని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ స్టేషన్ ఎస్సై పాలపర్తి గీతిక హెచ్చరించారు. మండల పరిధిలోని ములుకుదురు గ్రామానికి చెందిన కె. రఘు అనే వ్యక్తి అక్రమంగా మద్యం విక్రయాలు జరుపుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు ఆకస్మికంగా తనిఖీ చేశామన్నారు. తనికీలలో రఘు మద్యం బాటిళ్ళు కలిగిఉన్నట్లు స్పష్టం అవడంతో అతన్ని అదుపులోకి తీసుకొన్నామన్నారు. అతని వద్ద ఉన్న మద్యం బాటిళ్ళను కూడా స్వాధీనం చేసుకొన్నామన్నారు .కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గీతిక చెప్పారు.



## జగనన్న ఇంటి నిర్మాణాలను వేగవంతం చేయాలి

**పొన్నూరు, నవంబర్ 17, ప్రభాతవార్త:** జగనన్న ఇంటి నిర్మాణాలను వేగవంతం చేసే విధంగా పంచాయితీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు శ్రద్ధ పెట్టాలని ఎంపిడిఓ భవనం మారుతీ శేషమాంబ ఆదేశించారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో జరిగిన అధికారుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రతి సచివాలయం పరిధిలో జరుగుతున్న ఇంటినిర్మాణా లను అడిగి తెలుసుకొన్నారు. లక్ష్యాన్ని చేరుకోవడం లో అశ్రద్ధ ఉండకూడదన్నారు. కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగితే ఇంటి నిర్మాణాలను వేగవంతం చేయవచ్చన్నారు. నిర్లక్ష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో గృహనిర్మాణశాఖ ఎఈ రాజశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపిడిఓ భవనం మారుతీ శేషమాంబ

## డాక్టర్ నిష్ఠలకు కవికుల గురువు కాళిదాసు పురస్కారం

**పొన్నూరు, నవంబర్ 17, ప్రభాతవార్త:** శ్రీ భావనారాయణస్వామి సంస్కృత కళాశాల విశ్రాంత అధ్యాపకులు డాక్టర్ నిష్ఠల సుబ్రహ్మణ్య శాస్త్రి కవికుల గురువు కాళిదాసు పురస్కారం-2022కు ఎంపికయ్యారు. తెలుగు మరియు సంస్కృత అకాడమి-తిరుపతి, ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఈ పురస్కారాన్ని ఈ నెల 18వ తేదీన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జరిగే కార్యక్రమంలో అందుకోనున్నారు. కవికుల గురువు కాళిదాసు పురస్కారానికి డాక్టర్ నిష్ఠల సుబ్రహ్మణ్య శాస్త్రి ఎంపికైన సందర్భంగా సంస్కృత కళాశాల పూర్వవిద్యార్థులు, పలువురు సాహిత్య ప్రియులు, ఆధ్యాత్మిక వాదులు అభినందనలు తెలుపుతున్నారు. బ్రాహ్మణ మహాసభ అధ్యక్షుడు పివిఎస్ఎస్‌వి ప్రసాద్, డిబిజి తిలక్, సంస్కృత కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ వేదాల వెంకట సీతారామాచార్యులు, డాక్టర్ నారపరాజు శ్రీవల్లి, పూర్వ విద్యార్థులు సూరా రామారావు, అనుమాల పేరిరెడ్డి, మాజేటి జగన్నాథరావు, కర్పూరపు వెంకట కోటేశ్వరరావు, తాటికొండ రాంబాబు, రొంపిచర్ల రామకృష్ణ, దీవి సత్యనారాయణ, శివరామయ్య, గోపాలనాయుడు, అప్పల రాంబాబు, నారాయణం రాంబాబు, గూడూరు భానుప్రకాష్, కొండవీటి సతీష్‌బాబు, నర్రా హరిబాబు, ఎం. వెంకటేశ్వరరావు, చింతలపాటి దుర్గాప్రసాద్, జగన్నాథనాయుడు, కె. పద్మ, కృష్ణకిషోర్, హరిహరపంత్, ఖాశింఖాన్, టి. ఆదిశేషమ్మ, గవిని వెంకటేశ్వరయాదవ్, శివజ్యోతి, కృష్ణ, పురుషోత్తమ్‌రాజ్, అల్లూరయ్య తదితరులు అభినందనలు తెలిపారు.

## రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్‌కి సోలార్ ఎలక్ట్రికల్ సిస్టం విరాళం

**రేపల్లె, నవంబరు 17, ప్రభాతవార్త:** స్థానిక ప్రభుత్వ వైద్యశాలలోని రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్‌కు రూ. 8లక్షల విలువైన సోలార్ ఎలక్ట్రికల్ సిస్టంను దాత యార్లగడ్డ దశరథరామారావు విరాళంగా ప్రకటించారని రేపల్లె రెడ్ క్రాస్ సొసైటీ ఛైర్మన్ డాక్టర్ వసంతం వీరరాఘవయ్య తెలిపారు. త్వరలో సిస్టం ఏర్పాటు చేస్తామన్నారు. దశరథరామారావును రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు, ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్, మాజీ ఎమ్మెల్యే దేవినేని మల్లికార్జునరావులు అభినందించారు.



## విధి నిర్వహణను చిత్తశుద్దితో పనిచేయాలి

**చెరుకుపల్లి, నవంబరు 17, ప్రభాతవార్త:** ఉద్యోగులు విధి నిర్వహణను చిత్తశుద్దితో పని చేయాలని తహాశీల్ధార్ ప్రశాంతి అన్నారు. గురువారం మండలంలోని తుమ్మలపాలెం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలకు, బాలింతలకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని మెనూ ప్రకారం అందించాలన్నారు. సచివాలయా లకు వచ్చే ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి రికార్డులలో నమోదు చేసి వాటిని పరిష్కరించాలన్నారు. అనంతరం సచివాలయ రికార్డులనుతనిఖీ చేసి పలు సూచనలు చేశారు.



## విద్యార్థులకు జనరల్ క్విజ్ పోటీలు

**కొల్లూరు, నవంబరు 17, ప్రభాతవార్త:** జాతీయ గ్రంథాలయ 55వ వారోత్సవాలసందర్భంగా విద్యార్థులకు జనరల్ క్విజ్ పోటీలను నిర్వహించామని గ్రంథాలయ అధికారి వై రాంబాబు తెలిపారు. గురువారం స్థానిక గ్రంథాలయంలో విద్యార్థులకు సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్ విభాగాల లో పోటీలను నిర్వహించా మన్నారు. పర్యవేక్షకులుగా జడ్‌పి బాలికల ఉన్నతపాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు ఎంఆర్‌బేగం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బిఎఫ్ఎస్ హెచ్‌ఎం టి విజయకుమారిలు ఉన్నారు.



## తురుమెళ్ళ కట్టమ్మతల్లి గుడికి మైకు అందజేత

**అమృతలూరు, నవంబరు 17, ప్రభాతవార్త:** మండలంలోని తురుమెళ్ళ శ్రీ కట్లమ్మ తల్లి గుడికి దాత మైకును బహుకరించారు. గురువారం శ్రీ తురుమెళ్ళ తల్లి గుడి ఆవరణలో మాజీ ఎంపిపి మైనేని రత్నప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అమృతలూరుకు చెందిన పచ్చ ధనుంజయరావు జ్ఞాపకార్థం భార్య కస్తూరి రూ. 20వేల విలువు చేసే మైకును గుడి నిర్వాహకులు పర్వతనేని భానుప్రసాద్, వీరమాచనేని సంగమేశ్వరరావులకు అందజేశారు. కార్యక్రమంలో ఆళ్ళ శ్రీనివాసరావు, ఆళ్ళ రాఘవేంద్రరావు, ఆళ్ళ అంకమ్మరావు, కొసరాజు వెంకటేశ్వరరావు(పెద్దబ్బాయి), ఆళ్ళ వెంకటేశ్వరరావు, జూటూరు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



# జగన్ సంక్షేమ పథకాలు పేదలపాలిట వరం

## : మంత్రి రజనీ

**నాదెండ్ల,నవంబర్17,ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేదలపాలిట వరాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని అన్నారు. మండలంలోని తూబాడు, రాజుపాలెం గ్రామాలలో బుధవారం రాత్రి జరిగిన గడప గడప కార్యక్రమంలో మంత్రి విడదల రజిని పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని పార్టీనాయకులు, మహిళలు, యువకులు మం త్రికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి మూడున్నర సంవత్సరాల జగనన్న పాలనలో పేద ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. అదేవిధంగా ప్రతి ఇంటికి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల లబ్దిని తెలియచేసే బుక్‌లెట్‌ను అందచేశారు. రానున్న కాలంలో జగనన్నకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రితోపాటు యంపిపి తలతోటిరాణి, జడ్‌పిటిసి కాట్రగడ్డ మస్తాన్‌రావు, మండల వైసిపి నాయకులు పాల్గొన్నారు.



తూబాడులో గడప గడప.. కార్యక్రమంలో వృద్ధుడికి బుక్‌లెట్ అందిస్తున్న మంత్రి విడదల రజిని

# 8వ వార్డులో 'గడప గడపకు మన ప్రభుత్వం'లో మంత్రి రజనీ

**చిలకలూరిపేట,నవంబర్17,ప్రభాతవార్త:** పట్టణంలోని 8వ వార్డులో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదలరజిని పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డు పరిధిలోని పార్టీ నాయకులు, మహిళలు మంత్రికి ఘనస్వాగతం పలికారు. వార్డులోని పార్టీ కార్యాలయంలో డాక్టర్ వైయస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి మంత్రి వివరించారు. అదేవిధంగా మూడున్నర సంవత్సరాల కాలంలో సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్ది ముద్రించిన బుక్‌లెట్స్‌ను ఆయ ఇంటి యజమానులకు మంత్రి అందచేశారు. జగనన్నకు అండగా నిలవాలని మంత్రి ఈ సందర్భంగా వారిని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, వార్డు వైసిపి నాయకులు తాళ్ల అంజిరెడ్డి, తులాబందుల సుధా కర్, తులాబందుల మణిదీప్, తియ్యగూర అంజిరెడ్డి, కొండవీటి ఆంజనేయులు, పట్టణ పార్టీ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్ తదితరులు పాల్గొన్నారు.



పట్టణంలో 8వ వార్డులో వృద్ధ దంపతులకు బుక్‌లెట్ అందిస్తున్న మంత్రి విడదల రజిని

# వైకాపా నేత జ్ఞానయ్య మృతి: మంత్రి రజనీ సంతాపం

**చిలకలూరిపేట,నవంబర్17,ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన వైయస్ఆర్‌సిపి సీనియర్ నాయకుడు మాదాసు జ్ఞానయ్య గురువారం మృతిచెందారు. కాగా ఆయన భౌతికకాయాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢసానుభూతిని తెలియచేశారు. అదేవిధంగా మున్సిపల్ ఛైర మ్‌న్ షేక్ రఫాని జ్ఞానయ్య భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు.



# అనుమానాస్పద స్థితిలో బిడ్డతో తల్లి మృతి

**నాదెండ్ల,నవంబర్17,ప్రభాతవార్త:** మండలంలోని గొరిజవోలు రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద గురువారం అనుమానస్పద స్థితిలో తల్లి, బిడ్డల భౌతికకాయాలు పడి ఉన్నాయి. ఈ సంఘటను గురించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అనంతపురం జిల్లా పామిడి గ్రామానికి చెందిన మాలపాటి స్వరూప(27), ఆమె కూతురు మాలపాటి నయనిక (18 నెలలు) చెందిన వీరు ఇంటిదగ్గర జరిగిన గొడవతో విజయవాడలోని కనకదుర్గ ఆలయానికి దర్శనానికి వెళ్లారు. తిరిగి వస్తూ మండలంలోని గొరిజవోలు సమీపంలో రైల్వే బ్రిడ్జి వద్ద రైలులోనుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నట్లుగా భావిస్తున్నారు. తల్లి, బిడ్డ భౌతిక కాయాలను నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి రైల్వే పోలీసులు తరలించారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.





అనుమానస్పద స్థితిలో మరణించిన మాలపాటి స్వరూప (27) ,మరణించిన మాలపాటి నయని (18 నెలలు)

# ఉపాధ్యాయుల బదిలీల షెడ్యూల్‌ను వెంటనే ప్రకటించాలి : ఎస్టీయు

**చిలకలూరిపేట,నవంబర్17,ప్రభాతవార్త:** ఉపాధ్యాయుల బదిలీల షెడ్యూలను వెంటనే ప్రకటించాలని రాష్ట్ర ఎస్‌టియు డైరి కమిటి కన్వీనర్ కె కోటేశ్వరరావు అన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పట్ల ఎస్‌టియు నిరంతరం కృషిచేస్తుందన్నారు. ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న డిఎ బకాయిలు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి పి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత 6నెలలుగా మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న డిడిఓ అధికారాలు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. మూడున్నర సంవత్సరాల కాలంలో ప్రభుత్వం ఒక్క డియస్‌సి కూడా నిర్వహించలేదని, ఈ కారణంగా ఉపాధ్యాయుల పోస్టుల ఖాళీలు ఉన్నాయని, వాటిని భర్తీ చేయకపోవటంతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో ఎస్‌టియు నాయకులు పఠాన్ అజ్మీర్ ఆలిఖాన్, మస్తాన్‌వలి, కోటేశ్వరరావు, చావలి మల్లేశ్వరరావు మండల నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్‌టియు నాయకుడు కె కోటేశ్వరరావు

# విద్యార్థులకు క్విజ్ పోటీలు

**యడ్లపాడు, నవంబర్ 17, ప్రభాతవార్త :** యడ్లపాడు గ్రామంలోని శాఖాగ్రంథాలయంలో గురువారం గ్రామంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించటం జరిగిందని గ్రంధాలయాధికారి సిహెచ్ అంజమ్మ తెలిపారు. గ్రంథాలయ 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా జనరల్ నాలెడ్జ, సైన్స్, జనరల్ తెలుగు కరెంట్ ఎఫైర్స్ మరియు వివిధ అంశాల పై క్విజ్ పోటీలు నిర్వహించటం జరిగిందన్నారు. ఉపాధ్యాయుడు దేసు సురేష్ పర్యవేక్షణలో మరియు యూత్ లీడర్ వంశీ అధ్వర్యంలో పోటీలు ఏర్పాటుచేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎ సంజీవరావు, కె నాగమణి, ఝాన్సీ, గ్రామ పెద్దలు గంగయ్య చౌదరి, ఎమ్ రామారావు, ఎన్ మల్లిఖార్జునరావు, జి శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# ఇళ్ళ స్థలాల కొరకు 130 ఎకరాలు కొనుగోలు

**నరసరావుపేట, నవంబర్ 17 ప్రభాతవార్త :** నరసరావుపేట పట్టణంలో పేద ప్రజలకు ఇళ్ళ స్థలాలను కేటాయించేందుకు ప్రభుత్వం అత్యధిక వ్యయంతో కూడిన 130 ఎకరాలను కొనుగోలు చేయడం జరిగిందని ఎమ్మెల్యే డాక్టర్‌గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. స్థానిక 3వ వార్డులో ఎమ్మెల్యే గోపిరెడ్డి, డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి, డాక్టర్ మేకల చంద్రకిరణ్‌రెడ్డి, డాక్టర్ రాజనందారెడ్డి, కృష్ణబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ భవానీ, షేక్ కార్పొరేషన్ ఛైర్మన్ ఖాజావలి తదితరులతో కలిసి పర్యటించారు. ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వం తరపున వారికి అందుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేశారు. అదే విధంగా వార్డులో 177 మంది ఇళ్ళ పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. నాడు - నేడు పథకంలో రూ.6 కోట్ల 75 లక్షలను ఇంటింటికి వివిధ పథకాల ద్వారా అందించామన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సిఎం జగన్ 33 లక్షల మందికి రికార్డు స్థాయిలో ఇళ్ళ పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. 3వ వార్డులో అర్హులైనవారికి ఏవైనా పథకాలు అందకుంటే వారికి వాటిని అందించేందుకు అధికారులతో కలిసి కృషి చేస్తామని తెలియజేశారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గోపిరెడ్డి, డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి, మేకల చంద్రకిరణ్‌రెడ్డి, వైకాపా నాయకులు

# పల్నాడు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయానికి భూమిపూజ

**నరసరావుపేట, నవంబర్ 17 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయానికి భూమిపూజ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. స్థానిక లింగంగుంట్ల ఎన్‌ఎస్‌పి కార్యాలయం వద్ద ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో మంత్రి విడుదల రజనీతో పాటు ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యేలు డాక్టర్ గోపిరెడ్డి, కాసు మహేష్‌రెడ్డి, పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వినుకొండ నియోజకవర్గ పరిశీలకులు డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి, పార్టీ నాయకులు మిట్టపల్లి రమేష్, పిల్లి ఓబుల్‌రెడ్డి, పొన్నపాటి విజయ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్నాడు జిల్లా కేంద్రంలో శాశ్వత కార్యాలయ భవనం ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. స్థానికంగా పార్టీ కార్యక్రమాలతో పాటు జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో పార్టీ కార్యక్రమాలను నిర్వహించేందుకు కార్యాలయం ఏర్పాటు అవసరమన్నారు. పార్టీ రాష్ట్రవ్యాప్త పిలుపు కార్యక్రమాలతో పాటు పల్నాడు జిల్లాలోని నియోజకవర్గాలలో పార్టీ శ్రేణులకు కార్యాలయం ఉపయోగపడుతుందన్నారు. అదే విధంగా పార్టీ కార్యాలయంలో జిల్లా నాయకత్వం అందుబాటులో ఉంటుందని తెలిపారు. సాధ్యమైనంత త్వరగా కార్యాలయాన్ని నిర్మాణం చేసి అందుబాటులోకి తీసుకువస్తామని మంత్రి రజనీ, ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కాసు మహేష్‌రెడ్డిలు తెలియజేశారు.



పల్నాడు జిల్లా వైఎస్సా ర్ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయానికి భూమిపూజ చేస్తున్న కార్యక్రమంలో మంత్రి రజని, ఎమ్మెల్యేలు గోపిరెడ్డి, పిన్నెల్లి, కాసు మహేష్‌రెడ్డి, ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు, డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి

# వైకాపా పాలనలో ఏ వర్గం సంతోషంగా లేదు

**నరసరావుపేట, నవంబర్ 17 ప్రభాతవార్త :** వైకాపా పాలనలో ఏ వర్గం సంతోషంగా లేదని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు, టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. గురువారం జరిగిన విలేకర్ల సమావేశంలో వారితో పాటు నాయకులు గొట్టిపాటి జనార్ధన్‌బాబు, హనుమంతరావు, షరీఫ్, జగ్గారావు తదితరులు పాల్గొన్నారు. జి.వి.ఆంజనేయులు, డాక్టర్ అరవింద్‌బాబులు మాట్లాడుతూ పాలన అస్తవ్యస్థంగా ఉందన్నారు. అవినీతి, దోపిడి పరాకాష్టగా ఉందన్నారు. సంక్షేమ పథకాలను రద్దు చేశారని తెలిపారు. అదే విధంగా జర్నలిస్టులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వారికి అక్రిడేషన్లు, హెల్త్ కార్డులు లేవన్నారు. కోవిడ్ సమయంలో మృతిచెందిన జర్నలిస్టు కుటుంబాలకు ఎటువంటి ఆర్థిక సహాయం అందలేదన్నారు. ప్రైవేట్ స్కూల్స్‌లో 50 శాతం రాయితీని జర్నలిస్టులకు ఇవ్వడం లేదన్నారు. అసెంబ్లీలో మీడియా పాయింట్ కూడా పెట్టలేదన్నారు. జర్నలిస్టులకు ఉన్న స్వేచ్ఛను హరిస్తున్నారని తెలిపారు. రాబోయే ప్రభుత్వం తెలుగుదేశం పార్టీదని, అక్రిడేషన్లు, హెల్త్‌కార్డులు, ఇన్సూరెన్స్‌లు జర్నలిస్టులకు కల్పిస్తామని జి.వి.ఆంజనేయులు, డాక్టర్ అరవింద్‌బాబులు తెలిపారు.



మాట్లాడుతున్న జి.వి.ఆంజనేయులు, డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు

# లింగంగుంట్ల పిఏసిఎస్ నందు 69వ సహకార వారోత్సవాలు

**నరసరావుపేట, నవంబర్ 17 ప్రభాతవార్త :** లింగంగుంట్ల పిఏసిఎస్ నందు 69వ సహకార వారోత్సవాలను గురువారం ఉప్పలపాడు గ్రామంలో నిర్వహించారు. సహకార పతాకాన్ని ఛైర్మన్ పొలకమ్మ వెంకటరెడ్డి ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా ఆడిట్ అధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు. నాన్ క్రెడిట్ బిజినెస్ కూడా చేయాలన్నారు. సహకార ఉద్యమం గురించి తెలియజేశారు. సొసైటీ పూర్తి వివరాలను సిఈఓ యర్రంరెడ్డి కృష్ణారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో చిన్నరామిరెడ్డి, డైరెక్టర్లు మోహన్‌బాబు, మొరా సాంబిరెడ్డి, పొలిమేర వెంకటరెడ్డి, సాంబశివారెడ్డి, నంద్యాల వీరారెడ్డి, జాని, రమేష్, రామాంజనేయులు, ఉషారాణి, మాధవి తదితరులు పాల్గొన్నారు.



# సూపర్‌స్టార్ కృష్ణకు నివాళి

**నరసరావుపేట, నవంబర్ 17 ప్రభాతవార్త :** పద్మభూషణ్, సూపర్‌స్టార్ హీరో కృష్ణకు గురువారం టౌన్‌వైడ్ కృష్ణ - మహేష్‌బాబు యువశక్తి నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ఎం.డి.ఫారుక్‌బాబు అధ్యక్షత వహించారు. కృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిత్రపరిశ్రమ మహానటుడిని కోల్పోయిందన్నారు. చిత్ర పరిశ్రమలో అనేక ప్రయోగాలను ధైర్యంగా చేశారని గుర్తు చేశారు. ఎంతో మందికి ఉపాధి కల్పించిన మహోన్నవ వ్యక్తి కృష్ణ అని పేర్కొన్నారు. తనను విమర్శించే వారి నుండి సైతం ప్రశంసలు అందుకున్న ఏకైక హీరో కృష్ణ అని తెలిపారు. ఆయన మృతిపట్ల సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షేక్.ఖాదర్‌బాషా, షేక్.నబిబాజీ, రాజా, పి.వెంకట్రావు, షంషేర్ ఆలీ, రమేష్, ఎం.కోటేశ్వరరావు, కుక్కల పౌలు, పి.రాములు, సాయికృష్ణశ్రీను, పాలపాడు దావీదు, సి.హెచ్.కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



# వైకాపా పాలనలో అర్హులైన వారందరికీ పథకాలు

## ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

**బొల్లాపల్లి,నవంబర్17,ప్రభాతవార్త:** అర్హతే ప్రామాణికంగా వైకాపా ప్రభుత్వం అందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజల అభిమానాన్ని పొందుతుందని దీన్ని ఓర్వలేక టీడీపీ తప్పుడు ప్రచారం చేస్తుందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండలంలోని పలుకూరు తండా, సోమ్లాతండా, ఘాటితండా గ్రామాల్లో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం గురువారం జరిగింది. ఎమ్మెల్యే బొల్లా ఆయా గ్రామాల్లోని ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రజలను పలకరించారు. సమస్యలు తెలుసుకునేందుకే గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేస్తున్నామని చెప్పారు. అర్హులైన ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిపి బతి_త గురవయ్య, జెడ్పిటిసి భీమిలి కృష్ణనాయక్, మండల వైకాపా కన్వీనర్ రాజయ్య, గుంటూరు జిల్లా సొసైటీ డైరెక్టర్ గోవింద్‌నాయక్, సీనియర్ నాయకులు కోటేశ్వరరావు, గ్రామ సర్పంచ్,ఎంపిటిసి తదితరులు పాల్గొన్నారు.



# జగనన్న కాలనీలు పరిశీలించిన డిఎల్‌డివో వెంకటరెడ్డి

**నూజెండ్ల,నవంబర్17,ప్రభాతవార్త:** మండలంలోని తిమ్మాపురం గ్రామ పంచాయితీ పరిధిలోని రాగల సాయి నగర్ గ్రామంలో నిర్మిస్తున్న జగనన్న కాలనీలను డిఎల్‌డివో వెంకటరెడ్డి గురవారం సందర్శించారు. ఈ మేరకు జరుగుతున్న పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే రవ్వారం గ్రామంలోని గ్రామ సచివాలయాన్ని సందర్శించి సమావేశం నిర్వహించారు. సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వ సేవలు త్వరితగతిన అందే విధంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు మహేంద్ర, రబ్బాని తదితరులు పాల్గొన్నారు.



# క్విజ్ పోటీల్లో వేల్పూరు హై స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**శావల్యాపురం,నవంబర్17,ప్రభాతవార్త:** ఏపీ శాస్త్ర సాంకేతక మండలి, భారతీయ విజ్ఞాన మండలి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఆన్‌లైన్ కౌశల్ క్విజ్ 2022 పోటీల్లో వేల్పూరు జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు విజేతలుగా నిలిచారు. ఈ నెల 26వ తేదిన జరగనున్న జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని హెచ్‌ఎం శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు విద్యార్థులను విద్యా కమిటీ ఛైర్మన్ పి. శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు అభినందించారు.



# పంట కోత ప్రయోగం వల్ల బహుళ ప్రయోజనాలు

**ఈపూరు,నవంబర్17,ప్రభాతవార్త:** మండలంలోని అగ్ని గుండాల గ్రామంలో పత్తి పంటల్లో పంట కోత ప్రయోగాన్ని మండల వ్యవసాయాధికారులు గురువారం పరిశీలించారు. ఏవోఆర్ రామారావు మాట్లాడుతూ గ్రామానికి చెందిన రైతు లక్ష్మయ్య పొలంలో వ్యవసాయాధికారులు ఒక ఎకరంలో 10 మీటర్లు పొడవు, 10 మీటర్లు వెడల్పు దూరంలో పంట కోత ప్రయోగం నిర్వహించి పత్తి తూకం వేయగా కిలో 650 గ్రా॥ దిగుబడి వచ్చిందన్నారు. ఎకరా విస్తీర్ణంలో పంటసాగు చేస్తే సుమారు రెండు క్వింటాళ్ళ 55 కేజీలు దిగుబడి వస్తుందని చెప్పారు. ఎగుమతులు, దిగుమతులు తెలుసుకోవడం, పంట ఇన్సూరెన్స్ పొందడం వంటి అనేక ప్రయోజనాలు ఉంటాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఎస్‌వో నాగ శ్రీనివాసరావు, వీహెచ్‌ఏ నాగరాజు, రైతులు పాల్గొన్నారు.



# గ్రంథాలయ ప్రాముఖ్యతపై వ్యాసరచన పోటీలు

**ఈపూరు,నవంబర్17,ప్రభాతవార్త:** గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మండలంలోని ముప్పాళ్ళ గ్రామంలోని గ్రంధాలయం నందు గ్రంధాలయాల ప్రాముఖ్యతపై వ్యాసరచన పోటీలు గురువారం నిర్వహించారు. గ్రంధాలయ అధికారిణి ఎస్ నాగలక్ష్మి, జిల్లా పరిషత్ హై స్కూల్ తెలుగు ఉపాధ్యాయురాలు సుబ్బాయమ్మ తదితరులు పుస్తక పఠనం యొక్క ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



# బ్యాడ్మింటన్ పోటీల్లో ధనలక్ష్మి కాలేజి జట్టుకు మొదటి బహుమతి

**ఈపూరు,నవంబర్17,ప్రభాతవార్త:** నాగార్జున విశ్వవిద్యాలయం నందు ఆర్కిటెక్చర్, ప్లానింగ్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన బ్యాడ్మింటన్ అంతర్ కళాశాలల పోటీల్లో మండలంలోని ముప్పాళ్ళ గ్రామంలోని ధనలక్ష్మి వ్యాయామ కళాశాలకు చెందిన పురుషుల జట్టు ప్రతిభ కనబర్చి మొదటి స్థానంలో విజయం సాధించినట్లు ఆ కాలేజి ప్రిన్సిపల్ డాక్టర్ చుండు వెంకటరావు తెలిపారు. విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సిలర్ చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారని పేర్కొన్నారు. ఈ మేరకు విజేతగా నిలిచిన జట్టు క్రీడాకారులను కాలేజి యాజమాన్యం అభినందించింది.



# గ్రంథాలయ వారోత్సవాలు

**నరసరావుపేట, నవంబర్ 17 ప్రభాతవార్త :** స్థానిక శాఖా గ్రంథాలయ 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గురువారం నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా రత్నాకరం రాము, స్వర్ణ రామిరెడ్డి, గ్రంథాలయ అధికారి యడ్లపాటి రాధలు పోటీలను పర్యవేక్షించారు. నాల్గవ రోజు నిర్వహించిన వారోత్సవాల్లో విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నట్లు తెలిపారు. శుక్రవారం 6,7 తరగతుల వారికి పద్యం - భావం తెలియజేస్తామని గ్రంథాలయ అధికారి యడ్లపాటి రాధ తెలియజేశారు.

# కృష్ణవేణి డిగ్రీ విద్యార్థులకు అత్యధిక మార్కులు

**నరసరావుపేట, నవంబర్ 17 ప్రభాతవార్త :** కృష్ణవేణి డిగ్రీ కళాశాల విద్యార్థులు నాల్గవ సెమిస్టర్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించారు. గురువారం విద్యార్థులను ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు అభినందించి మాట్లాడారు. బిఎస్‌సిలో పిల్లి కల్పన, ఎల్.మాధవి 99 శాతం పైగా మార్కులు సాధించారు. బికాంలో ఆషాబేగం 98 శాతం మార్కులు, బిఎస్సీ (ఎంబిసిసిఎస్) దివిజ 95 శాతం మార్కులు, బిఎస్‌ఇలో (ఎంఇసిఎస్) షేక్.రజియాసుల్తానాబి 95 శాతం మార్కులు, బిజెడ్‌సిలో యేరువ గౌతమి 95 శాతం మార్కులు, బిఎస్సీ (ఎంపిసి)లో బి.లావణ్య 93 శాతం మార్కులు, బిఎస్సీ (ఎంసిసిఎస్) నాగవినయ్‌కుమార్ 90 శాతం మార్కులు యూనివర్శిటీ స్థాయిలో మొదటి ర్యాంక్‌లు సాధించడం సంతోషంగా ఉందని ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ నాసరయ్య, అధ్యాపకులు సతీష్‌బాబు, బాల కోటేశ్వరరావు, సర్దార్, శివన్నారాయణ పాల్గొన్నారు.





# సూపర్‌స్టార్ మెమోరియల్ ఏర్పాటుకు సన్నాహాలు!

సూపర్‌స్టార్ 'పద్మభూషణ్' కృష్ణ మృతి యావత్ చిత్రసీమతోపాటు కోట్లాది మంది అభిమానులను ఒక్కసారిగా విషాదంలో ముంచేసింది. ఆ మహానటుడి సినీ జీవితంలోని పలు జ్ఞాపకాలను ఇకపై ప్రేక్షకాభిమానుల ముందుకు తీసుకొచ్చేలా ఆయన కుటుంబం ఒక బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నారు. త్వరలో కృష్ణ మెమోరియల్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు సంసిద్ధమవుతున్నారు.. ఈ మెమోరియల్‌లో సూపర్‌స్టారన కృష్ణ విగ్రహంతోపాటు ఆయన సినీ జీవితానికి, సినిమాలకు సంబంధించిన ఫొటోలు, షీల్డులను అందరి ప్రేక్షకుల సందర్శనార్థం ఏర్పాటు చేయనున్నారని తెలిసింది.. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



గురువారం హైదరాబాద్‌లో సూపర్‌స్టార్ కృష్ణ సంస్మరణ కార్యక్రమంలో ఆయన కుమారుడు స్టార్ హీరో మహేష్‌బాబు, నమ్రత, ఆదిశేషగిరిరావు ఘట్టమనేని కుటుంబ సభ్యులు

# మా హీరోయిన్ ఒప్పుకుంటే 'యశోద' సీక్వెల్స్

## సక్సెస్‌మీట్‌లో దర్శక, నిర్మాతలు హరి, హరీష్, శివలెంక కృష్ణప్రసాద్

సమంత టైటిల్ పాత్రలో నటించిన సినిమా యశోద.. శ్రీదేవి మూవీస్ పతాకంపై ప్రముఖ నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ ఈచిత్రాన్ని నిర్మించారు. హరి, హరీష్ దర్శకత్వం వహించారు.. శుక్రవారం ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదలైంది.. అన్ని భాషల్లో అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి సినిమాకు మంచి స్పందన వచ్చింది.





ఫస్ట్‌డే అరున్నర కోట్ల గ్రాస్ వసూలు చేసింది.. మూడు రోజుల్లో 20 కోట్లకు పైగా కలెక్ట్‌చేసింది.. అమెరికాలో హాఫ్ మిలియన్ మార్క్ చేరుకుంది.. ఈసందర్భంగా హైదరాబాద్‌లో సక్సెస్‌మీట్ నిర్వహించారు. నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ మాట్లాడుతూ, సమంతగారి వన్ విమెన్‌షో యశోద అన్నారు. ఈ కథను ఆమెకు వెళ్లి చెప్పగానే వెంటనే ఓకే చేశారన్నారు. కథ మీద నమ్మకంతో అన్ని భాషల్లో చేస్తే బావుంటుందని అనుకున్నామని, సమంత గారు అద్భుతం .. ఆవిడ మాకు ఎనర్జీ ఇచ్చారన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో మబ్బులు ఉంటాయని, ఇపుడు ఆవిడ ఎదుర్కొంటున్నదీ అంతే అన్నారు.. ఆవిడ మళ్లీ సూపర్ ఎనర్జీతో వస్తారన్నారు. యశోద 2 గురించి చాలా మంది అడుగుతున్నారని అన్నారు ప్రపంచంలో ఎప్పటికపుడు కొత్తగా క్రైమ్స్ పుట్టుకొస్తు న్నాయని, వాటికి పరిష్కారాలూ ఉంటా యన్నారు.. యశోద సీక్వెల్ ప్రయత్నం హరి, హరీష్ నుంచి రావాలన్నారు.

యశోదకు ట్రెమండస్ స్పందన వసోతనందని, ఫస్ట్‌డే స్లోగా స్టార్ అయ్యిం దన్నారు. ఇవాళ సాయంత్రానికి మౌత్ టాక్‌తో హౌస్ ఫుల్స్ తెచ్చుకుందన్నారు. శని,ఆదివారాలు అయితే ప్రభంజ నమే అన్నారు. ఒక హీరోయిన్ ఓరియెంటెడ్ సినిమాకు ఈ రేంజ్ లో స్పందన యుఎస్‌లో ఈ రేంజ్ కలెక్షన్లను ఎవరూ ఎక్స్‌పెక్ట్ చేయలేదన్నారు. మంచి సినిమా తీస్తే విజయం అందిస్తామని కాన్ఫిడెన్స్ ఇచ్చిన ప్రేక్షకులకు థాంక్స్ అన్నారు. సినిమాకు పనిచేసి ప్రతి ఒక్కరూ అద్భుతంగా చేశారన్నారు. పాటలు లేకుం డా సినిమా ఏంటని మణిశర్మ అడిగితే, రీ రికార్డింగ్ అద్భుతంగా చేస్తావ్.. అదరగొడతావ్ అని చెప్పానని అన్నారు. అద్భుతంగా మణి శర్మ చేశారన్నారు. ఒక ప్రమోషనల్ సాంగ్ చేశామని, త్వరలో విడుదల చేస్తామన్నారు.. యశోదనకు ఫీమేల్ ఓరియెంటెడ్ సినిమా అనుకోలేదని, కొత్త పాయింట్‌న ప్రేక్షకులు ఆదరిస్తారనే నమ్మకంతో చేశామన్నారు. మా నమ్మకాన్ని ప్రేక్షకులు నిజం చేశారన్నారు. ఈసినిమా విషయంలో నాకు మా సహ నిర్మాత చింతా గోపాలకృష్ణరెడ్డి గారు ఎంతో సపోర్ట్‌చేశారన్నారు.. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్లు రాజా సెంథిల్, రవికుమార్ సహకారం మరువలేనిదన్నారు. ప్రతి ఒక్కరూ ఈసినిమాను ప్రేమించి పనిచేశారన్నారు. కార్యక్రమంలో వరలక్ష్మీశరత్‌కుమార్, దర్శకులు హరి, హరీష్, కల్పికా గణేష్, రచయితలు పులగం చిన్నారా యణ, డాక్టర్ చల్లా భాగ్యలక్ష్మి, క్రియేటివ్ డైరెక్టర్ హేమాంబర్ జాస్తి, ఆర్టిస్టులు దివ్య శ్రీపాద, ప్రియాంక శర్మ, మధురిమ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ రాజా సెంథిల్, ఎడిటర్ మార్తాండ్. కె.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# హీరో కార్తీ..'జపాన్' ఫస్ట్‌లుక్

కార్తీ హీరోగా డ్రీమ్ వారియర్ పిక్చర్స్ నిర్మాణంలో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం జపాన్.. రాజు మురుగన్ దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రాన్ని ఎస్ఆర్ ప్రకాష్ బాబు, ఎస్ఆర్ ప్రభు నిర్మిస్తున్నారు.. కార్తికి ఇది 25వ సినిమా.. తాజాగా జపాన్ ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. టైటిల్‌కు తగ్గట్టే ఫస్ట్‌లుక్ చాలా క్రేజీగా ఉంది. ఫస్ట్‌లుక్‌లో కార్తీ చేతిలో బాటిల్ పట్టుకుని, రెండ "జంప్‌సూట్‌లో సోఫాలో నిద్రపోతు న్నట్టు కన్పించారు. కార్తీ ఎదురుగా మందు గ్లాసుతో సేదతీరుతున్న ఓ అమ్మాయిని కూడ గమనించ వచ్చు.. ఇక సోఫా వెనుక పెద్ద గోల్డెన్ ఫ్రేములో మరొక డిఫరెంట్ గెటప్‌లో కార్తీ కన్పించారు. బంగారు చొక్కా, మెడలో గొలుసులను ధరించి ఒక చేతిలో బంగారు తుపాకీని మరో చేతిలో గోల్డెన్ గ్లోబ్‌ను పట్టుకున్నట్టుగా కన్పించటం క్యూరియాసిటీని పెంచింది.. ఈ చిత్రంలో తొలిసారిగా కార్తీ సరసన అను ఇమ్మాన్యుయేల్ జోడీ కడుతోంది.. అర్జున్ చిత్రం లో మంగళం శ్రీను పాత్రలో ఆకట్టుకున్న సునీల్ ఈచిత్రం లో ఓ కీలక పాత్రలో నటిస్తు న్నారు. జివి ప్రకాస్ కుమార్ సంగీతం అందిస్తున్నారు..



# విశ్వక్‌సేన్ మూవీ 'దాస్ కా ధమ్కీ'

యంగ్ హీరో విశ్వక్‌సేన్ టైటిల్ రోల్ పోషిస్తున్న పాన్‌ఇండియా మూవీ 'దాస్ కా ధమ్కీ'. ఆయనే దర్శకత్వం వహిస్తున్నారు.. వన్మయే క్రియేషన్స్,విశ్వక్‌సేన్ సినిమాస్ బ్యానర్లపై కరాటే రాజు నిర్మిస్తున్నారు .ఈచిత్రంలో నివేదా పేతురాజ్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈచిత్రానికి ప్రసన్నకుమార్ బెజవాడ మాటలు అందిస్తున్నారు. దాస్ కా ధమ్కీ ఫస్ట్‌లుక్ ను తాజాగా విడుదల చేశారు. ఫస్ట్‌లుక్ విశ్వక్ సేన్ చెవి పోగులు, గడియారం ధరించి స్టైలిష్‌లుక్‌లో కన్పించారు.. తన కనుబొమ్మలను పైకెత్తి ఎవరికో ధంకీ ఇస్తున్నట్టుగా చూడటం ఆసక్తికరంగా ఉంది.. క్యూరియాసిటీని పెంచిన ఫస్ట్‌లుక్ పోస్టర్ ఈచిత్రంలో విశ్వక్‌సేన్ మాస్, యాక్షన్ ప్యాక్డ్ క్యారెక్టర్‌లో నటిస్తున్నారనే భావన కల్గిస్తోంది.. ఈచిత్రం యాక్షన్ థ్రిల్లర్‌గా ప్రేక్షకులకు కొత్త అనుభూతి ఇవ్వనుందని మేకర్స్ తెలిపారు. హిలేరియస్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు భారీ యాక్షన్ ఉంటుంది. ఇందులో ఎంటర్‌టైన్‌మెంట్ యాక్షన్ చాలా కొత్తరకమైన థ్రిల్స్‌ను అందించనున్నారు. ప్రస్తుతం షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతోంది.. ఈ వారం చివరికల్లా ప్రొడక్షన్ ఫార్మాలిటీస్ మొత్తం పూర్తవుతాయని తెలిపారు. రావు రమేష్, హైపర్ ఆది ,రోహిణి, పృథ్వీరాజ్ తదితరులు ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రం వచ్చే ఏడాది ఫిబ్రవరిలో తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది.







# యంగ్ డైరెక్టర్స్‌ను ఆకట్టుకున్న 'మసూద'

విభిన్నకథలను ఎంచుకునే నిర్మాత రాహుల్ యాదవ్ నక్కా స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై తన మూడవ చిత్రంగా మసూద అనే హారర్ డ్రామాను నిర్మించారు.. ఈచిత్రంతో సాయికిరణ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈచిత్రంలో సంగీత తిరువీర్, కావ్య కళ్యాణ్‌రామ్, బాంధవి శ్రీధర్, శుభలేఖ సుధాకర్, సత్యప్రకాష్, సత్యం రాజేష్ తదితరులు నటిస్తున్నారు.. అన్నికార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈ చిత్రం నవంబర్ 18న ప్రపంచ వ్యాప్తంగా



గ్రాండ్‌గా విడుదల అవుతుంది.. ఈచిత్రం ప్రీమియర్‌ను యూనిట్‌తోపాటు యువ దర్శకులు చూశారు. యూనిట్ మీడియాతో మాట్లాడింది. యువ దర్శకులు మాట్లాడుతూ, హారర్ అంటే హారర్ కామెడీనే అనుకునే ఈ రోజుల్లో చాలా కాలం తర్వాత ఒక ట్రూ హారర్ డ్రామాగా వచ్చిన మసూద సినిమా చూసి థ్రిల్ ఫీలయ్యామని అన్నారు.ఇలాంటి హై టెక్నికల్‌గా రూపొందించిన ఈచిత్రాన్ని థియేటర్‌లో చూస్తేనే వారికి కలిగిన అనుభూతి ప్రేక్షకులకు కూడ కలుగుతుందన్నారు.. ఈ జానర్‌లో ఇంకొన్ని కథలు రావటానికి మసూద ఓ స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు.. యువ దర్శకుల బృందంలో స్వరూప్ ఆర్ఎస్‌జే, వెంకటేష్‌మహా, వివేక్ ఆత్రేయ, వినోద్ అంతోజు, సందీప్ రాజ్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో చిత్ర నిర్మాత రాహుల్ యాదవ్, సాయికిరణ్, తిరువీర్ , కావ్యా కళ్యాణ్‌రామ్, భాంధవి శ్రీధర్, ప్రశాంత్ ఆర్ విహారి, క్రాంతి పాల్గొన్నారు.

# ధనుష్ 'సార్' రిలీజ్ డేట్



ప్రముఖ నిర్మాత సూర్యదేవర నాగవంశీ నేతృత్వంలో పలు చిత్రాల నిర్మాణంతో దూసుకుపోతున్న సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఒక అడుగు ముందుకేసి రెండుసార్లు జాతీయ అవార్డు గెలుచుకున్న స్టార్ యాక్టర్ ధనుష్‌తో జతకడుతూ సార్ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీమతి సాయి సౌజన్య తో కలిసి నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ చిత్ర నిర్మాణ సంస్థ సార్‌కు సమర్పకులుగా వ్యవరిస్తుంది. సార్ ధనుష్‌తో సంయుక్త మీనన్ జోడీగా నటిస్తోంది.. వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెలుగు, తమిళ భాషల్లో నిర్మిస్తున్న ఈచిత్రానికి సార్ (తెలుగు), వాతి (తమిళ) చిత్ర నిర్మాణం ముగింపు దశలో ఉంది.. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది ఫిబ్రవరి 17న విడుదల చేస్తున్నట్టు చిత్ర నిర్మాతలు గురువారం అధికారికంగా ప్రకటించారు. దీనికి సంబంధించి ఓ ప్రచార చిత్రాన్ని కూడ విడుదల చేశారు. ఇందులో హీరో ధనుష్ కళాశాల మెట్లమీద ఎంతో స్టైలిష్‌గా కూర్చొని ఉన్న వైనం అభిమానులను అలరిస్తోంది.. అలాగే ఇటీవల విడుదల చేసిన మాస్టారు మాస్టారు ..గీతం చాట్ బస్టర్స్‌లో అగ్రగామిగా నిలవటంతో పాటు చిత్రానికి సంబంధించిన ప్రచార చిత్రాలు సార్‌పై ప్రపంచ సినిమా వీక్షకుల్లో అమితాసక్తి కల్గించాయి.. విద్యావ్యవస్థ తీరుతెన్నుల మీద సాగే ఈచిత్రంలో స్పృశించే అంశాలు, సన్నివేశాలు ఆసక్తికరంగా ఉండటమే కాదు.. ఆలోచింపజేస్తాయి.. తెలుగు,తమిళ భాసల్లో సార్ చిత్రం 2023 ఫిబ్రవరి 17న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుందని నిర్మాతలు తెలిపారు.

# 'అలిపిరికి అల్లంత దూరంలో'

కాస్కేడ్ పిక్చర్స్ పతాకంపై నూతన నటుడు రావణ్ చిట్టూర ఉహీరోగా రమేష్ డబ్బుగొట్టు , రెడ్డి రాజేంద్ర.పి. నిర్మిస్తున్న చిత్రం 'అలిపిరికి అల్లంత దూరంలో'.. స్టార్ డైరెక్టర్ నందిని రెడ్డి వద్ద సహాయ దర్శకుడిగా పనిచేసిన ఆనంద్.జె. ఈచిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. నూతన నటీనటులతో నిర్మిస్తున్న ఈచిత్రంలో శ్రీనికిత, అలంకృత షా, బొమ్మకంటి రవీందర్,



అమృత వర్షిణి సోమిశెట్టి లహరి గుడివాడ కీలకప్తారల్లో నటిస్తున్నారు. యూనిక్ రాబరీ థ్రిల్లర్‌గా తెరకెక్కుతోంది .. ఈచిత్రం టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. అలాగే మా తిరుపతి పాట సెన్సేషనల్ చార్ట్ బస్టర్‌గా నిలిచింది. ప్రమోషనల్ మెటరీయిల్ మంచి బజ్‌ను క్రియేట్ చేసింది.. ఈచిత్రం ఈనెల 18న విడుదల కానుంది.. ఈ నేపథ్యంలో యూనిట్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించింది.. ఇదే వేదికపై తొలుత సూపర్‌స్టార్ కృష్ణ మృతికి సంతాపం తెలుపుతూ యూనిట్ నివాళుల్పంచింది. అనంతరం రావణ్ చిట్టూరు మాట్లాడుతూ, ఈచిత్రం నా మొదటిచిత్రమన్నారు. ఇంత మంచి సినిమాతో ప్రేక్షకుల ముందుకు రావటం ఆనందంగా ఉందన్నారు. తీయెచ్చని ఈసినిమా చూసిన తర్వాత తెలుస్తుందన్నారు. నవంబర్ 18న థియేటర్లలో విడుదల కానుందని అన్నారు. తప్పకుండా ఈచిత్రం అందరికీ నచ్చేలా ఉంటుందన్నారు.

# అలాంటి వారి కోసమే 'గాలోడు'



'సుడిగాలి' సుధీర్ హీరోగా నటిస్తున్న మాస్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'గాలోడు'.. గెహ్నా సిప్పి హీరోయిన్‌గా నటిస్తోంది. రాజశేఖరరెడ్డి పులిచర్ల దర్శకత్వం వహించారు. ప్రకృతి సమర్పణలో సంస్కృతి ఫిలింస్ నిర్మిస్తోంది.. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది. ఈ చిత్రం నవంబర్ 18న ప్రపంచ వ్యాప్తంగా విడుదల అవుతున్న సందర్భంగా హీరో సుధీర్‌కుమార్ మీడియాతో మాట్లాడారు. గాలోడు కథ నాకు చాలా నచ్చింది.. నా పాత్ర డిజైన్ చేసిన తీరు కూడ బాగుంటుంది.. అందుకే సినిమాను ఒప్పుకున్నాను. ఊర్లో పనీపాట లేకుండా తిరిగే వ్యక్తి సమ స్యల్లో పడి సిటీకి రావటం,, మళ్లీ సిటీలో ఇంకో సమస్యలో చిక్కుకోవటం . ఈమధ్యలో ప్రేమ కథ ఉంటుంది.. చిన్నచినన ట్విస్టులతో మంచి మాస్ కమర్షి యల్ అంశాలతో ఈసినిమా నడుస్తుంది.. గాలోడు కొత్త కథ అని చెప్పను కానీ, మంచి మాస్ కమర్షియల్ అంశాలన్నీ ఉంటాయి.నిర్మాతలు డిస్ట్రిబ్యూటర్లు బాగుంటే చాలు .ఈసినిమాను ఎంతలో తీశారు.. ఎంత పెట్టారు.. విషయాలు నాకు తెలీదు.. నిర్మాత, డిస్ట్రిబ్యూటర్లకు లాభాలు వస్తే చాలు.. హీరోగా మాస్ జానర్ అంటే ఇష్టం. ముందుగా ఈకథను రష్మీగౌతమ్‌గారికే చెప్పారు. ఆమె డేట్స్ కుదరలేదు.. మేం ఇద్దరం కలిసి చేయాలని అనుకుం టున్నాం.. మంచి కథ దొరికితే కచ్చితంగా చేస్తాం. ఎపుడేం జరుగుతుందో చెప్పలేం.. ఉన్నన్నీ రోజులు నవ్వుతూ నవ్విస్తూ ఉండాలని అనుకుంటాను.. ఆన్‌స్క్రీన్ కెమిస్ట్రీ అంటే నాకు అంతగా ఇష్టం ఉండదు.. రష్మీగారికి నాకు ఎందుకు అలా కుదిరిందంటే.. మేం ఇద్దరం పట్టుకోం. ముట్టు కోం.. కళ్లతోనే మా భావాలు చెప్పేందుకు ప్రయత్నిస్తుంటాం.. ఆన్ స్క్రీన్‌మీద రొమాన్స్ మాత్రం వద్దని చెబుతాను.. కానీ డైరెక్టర్‌కు నేను చెప్పే పొజిషన్‌లో లేను.. ఆ స్థాయికి వచ్చినపుడు మా త్రం కచ్చితంగా అలాంటివి వద్దని చెబుతా.మాస్ ఆడియెన్స్ పక్కామాస్ చిత్రాలను మిస్ అవుతుం టారు.. అలాంటి వారి కోసమే ఈ 'గాలోడు' చిత్రం.. ఈచిత్రం కచ్చితంగా మాస్ ఆడియెన్స్‌ను నిరాశ పర్చదు.

## ఇక ఎల్‌పిజి సిలిండర్లకు
# క్యూఆర్ కోడ్



**న్యూఢిల్లీ, నవంబరు 17:** డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్‌పై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. గ్యాస్ అక్రమాలకు అడ్డుకట్ట వేసేలా ప్రత్యేక చర్యలకు ఉపక్రమించింది. ఇందుకోసం ప్రత్యేకంగా క్యూఆర్ కోడ్‌ను తీసుకువచ్చినట్లు కేంద్రం ప్రకటించింది. ఈ క్యూఆర్ కోడ్ కారణంగా గ్యాస్ బ్లాక్ మార్కెటింగ్, గ్యాస్ సిలిండర్ల దొంగతనాలకు అడ్డుకట్ట వేయొచ్చని ప్రభుత్వం భావిస్తోంది. క్యూఆర్ కోడ్‌ని స్మార్ట్‌ఫోన్‌తో స్కాన్ చేయడం ద్వారా సదరు సిలిండర్‌కు సంబంధించిన పూర్తి సమాచారాన్ని పొందవచ్చు. ఈ కోడ్ సిలిండర్‌కి ఆధార్ కార్డ్‌లా పనిచేస్తుందని, డొమెస్టిక్ సిలిండర్ల నియంత్రణకు ఇది దోహదపడుతుందని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి తెలిపారు. ఇది విప్లవాత్మకమైన మార్పు అని పేర్కొన్నారు. కాగా ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి విడతలో 20వేలు ఎల్‌పిజి సిలిండర్లకు క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేశారు. రానున్న మూడు నెలల్లో అన్ని 14.2 కేజీల డొమెస్టిక్ ఎల్‌పిజి సిలిండర్లు క్యూఆర్ కోడ్‌తో వస్తాయని, అన్ని పాత సిలిండర్లపై ప్రత్యేక స్టిక్కర్లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. స్మార్ట్‌ఫోన్‌తో గ్యాస్ సిలిండర్‌లోని క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయొచ్చు. స్కాన్ చేసిన తర్వాత స్క్రీన్‌పై సిలిండర్‌కు సంబంధించిన పూర్తి సమాచారం కనిపిస్తుంది. సిలిండర్ పంపిణీదారు ఎవరు, ఎక్కడి నుంచి సరఫరా అయ్యిందో కూడా అందులో కనిపిస్తుంది. సిలిండర్ ఎప్పుడు, ఎక్కడ విడుదలైంది. దాని డెలివరీ బాయ్ ఎవరో కూడా కస్టమర్‌కు తెలుస్తుంది. ప్లాంట్ నుంచి ఇంటికి చేరే మొత్తం ప్రయాణాన్ని స్క్రీన్‌పై చూడొచ్చు. గ్యాస్ సిలిండర్ బరువు, గడువు తేదీ వంటి పూర్తి వివరాలను కూడా మీరు స్క్రీన్‌పై చూడవచ్చు.

**క్యూఆర్ కోడ్ ప్రయోజనాలు:** గ్యాస్ సిలిండర్‌పై ఉన్న క్యూఆర్ కోడ్ సహాయంతో వినియోగదారుడు సిలిండర్ ఎక్కడ ఉందో తెలుసుకోవచ్చు. సిలిండర్ బరువు, గడువు తేదీ వంటి వివరాలను కూడా తెలుసుకోవచ్చు.

ఈ సిలిండర్ ఎక్కడ ఫిల్ చేశారో కూడా తెలుసుకోవచ్చు. వినియోగదారులు చాలా సార్లు తమ గ్యాస్ సిలిండర్ పంపిణీదారుని గుర్తించడంలో ఇబ్బంది పడుతుంటారు. అలాంటి సందర్భంలో క్యూఆర్ కోడ్ ద్వారా తమ సిలిండర్ పంపిణీదారు ఎవరో తెలుసుకునే అవకాశం ఉంటుంది. క్యూఆర్ కోడ్ ద్వారా గ్యాస్ సిలిండర్ భద్రతా పరీక్షలు జరిగాయా? లేదా? అనే వివరాలు కూడా తెలుపుతుంది. క్యూఆర్ కోడ్ సహాయంతో గ్యాస్ సిలిండర్ల దొంగతనం, హోర్డింగ్‌ను నిరోధించవచ్చు.

# పన్నుల పెంపు, ప్రభుత్వ వ్యయంలో కోత
## రుణాలు తగ్గించేందుకు ప్రణాళికలు
## బ్రిటన్ ప్రధాని, ఆర్థిక మంత్రుల
# కొత్త బడ్జెట్



**లండన్, నవంబరు 17:** బ్రిటన్ ఆర్థిక మంత్రి జెరేమీ హంట్ పన్నులను పెంచారు. ప్రభుత్వ వ్యయంపై కఠిన ఆంక్షలు విధించి క్రమబద్ధీకరణకు, హేతుబద్ధతకు పెద్దపీటవేస్తూ బ్రిటన్‌లో కొత్తబడ్జెట్‌ను రూపొందించారు. బ్రిటన్‌పార్లమెంటులో హంట్‌మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థ ఇప్పటికే మాంద్యంలో ఉందని, వీటిని అధిగమించేందుకు కఠిన కార్యాచరణ తప్పదని పేర్కొన్నారు. గతప్రధాని లిజ్‌ట్రస్ హయాంలో గాడితప్పిన ఆర్థిక క్రమశిక్షణను ట్రాక్‌లోకి తీసుకురావాల్సి ఉందని ఆయన అన్నారు. వచ్చే ఏడాది మరింత కఠినంగా ఉంటుందని, ఆర్థిక వ్యవస్థ మరింత దిగజారే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. ఆర్థిక మార్కెట్లలో నెలకొన్న అనిశ్చితిని తొలగించేందుకు కొన్ని ఆంక్షలు, పరిమితులు కూడా మనకు అవసరమని అందువల్లనే ప్రభుత్వ వ్యయాన్ని క్రమబద్ధీకరించాల్సిన అవసరం ఉందన్నారు. ట్రెజరీ వద్ద నగదులభ్యత తక్కువగా ఉందని, భారీస్థాయిలో డిమాండ్ ఉందని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో విధించిన 45 బిలియన్ పౌండ్ల పన్నులకోతపై ఇప్పటికే యూటర్న్ తీసుకున్న సంగతి తెలిసిందే. వీటికితోడు మరింతగా వ్యయం క్రమబద్ధీకరించాలని హంట్ చెపుతున్నారు. ఆర్థికవేత్తగా మంచిపేరున్న ప్రధానిరిషిసునక్ ప్రధానిగా బాధ్యతలు తీసుకున్న మూడు వారాల్లోనే దేశ ఆర్థిక క్రమశిక్షణను పెంపొందించేందుకు కసరత్తులు ముమ్మరంచేసారు. ఉక్రెయిన్‌పై రష్యా దాడితో ఇంధన ధరలు పెరిగిపోవడంతో దేశ ప్రజల్లో ఆర్థిక భారం ఎక్కువవుతున్నదన్న విమర్శలు ఇప్పటికీ చెలరేగుతున్నాయి. ఈ మాంద్యంగా ఏర్పడి చివరకు ఆర్థికవృద్ధిని దెబ్బతీస్తుందని విమర్శలు చెలరేగాయి. సునక్ ఇప్పటికే దీర్ఘకాలిక ప్రణాళికతో దేశంలో ఆర్థిక సుస్థిరత అవసరం అవసరమని ఆయన అన్నారు. ప్రభుత్వ వ్యయంలో 30 బిలియన్‌పౌండ్ల కోతను విధించవచ్చని, పన్నులవరకూ 24 బిలియన్ పౌండ్లమేర పెంచే అవకాశం ఉందని బ్రిటన్‌మీడియా వెల్లడిస్తోంది. ఇంధన కంపెనీల విండ్‌ఫాల్ లాభాలపై పన్నులు పెంచేయోచన కూడా ఉంది. విద్యుత్ బిల్లులు, సహజవాయు కొరతను అధిగమించేందుకు ఈచర్యలు తప్పవనే భావిస్తున్నారు. ప్రస్తుతం దేశంలో ద్రవ్యోల్బణం 41 ఏళ్ల గరిష్టానికి చేరింది. అక్టోబరులో 1.1శాతంగా ఉంది. సంక్షేమ లబ్దిదారులు, పింఛన్‌దారులు కూడా వారికి ఎక్కువ మొత్తం అందుతుందన్న ఆశల్లో ఉన్నారు. అల్పాదాయ కుటుంబాలు స్కూళ్లలో ఉచితభోజన పథకం విస్తరించాలని కోరుతున్నారు. అయితే వనరులు ఇపుడు పరిమితంగా ఉన్నాయి. బడ్జెట్‌లోటు 40 బిలియన్ పౌండ్లవరకూ నమోదవుతోంది. ప్రభుత్వ నిధుల సమన్వయంచేసుకుంటూ ఆర్థిక సుస్థిరతవైపు తీసుకెళ్లేందుకు సునాక్ యోచిస్తున్నారు. ప్రస్తుతం పెరుగుతున్న జీవన వ్యయాన్ని కట్టడిచేయాల్సిన అవసరం ఉందని, ప్రజలవద్ద సొమ్ములు లేకపోయినా ఖర్చులు మాత్రం పెరుగుతున్నాయని పార్లమెంటులో ప్రతినిదులు వివరించారు. ఇక ఉక్రెయిన్ యుద్ధం ప్రభావం, కొవిడ్ అనంతర పరిణామాలతో ఆర్థికవ్యవస్థ బీటలు వారింది. వీటికితోడు యూరోపియన్ కూటమినుంచి బ్రిటన్ బైటకు రావడం బ్రిటన్ ఆర్థిక వ్యవస్థపై మరింత భారం పెంచిందన్న అభిప్రాయాలున్నాయి. ఆర్థికవృద్ధి మూడోత్రైమాసికంలో 0.2శాతం క్షీణించిందని బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ అంచనావేసింది. మరోరెండేళ్లపాటు ఈ మాంద్యం తప్పదన్న అంచనాలు కూడా ఉన్నాయి. ట్రస్ ప్రకటించిన పన్నులకోతకు ఇపుడు ప్రభుత్వం మూల్యం చెల్లిస్తోందని ఆర్థికనిపుణులు విమర్శిస్తున్నారు. ప్రధానిగా సునక్ బాధ్యతలు స్వీకరించిన వెంటనే ట్రస్ విధానాల్లో ఎక్కువశాతం రివర్స్‌చేసారు. రానున్న 15 ఏళ్లలో ప్రభుత్వ రుణాలను తగ్గించడంతోపాటు చెల్లింపులను కూడా తగ్గించాలని అంటే ప్రభుత్వ వ్యయాన్ని క్రమబద్ధీకరించుకోవాలని వారు పేర్కొంటున్నారు. బ్రిటన్‌ప్రభుత్వరుణం 2007లో 36శాతం ఉంటే ప్రస్తుతం ఆర్థిక ఉత్పత్తి అంటే ఆర్థికవృద్ధితో సమానంగా పెరుగుతోంది. 83శాతానికి చేరింది. కొవిడ్‌పరిణామాలు, ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం వంటి వాటితో బ్రిటన్ జిడిపిలో ప్రభుత్వ రుణం 98శాతానికిపెరిగిపోయింది. 1963తో పోలిస్తే అత్యంత గరిష్టస్థాయికి చేరింది. రెండోప్రపంచయుద్ధం చీకటిరోజులనుంచి ఇప్పటికీ బ్రిటన్ కోలుకుంటూనే ఉంది. బ్రిటన్‌లోని ఐదో వంతు ప్రజానీకంపై ఇంధనం, ఆహారోత్పత్తులు, హౌసింగ్ ధరలు పెరుగుతున్న తరుణంలో ప్రభుత్వ వ్యయాన్ని భారీగా తగ్గించడం కూడా విపరీతపరిణామాలు దారితీస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# జ్ఞానవాపి పిటిషన్‌పై విచారణ
## ఆమోదించిన ఫాస్ట్‌ట్రాక్ కోర్టు



**లక్నో, నవంబరు 17:** వారణాసిలోని జ్ఞానవాపి మసీదు సముదాయం లోపల బయల్పడిన శివలింగానికి పూజలు, ప్రార్థనలు చేసుకోవడానికి అనుమతించాలని దాఖలైన పిటిషన్ స్థానిక కోర్టులో విచారణకు రానున్నది. జ్ఞానవాపి మసీదు సముదాయంలోకి ముస్లింలను అనుమతించకూడదని, ఆ ప్రాంతాన్ని హిందువులకు అప్పగించాలని కూడా ఆ పిటిషన్‌లో కోర్టుకు విజ్ఞప్తి చేశారు. ఈ పిటిషన్ విచారించదగినదేనని గురువారం ఫాస్ట్‌ట్రాక్ కోర్టు తెలిపింది. కాగా, జ్ఞానవాపి వివాదానికి సంబంధించిన ప్రధాన పిటిషన్‌పై వారణాసిలోకి మరో కోర్టులో విచారణ కొనసాగుతున్నది. దశాబ్దాల కాలం నుంచి మందిర్, మసీదు వివాదం కొనసాగుతున్నది. ఇదిలా ఉండగా.. దిగువ కోర్టు ఆదేశాల మేరకు ఈ యేడాది మొదట్లో నిర్వహించిన విడియో సర్వేలో జ్ఞానవాపి మసీదు సముదాయంలోని ఓ బావిలో శివలింగం బయటపడిన విషయం విదితమే. మసీదు సముదాయంలో బయటపడిన శివలింగం ప్రాశస్త్యాన్ని, దాని ప్రాచీనతను నిర్ధారించడానికి శాస్త్రీయమైన పరిశోధన నిర్వహించిన అవసం ఎంతైనా ఉందని హిందు మహిళలు దాఖలు చేసిన పిటిషన్‌లో కోర్టుకు విన్నవించారు. అయితే హిందూ మహిళలు తొలుత దాఖలు చేసిన పిటిషన్‌లో జ్ఞానవాపి మసీదు సముదాయంలో ఉన్న ఆ పవిత్ర స్థలంలో యేడాది పొడవునా ప్రార్థనలు, పూజలు జరుపుకునేందుకు అనుమతించాలని కోరారు. ఆ మసీదు సముదాయంలో ఓ శివలింగమే కాకుండా ఇంకా హిందూ దేవీ దేవతల పురాతన విగ్రహాలు ఉన్నాయని ఆ హిందూ మహిళా పిటిషన్‌దారులు పేర్కొన్నారు. అయితే శివలింగానికి దాని పురాతనను నిర్ధారించడానికి శాస్త్రీయ పరిశోధనను మసీదు కమిటీ అభ్యంతరం వ్యక్తం చేసింది. హిందూ మహిళలు దాఖలు చేసిన పిటిషన్ కేవలం మసీదు సముదాయంలోని మందిరంలో పూజలు, ప్రార్థనలకు సంబంధించే తప్ప మొత్తం జ్ఞానవాపి నిర్మాణానికి సంబంధం లేదన్నారు. హిందువులు శివలింగమని చెపుతున్న ఆ నిర్మాణం వాస్తవానికి మతపరమైన కర్మకాండలు జరుపుకునేందుకు ఉద్దేశించిన ఫౌంటేయిన్ అని మసీదు కమిటీ వాదిస్తున్నది. అయితే హిందువుల తరఫున దాఖలైన పిటిషన్‌కు అసలు చట్టబద్ధతే లేదని వాదిస్తూ మసీదు కమిటీ దాఖలు చేసిన పిటిషన్‌ను వారణాసిలోని కోర్టు సీనియర్‌మోస్ట్ న్యాయమూర్తి తోసిపుచ్చారు.

# ఆలయ ఆకారంలో ఉన్న బర్త్‌డే కేక్‌ను కట్ చేసిన కమల్‌నాథ్
## ఆగ్రహం వ్యక్తం చేసిన బిజెపి



**న్యూఢిల్లీ, నవంబరు 17:** ఆలయం ఆకారంలో ఉన్న బర్త్‌డే కేక్‌ను కట్ చేసిన కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ముఖ్యమంత్రి కమల్‌నాథ్‌పై బిజెపి నేతలు విరుచుకు పడుతున్నారు. ఇది హిందువులను అవమానించడం తప్ప మరోటి కాదని బిజెపి నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కమల్‌నాథ్ కట్ చేసిన కేకు ఆలయం ఆకారంలో ఉండటంతో పాటు పైన హనుమంతుడి బొమ్మ, కాషాయ జెండా ఉంది. ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. కమల్‌నాథ్ తన సొంత పట్టణమైన చింద్వారాలో మూడు రోజుల పర్యటన సందర్భంగా ఈ ఘటన జరిగింది. మద్దతుదారులు కమల్‌నాథ్ పుట్టిన రోజును పురస్కరించుకుని ఆయన ఇంటి వద్ద వేడుకలు నిర్వహించారు. వైరల్ అయిన వీడియోపై ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ మాట్లాడుతూ మతపరమైన చిహ్నాలతో కూడిన కేక్‌ను కట్ చేయడం ద్వారా కమల్‌నాథ్ వారి మనోభావాలను దెబ్బతీశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కమల్‌నాథ్, ఆయన పార్టీ వారు నిజమైన భక్తులు కాదని, వారికి దేవుడితో ఎలాంటి సంబంధమూ లేదని అన్నారు. ఒకప్పుడు రామమందిర నిర్మాణాన్ని వ్యతిరేకించిన పార్టీకి ఆయన ప్రాతినిథ్యం వహిస్తున్నారని విమర్శించారు. అయితే అది ఎన్నికల్లో తమకు ప్రతికూలంగా మారుతుందని గ్రహించి హనుమంతుడి భక్తుడిగా మారిపోయారని ఎద్దేవా చేశారు.

# అరుణాచల్‌లోని డోన్యీపోలో ఎయిర్‌పోర్టు సిద్ధం
## నేడు ప్రారంభించనున్న ప్రధాని



**న్యూఢిల్లీ, నవంబరు 17:** ఈశాన్యభారత్‌లోని అరుణాచల్‌ప్రదేశ్‌లో ప్రభుత్వం 690 ఎకరాల్లో రూ.640 కోట్లతోనిర్మించిన డోన్యీపోలో ఎయిర్‌పోర్టును ప్రధాని నరేంద్రమోడీ శనివారంప్రారంభిస్తున్నారు. అరుణాచల్‌ప్రదేశ్‌ను దేశంలోని ఇతరప్రాంతాలకు కనెక్ట్‌చేసే లక్ష్యంతోనే ఈ ఎయిర్ పోర్టు నిర్మాణం జరిగింది. ఇకపై వాణిజ్యం, పర్యాటక రంగపరంగా అరుణాచల్‌ప్రదేశ్ మరింత అభివృద్ధిలోకి వస్తుందని పిఎంఒ ప్రకటించింది. అంతేకాకుండాతన లోక్‌సభా నియోజకవర్గం వారణాసిలో కాశీ తమిల్ సంగమం పేరిట నెలరోజుల పాటు జరిగే దైవ కార్యక్రమాన్ని కూడా ప్రారంభిస్తారని ప్రధాని కార్యాలయం వెల్లడించింది. ఎలాంటి వాతావరణంలో అయినా పగటిపూట కార్య కలాపాలకు ఈ ఎయిర్‌పోర్టు అనువుగా ఉంటుందని, అరుణాచల్‌ప్రదేశ్ సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగానే ఈ ఎయిర్‌పోర్టుకు పేరుపెట్టినట్లు తెలిపారు. పురాతన సాంప్రదాయం డోన్యి అంటే సూర్యుడు, పోలో అంటే చంద్రుడు అని అక్కడి భాషల్లో చెపుతారు. ఇద్దరిపేర్లతోకలిపి ఈ ఎయిర్‌పోర్టుకు డోన్యీపోలో ఎయిర్ పోర్టుగా నామకరనంచేసినట్లు ప్రధాని కార్యాలయం ప్రకటించింది. పునరుత్పత్తి విద్యుత్ ఆధారంగానే ఎయిర్‌పోర్టు టెర్మినల్ భవనం పనిచేస్తుంది. ఇందన ఆదా ప్రణాళికలు అమలుచేస్తున్నట్లు పిఎంఒ వివరించింది. అంతేకాకుండా 600 మెగావాట్ల కామెంగ్ హైడ్రోపవర్‌స్టేషన్‌ను కూడా ప్రధాని జాతికి అంకితచేయనున్నారు. 8450 కోట్ల వ్యయంతో ఈప్రాజెక్టునుప ఊర్తిచేసారు. పశ్చిమ కామెంగ్‌జిల్లాలో 80 కిలోమీటర్లమేర ఈ ప్రాజెక్టుపరిధిలోకి వస్తుంది. అరుణాచల్ ప్రదేశ్ ఈ ప్రాజెక్టుతో విద్యుత్ మిగులు రాష్ట్రంగా మారిపోతుంది. అంతేకాకుండా హరితవిద్యుత్‌అమలు ప్రణాళికలో దేశ లక్ష్యాలకు ఈ ప్రాజెక్టు అండగా నిలుస్తుందని పిఎంఒ వెల్లడించింది. తమిళనాడుతో పవిత్ర వారణాసి నగరానికి ఉన్న సంబంధాలను స్పష్టంచేస్తూ నెలరోజులపాటు ఈకార్యక్రమం జరుగుతుందని ఈకార్యక్రమంలోనే పరిశోధకులు, విద్యార్థులు, మేధావులు, వాణిజ్యవేత్తలు, చేతివృత్తులవారు, కళాకారులు ఈ రెండుప్రాంతాలనుంచి వచ్చి పాల్గొంటారని పిఎంఒ వివరించింది. తమిళ నాడు నుంచి 2500 మందివరకూ ప్రతి నిదులు కాశీకి వస్తారు. వీరంతా వివిధ సదస్సుల్లో పాల్గొంటారు. వివిధ పీఠాలను సందర్శించి స్థానిక ప్రజలతో ముఖాముఃజరుపుతారు. చేతివృత్తులు, ఒకేజిల్లా ఒకే ఉత్పత్తి పథకం కింద రూపొందించిన ఉత్పత్తులు, పుస్తకాలు, డాక్యుమెంటరీలు, ఆహార శాలలు, కళావేదికలు పర్యాటక ప్రాంతాల వివరాలు వంటివి ఈ సదస్సుల్లో వివరిస్తారు.

# నగల దుకాణాల్లో చోరీ కేసు
## కేంద్రమంత్రికి అరెస్ట్ వారంట్ జారీ

**న్యూఢిల్లీ, నవంబరు 17:** పశ్చిమ బెంగాల్‌లోని అలీపుర్‌దువార్‌లో 13యేళ్ల క్రితం రెండు నగల దుకాణాల్లో చోరీలకు సంబంధించి కేంద్ర హోంశాఖ సహాయమంత్రి నిషిత్ ప్రమాణిక్‌పై కోర్టు అరెస్ట్ వారెంట్ జారీచేసింది. ఈ కేసు విచారణ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు చేపట్టింది. మంత్రితో పాటు మరో నిందితుడిపై కూడా నవంబరు 11న అరెస్ట్ వారెంట్ జారీఅయింది. అయితే నిషిత్ ప్రమాణిక్ న్యాయవాది దులాల్ ఘోష్ వారి తదుపరి చట్టపరమైన చర్యను వెల్లడించలేదు. కోల్‌కతా హైకోర్టు ఆదేశాల మేరకు నార్త్ 24 పరగణాస్ జిల్లాలోని ప్రత్యేక ఎంపి/ఎమ్మెల్యే కోర్టు నుంచి అలీపుర్‌దూర్ కోర్టుకు ఈ కేసును బదలీ చేసినట్లు పబ్లిక్ ప్రాసిక్యూటర్ జహర్ మజుందార్ పిటిఐకి తెలిపారు. కాగా నిషిత్ ప్రమాణిక్ ఉత్తర బెంగాల్‌లోని బంగ్లాదేశ్ సరిహద్దుకు సమీపంలో ఉన్న దిన్హాటా పట్టణంలో నివాసి. 2019లో తొలిసారిగా లోక్‌సభకు ఎన్నికైన ఈయన 2019 ఫిబ్రవరిలో బిజెపిలో చేరారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందుకు తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఆయనను బహిష్కరించింది. ఈ కేసులపై సంప్రదించగా, అలీపుర్దూర్ పోలీసు సూపరింటెండెంట్ వ్యాఖ్యానించడానికి నిరాకరించారు.

# 26న దేశవ్యాప్తంగా సంయుక్త కిసాన్ మోర్చా ఆందోళనలు
## డిసెంబరు ఒకటినుంచి 11వరకూ కిసాన్ ర్యాలీలు

**న్యూఢిల్లీ, నవంబరు 17:** కేంద్రం రైతులకుఇచ్చిన హామీలను నెరవేర్చడంలో చేస్తున్న జాప్యానికి నిరసనంగా సంయుక్త కిసాన్‌మోర్చా ఈనెల 26వ తేదీన దేశవ్యాప్తంగా అన్ని రాజ్‌భవన్‌ల ముందు నిరసన ప్రదర్శనలునిర్వహించాలని నిర్ణయించింది. కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉంచిందని ఎస్కెఎం ఆరోపిస్తోంది. రైతుసంఘాల సమాఖ్యగా ఆవిర్భవించిన ఎస్కెఎం కొత్త వ్యవసాయ చట్టాలను రద్దుచేసినతర్వాత స్పష్టమైన హామీలిచ్చిందనివాటిని నెరవేర్చడంలో ఇప్పటికీ జాప్యం జరుగుతోందని ఆరోపించారు. డిసెంబరు ఎనిమిదవ తేదీ భవిష్యత్తు కార్యాచరణను నిర్ణయిస్తామని ఎస్కెఎం ప్రకటించింది. ఈనెల 19వ తేదీ ఫతేదివస్ లేదా విజయోత్సవ దినంగా పరిగణిస్తారని, కేంద్రం ఆరోజే కొత్త వ్యవసాయ చట్టాలను రద్దుచేస్తామని ప్రకటించిందని, రైతుల నిరవధిక ఉద్యమంతోనే కేంద్రంప్రకటించినందున 19వ తేదీని విజయోత్సవదినంగా దేశవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సమాఖ్యనేత దర్శన్‌పాల్ వెల్లడించారు. లోక్‌సభ, రాజ్యసభ ఎంపిలు, అన్ని రాజకీయ పార్టీల కార్యాలయాల వద్దకు రైతుల ర్యాలీలునిర్వహిస్తారని, వచ్చేనెల 1నుంచి 11వ తేదీవరకూ ఈ ర్యాలీలు కొనసాగుతాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తమకు లిఃతపూర్వకంగా ఇచిచన హామీలను కూడా కావాలనే పెండింగ్‌లో ఉంచిందని ప్రభుత్వ హామీ మేరకే డిసెంబరు 9వ తేదీన ఉద్యమాన్ని నిలిపివేసినట్లు ఆయన తెలిపారు. ఇప్పటివరకూ కనీసమద్దతుధరపై కమిటీని ఏర్పాటు చేయడం కానీ లేదా రైతులు, రైతునేతలపై నమోదుచేసిన అక్రమ కేసులనెత్తివేయడం జరగలేదని ఆయన ఆరోపించారు. కనీసమద్దతు ధరకు చట్ట బద్ధత కల్పించాలని ప్రభుత్వం అంగీకరించాలన్నారు.

# రిపబ్లికన్ల పట్టుపెరగడంతో భవిష్యత్తుపై నాన్సీపెలోసి వ్యూహాలు
### తన నిర్ణయాలను వెల్లడించనున్న ప్రతినిధులసభ స్పీకర్



**వాషింగ్టన్, నవంబరు 17:** అమెరికా చట్టసభల స్పీకర్ నాన్సీపెలోసీ తన రాజకీయభవిష్యత్తుకు కసరత్తులు చేస్తున్నారు. ప్రతినిధులసభపై గ్రాండ్ ఓల్డ్‌పార్టీ రిపబ్లికన్లు పట్టుసాధించడం, డెమొక్రాట్లకు స్వల్పంగా ఆధిక్యత తగ్గడంతో నాన్సీపెలోసీ మరోసారి స్పీకర్ అయ్యే అవకాశం ఉంటుందా లేక పక్కకు తప్పుకుంటారా అన్నది ఇపుడు చర్చనీయాంశం కావడంతో నాన్సీ ఇపుడు తన వ్యూహాలకు పదునుపెట్టారు. డెమొక్రాట్ నేతగా నాన్సీపెలోసీని రిపబ్లికన్లు కొనసాగేందుకు సుముఖత వ్యక్తంచేస్తారా లేదా అన్నదే ఇపుడు తేలాల్సి ఉంది. తనభర్తపై పాశవికంగా జరిగిన దాడి తర్వాత జరిగిన మధ్యంతర ఎన్నికల్లో రిపబ్లికన్లు స్వల్ప ఆధిక్యత సాధించడంతో నాన్సీపెలోసీ స్పీకర్ పదవి కొనసాగుతుందా లేదా అన్నది అంతుబట్టకుండా ఉంది. చట్టసభల్లో రిపబ్లికన్ల పట్టుపెరగడంతో మరో సారి నాన్సీపెలోసీ కొనసాగుతారా లేక పక్కకువెళతారా అన్నది ఇపుడు అంతుబట్టకుండా ఉంది. ఆమె తన సన్నిహితులకు, శ్రేయోభిలాషులకు తన భవిష్యత్తుకార్యాచరణను వెల్లడించనున్నట్లు పెలోసీ ప్రతినిధి డ్రూ హ్యామ్మిల్ తెలిపారు. చట్టసభల్లో సమీకరణలు మారిన తర్వాత ఆమెకు సన్నిహితులు, బంధువులు, మద్దతుదారులనుంచి అనేక ఫోన్‌కాల్స్ వచ్చినట్లు హామ్మిల్ తెలిపారు. కాలిఫోర్నియానుంచి ఎన్నికైన డెమొక్రాట్ అభ్యర్థిగా నాన్సీ పెలోసీ అమెరికా చరిత్రలోనే చట్టసభలకు మొట్టమొదటి మహిళా స్పీకర్‌గా ఎన్నికయ్యారు. అంతేకాకుండా డెమొక్రాట్‌పార్టీలో వచ్చేనెలలో జరిగే ఎన్నికలను సైతం ప్రభావితంచేస్తుందని నిపుణుల అంచనా. ప్రతినిధులసభలో మైనార్టీపార్టీగా నిర్వహించేపాత్రపైనా పార్టీలో చర్చజరగనున్నది. 1987లో చట్టసభకు ఎన్నికైన స్పీకర్ పెలోసీపై రిపబ్లికన్లు తరచూ చులకనచేయడం కూడా కొనసాగింది.

## 64.17 కోట్లకుపెరిగిన ప్రపంచ వైరస్ బాధితులు
## 66.20 కోట్లకు చేరుకున్న మృతులు

**జెనీవా, నవంబరు 17:** ప్రపంచదేశాల్లో కరోనాకేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. గురువారం నాటికిప్రపంచ వ్యాప్తంగా 64.17 కోట్లమందికికరోనాసోకి వారిలో 66.20 లక్షలమందిచనిపోయారు. మరో 35,951 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 62.11కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.39 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.63 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.53 లక్షలమందిచనిపోయారు. మరో 7621 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.06 కోట్లకుపైగా నమోదుకాగా మరో 37.25 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.85 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.59 లక్షలమంది చనిపోయారు. మరో 7933 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.40 కోట్లకుపైగా నమోదుకాగా మరో 29.55 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.66 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 14.94 లక్షలమంది చనిపోయారు. మరో 9323 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 18.89 కోట్లకుపైగా నమోదుకాగా మరో 62.36 లక్షలమంది ఇప్పటికీ మృత్యుతుతో పోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.46 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.34 లక్షలమందిచనిపోయారు. మరో 10,108 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.29 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3,41,882 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా 2,57,984 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,23,616 మందిపరిస్థితి విషమించింది. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనాకేసులుంటే వారిలో 21,916 మందిచనిపోయారు.

# సావర్కర్‌పై రాహుల్ వ్యాఖ్యలు సమర్థించను: ఉద్ధవ్



**ముంబై, నవంబరు 17:** విడి సావర్కర్ అంటే తమకు అపార గౌరవం ఉందని మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే అన్నారు. అలాంటి వ్యక్తిపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను సమర్థించబోనని తెలిపారు. అదే సమయంలో బిజెపిపైనా విమర్శలు చేశారు. స్వాతంత్ర్య సమరయోధుడైన సావర్కర్‌కు కేంద్రం ఎందుకు భారత రత్న ఇవ్వడం లేదని ప్రశ్నించారు. 'భారత్ జోడోయాత్ర' లో భాగంగా వాసిం జిల్లాలో నిర్వహించిన ఓ సభలో రాహుల్ గాంధీ సావర్కర్‌పై విమర్శలు చేశారు. భారతీయ జనతా పార్టీకీ, ఆరెస్సెస్‌కు ఆయనో చిహ్నమని పేర్కొన్నారు. అండమాన్ జైల్లో 2-3యేళ్ల పాటు ఉన్న సావర్కర్, క్షమాభిక్ష కోరుతూ బ్రిటిష్ వారికి అర్జీలు పెట్టుకున్నారని అన్నారు. సావర్కర్ గొప్ప ధైర్యసాహసాలు కలిగిన వ్యక్తి అంటూ ఆయనే వేరే పేరుతో పుస్తకాలు రాశారని పేర్కొన్నారు. బ్రిటిషర్ల నుంచి పింఛన్ తీసుకుంటూ కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పనిచేశారంటూ రాహుల్ విమర్శలు గుప్పించారు. దీనిపై బిజెపి మండిపడింది. చరిత్రను రాహుల్ గాంధీ వక్రీకరిస్తున్నారంటూ మహారాష్ట్ర డిప్యూటీ సిఎం ఫడణవీస్ తప్పుబట్టారు. అలాంటి వ్యక్తితో కలిసి కొందరు యాత్రల్లో పాల్గొంటున్నారని శివసేనను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. బాల్ థాక్రే ఆశయాలకు వ్యతిరేకంగా ఉద్ధవ్ పనిచేస్తున్నారని దుయ్యబట్టారు. ఈ వ్యవహారంపై ఉద్ధవ్ ఠాక్రే స్పందించారు. రాహుల్ చేసిన ఈ వ్యాఖ్యలను తప్పుబట్టారు. సావర్కర్‌పై ఆయన వ్యాఖ్యలను అంగీకరించబోనని చెప్పారు. సావర్కర్‌పై ఆయన వ్యాఖ్యలను అంగీకరించబోనని చెప్పారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 626, ఇద్దరు మృతి
## దేశంలో మొత్తం కరోనా బాధితుల సంఖ్య 4,46,67,311

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబర్17:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 626 కేసులు నమోదయ్యాయి. ఇద్దరు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,67,311కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటివరకు 4,41,29,590మంది కోలుకోగా 7175 మంది దేశంలోని ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందిన వారు 5,30,546కు చేరినట్లు చెప్పారు.

# కువైట్‌లో ఏడుగురికి సామూహిక మరణశిక్ష

**కువైట్‌సిటీ, నవంబరు 17:** మరణశిక్షల అమలుపైప్రపంచవ్యాప్తంగా భిన్నస్వరాలు వినిపిస్తున్న తరుణంలో కొన్నిదేశాలు ఇప్పటికీ తమ చట్టాలప్రకారం వాటిని అమలుచేస్తూనే ఉన్నాయి. ఈ క్రమంలో అత్యంత అరుదుగా సంభవించే సామూహిక మరణశిక్షలను కువైట్ తాజాగా అమలుచేసింది. హత్యలతోపాటు వివిధ కేసుల్లో దోషులుగా తేలిన ఏడుగురు ఖైదీలకు కువైట్‌కేంద్ర కారాగారంలో మరణశిక్షను అమలుచేసింది. సామూహిక మరణశిక్షను విధించినవారిలోముగ్గురు కువైట్‌కు చెందిన పురుషులు. ఒక కువైట్‌మహిళ ఉన్నారు. వీరితోపాటు సిరియా, పాకిస్థాన్‌కు చెందిన ఇద్దరుపురుషులు, ఇథియోపియాకు చెందిన మరో మహిళ ఉన్నట్లు అధికారిక మీడియా కునా వెల్లడించింది. అయితే ఏ విధానంలో వారికి మరణశిక్ష అమలుచేసారనే అంశంపై స్పష్టత రాలేదు. సాధారణంగా అక్కడ ఉరితీసే పద్ధతిని పాటిస్తారు. మరణశిక్ష పడిన దోషులను సైనికులతో కాల్చిచంపే విధాన ంకూడా సౌదీ అమలుచేస్తోంది. కువైట్‌లోమరణదండన అరుదనే చెప్పాలి. 2017నుంచి ఇప్పటివరకూ ఒక్క మరణశిక్ష కూడా అమలుకాలేదు. ఆ ఏడాది ఒకేసారి ఏడుగురికి మరణశిక్ష పడింది. అందులో కువైట్‌లో అధికారంలో ఉన్నవారి కుటుంబసభ్యుడు కూడా ఉన్నారు. అంతకుముందు 2013లో ముగ్గురికి మరణశిక్షను అమలుచేసారు. అయితే కువైట్‌లో సామూహిక మరణ శిక్షలను అమలుచేయడాన్ని యూరోపియన్ యూనియన్ తప్పుపట్టింది. ఈ చర్యలవల్ల వీసాలేకుండా యూరోపియన్ యూనియన్‌లో పర్యటించేవారి జాబితాలో కువైట్‌పేరు కోల్పోయే ప్రమాదం ఉందని స్పష్టంచేసింది. ఈ విధానంపై యూరోపియన్ పార్లమెంట్ ఓటింగ్‌నిర్వహించే ఒకరోజు ముందే సామూహిక మరణశిక్షలు అమలుచేయడంతో యూరోపియన్ యూనియన్ ఈచర్యలపై తీవ్ర నిరసన వ్యక్తంచేసింది.

# వికేంద్రీకరణకు మద్దతుగా రాయలసీమ వాసుల ర్యాలీలు, దీక్షలు

## వికేంద్రీకరణతో అన్ని ప్రాంతాలు సమాన అభివృద్ధి

## సామాజిక మాధ్యమాల్లో విజయసాయిరెడ్డి

**ప్రభాతవార్త, విశాఖపట్నం:** తెలుగుదేశం అధినేత చంద్రబాబు సానుభూతి కార్డుతో ఆంధ్రుల మనసులు గెలుచుకోలేరని వైయస్ఆర్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంపి విజయసాయిరెడ్డి అన్నారు. సోషల్ మీడియా వేదికగా విజయసాయిరెడ్డి ఒక ప్రకటనను విడుదల చేశారు. నాకు 2024 అసెంబ్లీ ఎన్నికలే చివరి ఎన్నికలు, అప్పుడు నన్ను గెలిపించి పంపితేనే నేను రాజకీయాల్లో ఉంటాను అంటూ మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు కర్నూలు జిల్లా పర్యటనలో ప్రజలను వేడుకున్న తీరు తెలుగుదేశం రాజకీయ భవితవ్యానికి సంకేతమని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో నాకు అధికారం అప్పగించకపోతే నేను శాశ్వతంగా ఇంట్లోనే కూర్చుంటా అనే తీరులో మాజీ హైటెక్ ముఖ్యమంత్రి అఃలాంధ్ర ప్రజానీకాన్ని బతిమాలుకుంటూ బెదిరించడం అం ధ్రప్రదేశ్ పౌరులను దిగ్భ్రాంతి కలిగిస్తోందన్నారు. 1978 నుంచీ క్రియాశీల ఎన్నికల్లో రాజకీయాల్లో కొనసాగుతున్న కుప్పం ఎమ్మెల్యేగారు పొరుగున ఉన్నతమిళనాడు రాజకీయాల నుంచి ఎంతో కొంత నేర్చుకుంటే ఆయనకూ, ఆయన పార్టీకి మంచిదని అన్నారు.



ఎందుకంటే ప్రజల సానుభూతి కార్డునుగాని లేదా లూజర్ కార్డును గాని ముఖ్యమంత్రి పదవి వెలగబెట్టిన నాయకుడు జనం ముందు బయటకు తీస్తే ఓటర్లు మెచ్చరని చెప్పారు. అంతేకాదు, ఈ ప్రాంతీయపక్షం అధినేతకు ఆత్మవిశ్వాసం లేదంటూ ఈసడించుకుంటారు. ఈ సందర్భంగా తమిళనాడు రాజకీయ దగ్గజం, ప్రస్తుత ముఖ్యమంత్రి ఎంకె. స్టాలిన్ తండ్రి ఎం. కరుణానిధి గారి గురించి గుర్తు చేసుకుందాం. వరుసగా మూడు ఎన్నికల్లో ఓడినా కరుణానిధి బీద అరుపులు అరవలేదు అని గుర్తుచేశారు. 1969-76 మధ్యలో దాదాపు 7 సంవత్సరాలు తమిళనాడు సీఎంగా ఉన్న కరుణానిధి వరుసగా 1977, 1980, 1986 ఎన్నికల్లో ఓడిపోయారు. అంటే ఆయన నేతృత్వంలోని ద్రావిడ మున్నేట్ర కజగం పరాజయం పాలయింది. చివరికి నాలుగో ప్రయత్నంలో ఆయన పార్టీ 1989 జనవరి ఎన్నికల్లో విజయం సాధించింది. కరుణానిధి 13ఏళ్ళ తర్వాత మళ్లీ ముఖ్యమంత్రి పీఠం ఎక్కారు. అంతేగాని చంద్రబాబు మాదిరిగా తాను ఓడిపోయిన ఏ అసెంబ్లీ ఎన్నికల ముందు, నాకివి చివరి అసెంబ్లీ ఎన్నికలు నాపార్టీని గెలిపించి నన్ను సీఎం ను చేస్తే నేను రాజకీఆయల్లో ఉంటా.. లేకపోతే ఇంట్లో కూర్చుంటా అని తమిళ ప్రజలను వేడుకోలేదు. బెదిరించలేదు. పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలోఓటమి ఎందురైనా నిరాశ చెందని నాయకులనే ప్రజలు ఇష్టపడతారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా ఉన్న దివంగత జననేత వైయస్ఆర్ రాజశేఖర్‌రెడ్డి 1999 ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడినా నిరంతరం జనం మధ్యనే ఉన్నారన్నారు. 2004లో ముఖ్యమంత్రి అయ్యాక ఐదేళ్ళు పదవిలో కొనసాగి 2009 ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించి మళ్లీ సీఎం అయ్యారు. అంతేగాని ఆయన 2003లో చేసిన పాదయాత్రలో ఎక్కడా నాకు ఇవే చివరి ఎన్నికలు అనలేదు. జనం సానుభూతి కోసం ప్రయత్నించలేదు. దివంగత నేతల కరుణానిధి, రాజశేఖరరెడ్డి రాజకీయ జీవిత చరిత్రలు టీడీపీ అధినేత ఇప్పుడైనా చదివి, సరైన మార్గంలో ముందుకు పోవడం నేర్చుకోవాలని విజయసాయిరెడ్డి హితవు పలికారు. వికేంద్రీకరణతోనే అన్నిప్రాంతాలకు సమాన అభివృద్ధి సాధ్యపడుతుందని ఈ దిశగా చర్యలను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి యజ్ఞంలా చేపడుతున్నారని విజయసాయిరెడి పేర్కొన్నారు. వికేంద్రీకరణ రాయలసీమ అభివృద్ధికి దిక్సూచి అని సీమ ప్రజానీకం ర్యాలీలు, దీక్షలు, సమావేశాల ద్వారా చాటిచెప్పారని అన్నారు శ్రీబాగ్ ఒడంబడికకు 85 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా సీమవ్యాప్తంగా ర్యాలీలు, మానవహారాలు, రౌండ్ టేబుల్ సమావేశాలు, చర్చా కార్యక్రమాలు, సత్యాగ్రహ దీటలు నిర్వహించారు. భవిష్యత్‌లో వేర్పాటువాదం రాకుండా పాలనా వికేంద్రీకరణ ద్వారా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలనూ అభివృద్ధి చేయాలన్న సీఎం జగన్ సంకల్పానికి పెద్ద ఎత్తున మద్దతు పలికారని అన్నారు. జీ 20 దేశాల సదస్సులో ప్రధాని మోదీ అంతర్జాతీయ స్థాయిలో భారతదేశం సత్తాను సాధించిన విజయాలను ప్రపంచదేశాలకు వివరించారని విజయసాయిరెడ్డి అన్నారు. ప్రపంచంలో 5వ అతిపెద్ద ధనిక దేశంగా గుర్తింపు పొందిన భారతదేశపు ప్రధాని నరేం ద్ర మోదీ 140 కోట్ల ప్రజలకు ప్రతినిధిగా సదస్సులో ఏమి చెబుతారో అని ప్రపంచ దేశాలు ఉత్సుకతో ఎదురుచూశాయని అన్నారు. చంద్రబాబుకు రానున్న 2024 ఎన్నికలే చివరి ఎన్నికలని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. 2019 లో బైబై బాబు చెప్పిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు 204 ఎన్నికల్లో బాబుకు గుడ్ బై చెబుతారని అన్నారు.

# ప్రపంచ టెలికమ్యూనికేషన్‌రంగంలో మహిళల ప్రతిభ

## టెక్నాలజీ అభివృద్ధిలో దేశాలన్నీ భారత్‌వైపు చూస్తున్నాయి! -కుగ్రామం నుంచి ప్రపంచదేశాల జాబితాలోకి.. - ఆర్‌ఆర్‌బి సభ్యురాలిగా రేవతి ఎంపిక



భారతదేశం తరపున ఆర్‌ఆర్‌బి సభ్యురాలిగా ఎంపికైన రేవతిని సత్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీనాయుడు తదితరులు

**తొట్టంబేడు, నవంబర్ 17 ప్రభాతవార్త** ప్రపంచ దేశాల్లో సంచలనాలకు తిరుపతి జిల్లాలోని తూర్పు మండలాలు పెట్టింది పేరు. కంప్యూటర్ మాంత్రికుడు సముద్రాల బాబూ శ్రీకాళహస్తికి సుమారు పది కిలో మీటర్ల దూరంలోని కాటూరు గ్రామానికి చెందిన వారు. అలాగే దోమల నివారణకు ఆకు పసర్లతో తయారు చేసిన వారు గ్రామానికి చెందిన యువకులే. ఇలా ఈ ప్రాంతంలోని ఎందరో మేధావులు ప్రపంచ దేశాల్లో గుర్తింపు పొందుతూ భారత దేశ ఖ్యాతినే కాక, శ్రీకాళహస్తి పేరు ప్రతిష్టలను ఇనుమడింపజేస్తున్నారు. ఇక ప్రస్తుతం టెక్నాలజీ రంగంలో రాణించి ప్రపంచదేశాల సమావేశంలో ఎన్నికై భారత దేశ పేరు ప్రఖ్యాతులను ఇనుమడింపజేసింది రేవతి. ఈ సందర్భంగా చిన్నకనపర్తి గ్రామానికి విచ్చేసిన ఆమె ఆత్మీయ సభలో మాట్లాడుతూ టెక్నాలజీ అభివృద్ధిలో ప్రపంచంలోని చిన్న, పెద్దదేశాలన్నీ భారతదేశం వైపు చూస్తున్నాయని భారతదేశం నుంచి ప్రపంచ టెలికమ్యూనికేషన్స్ యూనియన్ రంగంలో రేడియో రెగ్యురేటరీ సభ్యురాలు(ఆర్‌ఆర్‌బి)గా ఎంపికైన మన్నేపల్లి.రేవతి అన్నారు. ప్రపంచంలోని అక్టోబర్ 2న రుమానియాలో జరిగిన ఎన్నికల్లో 180 ప్రపంచ దేశాలు పాల్గొన్న ఎన్నికల్లో తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం చిన్నకనపర్తి గ్రామానికి చెందిన కోడలు మన్నేపల్లి.రేవతి 139 ఓట్లు సాధించి భారతదేశ ప్రతిష్టను పెంచి తొలిమహిళగా నిలిచారు. ఈనేపథ్యంలో గురువారం తన అత్తగారిల్లు తొట్టంబేడు మండలం చిన్నకనపర్తి గ్రామానికి చెందిన మన్నేపల్లి రేవతి మాట్లాడుతూ నెల్లూరు జిల్లాకు కొండాపురంలో ఓవ్యవసాయ కుటుంబంలో పుట్టింది. ప్రాథమిక, ప్రాథమికోన్నత విద్యాభ్యాసం తర్వాత డిప్లొమాలో బంగారు పతకం సాధించానని ముందుప్రణాళిక రూపకల్పనతో జెఎన్‌టియులో బి.టెక్‌పూర్తిచేసి ఇక్కడ కూడా బంగారు పతకాన్ని సాధించింది. అనంతరం తన తెలివితేటలతో ఇస్రోలో ఉద్యోగం పొందింది. 1996లో జాయింట్ టెలికమ్యూనికేషన్స్ ఉద్యోగం సాధించి అక్కడి నుంచి అంచెలంచెలుగా ఎదిగి ప్రస్తుతం న్యూఢిల్లీలోని మినిస్టరీ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్‌లో సుమారు 14సంవత్సరాలుగా పనిచేసి రికార్డు సాధించానన్నారు. ఇక్కడ చేసిన ప్రాజెక్టు పనులను గుర్తించిన ప్రధాని, కేంద్రమంత్రులు,ఆమెను ప్రపంచదేశాలు పాల్గొనే టెలికమ్యూనికేషన్స్ రంగంలో ప్రపంచదేశాలు నుంచి పాల్గొనే వ్యక్తుల్లో తొలిమహిళగా బరిలోకి దించింది. ప్రపంచ దేశాలు పాల్గొంటున్న రేడియో రెగ్యురేటరీ సభ్యురాలుగా ఎంపికచేసేందుకు తనను భారతదేశం నుంచి ప్రధానిమోడీ, కేంద్రమంత్రులు ఎంపికచేసి పంపారని, 50 దేశాల రీజియన్‌లో ఆసియా, ఫసిఫిక్, ఆస్ట్రోనేషియా పాల్గొన్నాయని అయితే 2014లో ఇండియా ఈపోటీల్లో ఓడిపోయిందని తర్వాత 2018లో పోటీచేయలేదని ఆమె తెలిపారు. నాలుగేళ్ళ అనంతరం 2022లో తనపై నమ్మకంతో పోటీకి పంపారని వివరించారు. దీంతో తనకు ప్రపంచ దేశాల నుంచి వచ్చిన సభ్యులందరు భారత్ తరపున తొలిసారి తనకు ఓటువేసి గెలిపించారన్నారు. 180దేశాలు ఓట్లు వేయాల్సి ఉందని అయితే అభివృద్ధి చెందిన దేశాలన్నీ భారతదేశం వైపు చూస్తున్నాయని అయితే దేశానికి చెందిన వారికి ఎంపికచేస్తే మనకేంటని కొన్ని దేశాలు అనుకుంటున్నాయని అయితే భారతదేశం అన్ని దేశాలకు సహకారం అందిస్తుందన్న నమ్మకంతో తనకు ఓట్లు వేశారని ఆమె అభిప్రాయపడ్డారు. తనకు 1999లో తనకు గోగినేని మహేష్‌తో వివాహం అయ్యిందని తనకు అమ్మగారిల్లుతో పాటు అత్తగారిల్లు ఎంతో బాగుటుందన్నారు. ఉమ్మడికుటుంబంలో ఎంతో సంతోషంగా ఉండేవారమని తెలిపారు. టెక్నికల్‌గా ఏదైనా ఇబ్బందులు ఉంటే ప్రపంచదేశాలన్నీ స్విర్జల్యాండ్‌లోని జెనీవాలో ప్రతినిధులు హాజరవుతారన్నారు. కొత్తగా ఎన్నికైన కమిటీలో 12మంది సభ్యులు ఉంటారని వివరించారు. తనపై దేశ ప్రధాని, కేంద్రమంత్రులు ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా టెక్నాలజీని అభివృద్ధి చేసే విషయంలో ముందుకురాణిస్తామన్నారు. ఆకాశమే హద్దుగా ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని ఆమె ఆకాంక్షించారు. తన భర్త మహేష్ సహకారంతో ముందుకెళ్తున్నానని పెద్ద కుమార్తె బిటెక్ పూర్తిచేసి ప్రస్తుతం జపాన్‌లో ఉద్యోగం చేస్తోందని, చిన్న కుమార్తె బిటెక్ చదువుతోందన్నారు.

# పోలండ్ క్షిపణి మాది కాదు: జెలెన్‌స్కీ

**కీవ్, నవంబరు 17:** నాటో సభ్యదేశమైన పోలండ్ సరిహద్దుల్లోని షెవాడో గ్రామంపై క్షిపణి దాడి ఘటనలో తమను నిందించడం సరికాదని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ అన్నారు. ఆ క్షిపణి తమది కానే కాదని స్పష్టం చేశారు. ఇండోనేషియాలోని బాలి వేదికగా జీ20 దేశాల సదస్సు జరుగుతుండగా ఉక్రెయిన్‌పై రష్యా క్షిపణులతో విరుచుకుపడిన విషయం తెలిసిందే. ఈ సమయంలోనే ఉక్రెయిన్ సరిహద్దు దేశమైన పోలండ్ శివారులోని షెవాడో గ్రామంపై ఓ క్షిపణి కూలి ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. ఇది రష్యా ప్రయోగించిన క్షిపణే అని తొలుత ప్రచారం జరగడంతో ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకు న్నాయి. అయితే అది రష్యా నుంచి వచ్చింది కాదని ఆ తర్వాత ప్రాథమికంగా తేలింది. దీనిపై పోలండ్ అధ్యక్షుడు ఆండ్రెజ్ దుడా మాట్లాడుతూ రష్యా దాడులకు ప్రతిగా ఉక్రెయిన్ ప్రయోగించిన క్షిపణుల్లో ఒకటి దురదృష్టవశాత్తూ తమ భూభాగంలో పడిందని, ఇది కావాలని చేసింది కాదని తెలిపారు. ఈ క్రమంలోనే నాటో చీఫ్ జెన్స్ స్టోలెన్‌బర్గ్ స్పందిస్తూ ఉక్రెయిన్‌పై విమర్శలు చేశారు. కీవ్ ఎయిర్ డిఫెన్స్ క్షిపణుల వల్లే పోలండ్ ఘటన జరిగిందని అన్నారు. అయితే దీనిపై జెలెన్‌స్కీ తాజాగా స్పందించారు. అది మా క్షిపణి కాదని టాప్ కమాండర్లు నాకు స్పష్టం చెప్పారు.

ఈ ఘటనకు ఉక్రెయిన్‌ను నిందించడం సరికాదు. అయితే నిజానిజాలను తెలుసుకునేందుకు క్షిపణి పేలిన ప్రాంతంలో దర్యాప్తు జరిపేందుకు ఉక్రెయిన్ అధికారులకు అనుమతినివ్వాలని కోరుతున్నా అని జెలెన్‌స్కీ తెలిపారు. కాగా పోలండ్‌లో పడిన క్షిపణి సోవియట్ కాలం నాటిది.

# హౌసింగ్ లే అవుట్‌లలో ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

## స్పందన వినతులను సకాలంలో పరిష్కరించాలి

## - గృహ నిర్మాణ స్పెషల్ సి.ఎస్.అజయ్ జైన్

**తిరుపతిరూరల్, నవంబర్ 17 ప్రభాతవార్త:** స్పందన వినతులను సకాలంలో పరిష్కరించాలని, గడప గడపకు మన ప్రభుత్వ మంజూరైన పనులను సత్వరమే ప్రారంభించి వేగవంతం



చేయాలని గృహ నిర్మాణ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ అజయ్ జైన్ పేర్కొన్నారు. హౌసింగ్ లే అవుట్‌లలో ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. గురువారం అమరావతి నుండి స్పెషల్ సి.ఎస్. అజయ్ జైన్, పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ ప్రిన్సిఫల్ సెక్రటరి గోపాలకృష్ణ ద్వివేది కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వర్చువల్ విధానంలో పలు అంశాలపై సమీక్ష నిర్వహించగా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జె.సి. డికె బాలాజీ, సంబంధిత అధికారులు హాజరయ్యారు. ఛీఫ్ సెక్రటరీ మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం వినతులను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని, నవరత్నాలు పేదలందరికి ఇళ్ల పథకంలో భాగంగా జగనన్న కాలనీలలో ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. హౌసింగ్ లే -అవుట్‌లలో అన్ని మౌళిక వసతులు కల్పించి నిర్దేశించిన గడువులోపల పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. జగనన్నతోడు ఫేస్-5కు సంబంధించి మెప్మా అధికారులు జాబిత సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో ఖాళీగా ఉన్న వాలంటీర్ల పోస్టులను భర్తీ చేయాలన్నారు. వైయస్సార్ కళ్యాణమస్తు, షాదీ తోఫా అంశాలపై దృష్టి పెట్టాలన్నారు. ఈ నెల 18.19 తేదీలలో రెండోవ ఫేజ్ క్యాంపులు, మూడోవ ఫేస్ ఈనెల 23,24, 25 తేదీలలో ఆధార్ క్యాంపులు జరిపి, మార్పులు, చేర్పులు ఉంటే సవరణలు పూర్తి అయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సమీక్షలో శానిటేషన్, త్రాగునీరు తదితర అంశాలపై ప్రిన్సిపల్ సెక్రటరీ పిఆర్ అండ్ ఆర్ డి సమీక్షించి దిశా నిర్దేశం చేసారు.

అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ ఈనెల 18,19వ తేదీలలో రెండోవ ఫేజ్ క్యాంపులు, మూడోవ ఫేజ్ 23,24, 25 తేదీలలో ఆధార్ క్యాంపులు జరిపి, మార్పులు, చేర్పులు ఉంటే సవరణలు పూర్తయ్యేలా ఎంపిడిఓ లు, మునిసిఫల్ కమీషనర్స్ చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో సర్వే ఏడి జయరాజ్, జిల్లా ప్లానింగ్, స్టాటికల్స్ అధికారి అశోక్‌కుమార్, డిఎల్‌డిఓ సుశీలాదేవి, డిఇఓ శేఖర్, జిల్లా మహిళ శిశు సంక్షేమశాఖ అధికారిణి జయలక్ష్మి, హౌసింగ్ పిడి చంద్రశేఖర్‌బాబు, మెప్మా పిడి రాధమ్మ, డిఎంహెచ్ఓ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# అనుమానంతో భార్యను కడతేర్చిన కసాయి



స్వాతి (ఫైల్‌ఫోటో)

**తెనాలి, నవంబర్ 17, ప్రభాతవార్త:** జీవితాంతం తోడుగా ఉంటానని వివాహం చేసుకుని 17ఏళ్లపాటు కాపురం చేసిన భర్త చెడుఅలవాట్లకు బానిసై భార్యపై అనుమానంతో ఆమెపై కత్తితోదాడిచేసి హతమార్చిన సంఘటన తెనాలిలో సంచలనం రేపింది.టూటౌన్ సిఐ ఎస్.వెంకట్రావు చెప్పిన వివరాల ప్రకారం.. కాకర్ల స్వాతి (34) వెంకట వెంకట కోటయ్యను 17 ఏళ్ల క్రితం వివాహం చేసుకుంది.. అంతేకాదు కట్నం కూడ ఇచ్చి పెద్దలు వివాహం జరిపించారు.. తర్వాత వారికి ఇరువురు సంతానం కలిగారని తెలిపారు. లారీ డ్రైవర్‌గా పనిచేసే వెంకట కోటయ్య తన భార్యపై అనుమానం పెంచుకుని, ఆమెను హతమార్చేందుకు ఎదురు చూస్తున్నాడని, గురువారం గాంధీచౌక్ సమీపంలోని స్వాతి బ్యూటీ పార్లల్‌లో ఉండగా, ఆమెను అత్యంత దారుణంగా హతమార్చాడని, పరిమి వెంకటేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. స్వాతి మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టమ్ నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని తెలిపారు .ఈ కేసును అన్నికోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్టు సిఐ తెలిపారు. కాగా నిందితుడు తాలూకా పోలీసు స్టేషన్ వద్ద లొంగిపోయినట్టు ఆయన తెలిపారు.

# విద్యార్థులు ప్రపంచస్థాయిలో పోటీ పడాలన్నదే సీఎం జగన్ సంకల్పం: ఎమ్మెల్యే శ్రీదేవి

**తుళ్లూరు, నవంబర్17, ప్రభాతవార్తః**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పిల్లలందరూ మంచి చదువులు చదవాలని, ప్రపంచస్థాయిలో పోటీ పడాలన్నది సీఎం జగన్ సంకల్పమని తాడికొండ ఎమ్మెల్యే డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి అన్నారు. గురువారం గుంటూరులోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీదేవి నియోజకవర్గ పరిధిలోని ఎంఈవోలతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నాడు-నేడు కార్యక్రమాన్ని చేపట్టి బడుల రూపురేఖల్ని మారుస్తున్నారన్నారు. పిల్లలు ఆహ్లాదకర వాతావరణంలో మంచి చదువులు చదివేలా పలు సంస్కరణలు చేపట్టారన్నారు. బడి మానేసిన పిల్లల్ని తిరిగి బడి బాట పట్టించేలా పలు చర్యలు చేపట్టామన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలోని వలంటీర్లు ఇంటింటి సర్వే నిర్వహించి పాఠశాల వయస్సు గల పిల్లలందరూ స్కూళ్లలో చేరారో లేదో పరిశీలిస్తున్నారన్నారు. ఎవరైనా పిల్లలు వరుసగా మూడు రోజులు బడికి హాజరుకాకపోతే తల్లిదండ్రులకు వలంటీర్లు ఫోన్ ద్వారా సందేశాలు పంపిస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి రుచి, నాణ్యమైన, శుచికరమైన మధ్యాహ్న భోజనం అందిచాలన్న ప్రధాన ఉద్దేశ్యంతో ప్రభుత్వం నూతన మెనూ ప్రవేశపెట్టిందన్నారు. ఈ సమావేశంలో తుళ్లూరు, మేడికొండూరు, ఫిరంగిపురం, తాడికొండ మండలాల ఎంఈవోలు పాల్గొన్నారు.

# 24న కృష్ణా నదీ యాజమాన్య బోర్డు జలాశయాల పర్యవేక్షక కమిటీ చివరి సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 17:** కృష్ణా నదీ యాజమాన్య బోర్డు జలాశయాల పర్యవేక్షణ కమిటీ(ఆర్‌ఎంసీ) చివరి సమావేశం ఈనెల 24న జరగనుంది. గతంలో నిర్ణయించిన మేరకు 24న కమిటీ 6వ,చివరి సమావేశం నిర్వహిస్తున్నట్లు బోర్డు తెలిపింది. ఈ మేరకు తెలంగాణ,ఏపీ అధికారులకు సమాచారం ఇచ్చారు. జల విద్యుత్ కేంద్రాల నిర్వహణ,వరద జలాలు, రూల్ కర్వ్ మార్గదర్శకాల ఖరారు కోసం ఆర్‌ఎంసీని కృష్ణా బోర్డు ఏర్పాటు చేసింది. గతంలో కమిటీ సమావేశమై కొన్ని అంశాలపై చర్చించింది. అయితే,గత రెండు సమావేశాలకు రెండు రాష్ట్రాల అధికారులు హాజరు కాలేదు. దీంతో ఇప్పటి వరకు చేసిన కసరత్తు ఆధారంగా రూపొందించిన నివేదిక ఖరారు,దానిపై సంతకాలు చేసేందుకు చివరి సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆర్‌ఎంసీ తెలిపింది. గతంలో అంగీకరించిన సిఫార్సులను కూడా సమావేశంలో సమీక్షించుకుని మరోసారి ఏకాభిప్రాయానికి రావొచ్చని పేర్కొంది. ఒకవేళ చివరి సమావేశానికి ఏ రాష్ట్రానికి సంబంధించిన సభ్యులు రాకపోయినా,భేటీలో ఏకాభిప్రాయం కుదరకపోయినా లక్ష్యాన్ని చేరుకోవడంలో ఆర్‌ఎంసీ విఫలమైనట్లు భావించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

# రాష్ట్రంలో తాజా కేసులు-39

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 17:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. గురువారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 39 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,40,975పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 7369 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,80,42,187మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,36,621మంది కోలుకోగా (99.48శాతం) గురువారం 30 మంది కోలుకున్నారు,మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 243కు చేరింది. గురువారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 21 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

# మతప్రబోధకుడికి 8,458 యేళ్ల జైలుశిక్ష!

**ఇస్తాంబుల్, నవంబరు 17:** ముస్లిం మతప్రబోధకుడు అద్నాన్ అక్తర్‌కు టర్కీలోని ఇస్తాంబుల్‌కోర్టు ఏకంగా 8658 సంవత్సరాల జైలుశిక్షను విధించింది. 66 ఏళ్ల అద్నాన్ అక్తర్ టివిషోలలో భారీ మేకప్, పొట్టిదుస్తులుధరించిన మహిళల మధ్య కూర్చుని చర్చలు కొనసాగించేవాడు. మహిళలపై లైంగిక దాడులు, మైనర్లపై లైంగిక వేధింపులు మోసం మిలిటరీపై గూఢచర్యం తదితర కేసుల్లో ఆయనకు గత ఏడాదే కోర్టు 1075 ఏళ్ల శిక్షను విధించింది. అయితే పైకోర్టు ఈ తీర్పును కొట్టివేసింది. ఇస్లాంబుల్ హైక్రిమినల్‌కోర్టు ఈకేసును పునర్విచారణచేసి ఆయనతోపాటు ఆయన అనుచరులు మరో పదిమందికి 8658 ఏళ్ల కారాగారశిక్షను విదించింది. 2018లో అక్తర్‌ను ఇస్తాంబుల్ భద్రతా అధికారులు అరెస్టుచేసారు.

# ఎమ్మెల్యేలకు ఎర కేసులో కరీంనగర్‌కు చెందిన శ్రీనివాస్‌కు సిట్ నోటీసు

## కేరళకు చెందిన తుషార్‌కు సైతం నోటీసులు జారీ చేసినట్లు సమాచారం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 17:** ఎమ్మెల్యేలకు ఎర కేసులో సిట్ అధికారులు దర్మాప్తు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా పలువురికి నోటీసులు జారీ చేశారు. కరీంనగర్‌కు చెందిన న్యాయవాది, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ బంధువు,అనుచరుడు బూసారపు శ్రీనివాస్‌కు సిట్ అధికారులు గురువారం 41ఏ సీఆర్‌పీసీ నోటీసు ఇచ్చారు. ఈనెల 21న ఉదయం 10-30 గంటలకు బంజారాహిల్స్‌లో ఉన్న కమాండ్ కంట్రోల్ కేంద్రంలోని సిట్ కార్యాలయంలో హాజరు కావాలని నోటీసులో పేర్కొన్నారు. దర్యాప్తునకు సహకరించాలని,తాను ఉపయోగించే సెల్‌ఫోన్‌ను సైతం తీసుకురావాలని చెప్పారు. దర్యాప్తును ప్రభావితం చేసే చర్యలకు పాల్పడొద్దని,విదేశాలకు వెళ్లొద్దని పోలీసులు పేర్కొన్నారు. ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో ఏ1గా ఉన్న రామచంద్ర భారతికి తిరుపతి నుంచి హైదరాబాద్‌కు శ్రీనివాస్ విమానం టికెట్ కొనుగోలు చేసినట్లు సిట్ అధికారులు అనుమానిస్తున్నారు. కేరళకు చెందిన తుషార్‌కు సైతం సిట్ అధికారులు నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. ఆయన్ను కూడా ఈనెల 21న విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నట్లు తెలిసింది. ఓ రాజకీయ పార్టీకి అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న తుషార్ 2019 లోక్‌సభ ఎన్నికల్లో రాహుల్‌గాంధీపై పోటీ చేసి ఓడిపోయారు. వయనాడ్ నియోజకవర్గం నుంచి ఎన్డీయే తఫున తుషార్ పోటీ చేశారు. మొయినాబాద్ తుషార్,బిఎల్ సంతోష్ పేరును తరచూ ప్రస్తావించారు. తుషార్‌కు రామచంద్ర భారతికి మధ్యవర్తిగా డాక్టర్ జగ్గుస్వామి వ్యవహరించినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. కేరళలోని ఓ ప్రముఖ ఆశ్రమానికి అనుసంధానంగా ఉన్న మెడికల్ కాలేజీలో జగ్గుస్వామి వైద్యుడిగా పనిచేస్తున్నట్టు సిగ్ అధికారులు గుర్తించారు. జగ్గుస్వామి కోసం కొచ్చితో పాటు కొల్లంలోనూ సోదాలు నిర్వహించారు. కానీ, ఆయన ఆచూకీ లభించలేదు.

జగ్గుస్వామిని ప్రశ్నిస్తే ఎమ్మెల్యేలకు ఎర కేసులో మరంత సమాచారం వస్తుందని భావిస్తున్నారు. దర్యాప్తులో భాగంగా సిట్ అధికారులు మరికొంత మందికి నోటీసులు జారీ చేసే అవకాశం ఉంది. కాగా, ఎమ్మెల్యేలకు ఎర కేసులో పోలీసులు మరో ఇద్దరిని ఢిల్లీలో అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. వీరిద్దరూ కేసులో ప్రథమ ముద్దాయిగా ఉన్న రామచంద్రభారతికి అత్యంత సన్నిహితులుగా చెబుతున్నారు. నిందితులు ఇచ్చిన ప్రాథమిక సమాచారం,కాల్‌డేటా ఆధారంగా ఫరీదాబాద్‌లో వీరిని అదుపులోకి తీసుకుంది.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**పెదకూరపాడు, నవంబర్ 17 ప్రభాతవార్త :** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఎంపిపి చాంద్‌బాషా అన్నారు. పెదకూరపాడు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో గురువారం నియోజకవర్గ స్థాయి క్రీడాకారుల ఎంపిక పోటీలను నిర్వహించారు. పోటీలను ఎంపిపి చాంద్‌బాషాతో పాటు మార్కెట్‌యార్డు డైరెక్టర్ సుభాని, ఎస్.ఐ. కృష్ణారావులు ప్రారంభించారు. క్రీడలు మానసిక ఉల్లాసం, దేహదారుఢ్యం పెంపొందిస్తాయన్నారు. అండర్-14, అండర్-17 బాలికల కబడ్డీ, వాలీబాల్ క్రీడా పోటీలలో జిల్లా జట్టుకు ఎంపిక చేసేందుకు పోటీలు జరుగుతున్నాయని పి.డి. పావులూరి శరత్‌బాబు, హెచ్‌ఎం. వీరాంజనేయరావులు తెలియజేశారు.



ఎంపిక పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

**19న జగనన్న క్రీడా సంబరాలు...** 19న జగనన్న క్రీడా సంబరాలు ఉదయం 9 గంటలకు పెదకూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు వ్యాయామ ఉపాధ్యాయులు పావులూరి శరత్‌బాబు తెలిపారు. 15 సంవత్సరాల వయస్సు ఉన్న క్రీడాకారులు పురుష, మహిళల విభాగంలో వాలీబాల్, కబడ్డీ క్రీడలలో పాల్గొనాలన్నారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపిన క్రీడాకారులకు రూ.50 లక్షల వరకు నగదు ప్రోత్సాహం ఇస్తామని తెలిపారు.

# రహదారికి మరమ్మత్తులు చేయించాలి

**సత్తెనపల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త :** పట్టణంలోని వావిలాల షాపింగ్ కాంప్లెక్స్ సమీపంలో గల రహదారి పూర్తి అస్తవ్యస్థంగా ఉందని వెంటనే మరమ్మత్తు పనులు చేయించాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్‌కు పేపర్ ప్రకటనల ద్వారా తెలియజేస్తున్నామన్నారు. గతంలో మున్సిపల్ కమిషనర్‌కు పలుమార్లు సమస్యను విన్నవిస్తూ వినపత్రం అందించినా ఇంతవరకు కార్యరూపం దాల్చలేదన్నారు. ద్విచక్ర వాహనదారులు, వృద్ధులు ఈ రహదారి వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే పనులు ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు దివ్వెల శ్రీనివాసరావు, నాయకులు గడ్డం శివశంకరరావు, చందోలు వెంకట మల్లిఖార్జునరావు, పులిపాటి వెంకటేశ్వర్లు, నల్లపాటి శ్రీనివాసరావు, కుంచనపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# నాడు - నేడు ఫేజ్-2 పనులను పరిశీలించిన ఎంఈఓ ఏకుల

**పెదకూరపాడు, నవంబర్ 17 ప్రభాతవార్త :** నాడు – నేడు ద్వారా కాశిపాడు గ్రామంలో చేపట్టిన పాఠశాల అదనపు గదుల నిర్మాణ పనులను ఎంఈఓ ఏకుల ప్రసాదరావు పరిశీలించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. మధ్యాహ్నం విద్యార్ధులకు అందిస్తున్న జగనన్న గోరుముద్దను రుచి చూశారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ప్రకాష్, ఉమామహేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి, ఈశ్వర్నాధ్, సిఆర్‌పి శివ పాల్గొన్నారు.



# ఆగ్రో సెల్ రైతు ప్రచార రథం ప్రారంభించిన సునీల్ వైష్ణవ

**సత్తెనపల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త :** రైతుల సలహాల కొరకు సత్తెనపల్లి మండలంలోని భీమవరం గ్రామంలో రైతు ప్రచార రథం ఆగ్రో సెల్ నేషనల్ హెడ్ సునీల్ వైష్ణవ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు పంటల గురించి ఏ విధంగా సాగు చేసుకోవాలో తెలిపారు. అలాగే ముందు ఏ విధంగా పిచికారి చేయాలో ఈ రైతు ప్రచార యాత్రలో రైతులకు తమ సిబ్బంది ద్వారా ప్రచారం చేస్తామన్నారు. ఏపి, తెలంగాణ హెడ్ కె.వెంకటేష్ మాట్లాడుతూ తమ పంటలను సంరక్షణ కోసం ఎరువులు, మందులను ఏ విధంగా వాడుకోవాలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ ఇన్‌ఛార్జి వి.సంజీవరెడ్డి, సత్తెనపల్లి ఏరియా ఎస్.ఓ.కే. బంగారుస్వామి,కడపఎస్ఓజైప్రశాంత్‌రెడ్డి,చిత్తూరుఎస్ఓఎస్.సుబ్రహ్మణ్యంతదితర సిబ్బంది పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన సిపిఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు

**పెదకూరపాడు, నవంబర్ 17 ప్రభాతవార్త :** నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం పెదకూరపాడు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోషకాలతో కూడిన ఆహారాన్ని విద్యార్థినీ విద్యార్థులకు అందించడం ఆనందదాయకమన్నారు. మిడ్ డే మీల్స్ నిర్వాహకులను అభినందించారు. విద్యార్థినీ విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చక్కగా చదివి మంచి విద్యను అభ్యసించాలని విద్యార్థినీ విద్యార్థులకు తెలిపారు. ఉపాధ్యాయులు క్రమశిక్షణతో కూడిన విద్యను విద్యార్థులకు అందిస్తున్నందుకు ప్రధానోపాధ్యాయులు వీరాంజనేయులు, ఉపాధ్యాయ బృందాన్ని శ్రీనివాసరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పరగటి రాజు, షేక్.ఘఫూర్, సుభాని తదితరులు పాల్గొన్నారు.



# శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు క్విజ్, దేశభక్తి గేయాల పోటీలు

**సత్తెనపల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త :** స్థానిక శాఖా గ్రంథాలయం నందు గురువారం 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా హైస్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు డ్రాయింగ్, క్విజ్, దేశభక్తి గేయాల పోటీలను నిర్వహించారు. వారోత్సవాల సందర్శనకు జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బత్తుల దేవానంద్ సెక్రటరీ చిన్నసాని శ్రీనివాసరెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సుగాలి హై స్కూల్, కేంద్రీయ విద్యాలయం, ప్రగతి స్కూల్ విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# విద్యార్థుల వ్యాసరచన పోటీల నిర్వహణ

**రాజుపాలెం, నవంబర్ 17 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాజుపాలెంలోని శాఖా గ్రంథాలయంలో 55వ జాతీయ వార్షికోత్సవాలలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్, నవోదయ హై స్కూల్ , కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల నుండి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బత్తుల దేవానంద్ తగు సూచనలు, సలహాలు ఇచ్చి గ్రంథాలయ అభివృద్ధికి తోడ్పడాలని గ్రంథాలయ అధికారి కె.ఎస్.ఎస్.ప్రసాద్ ని అభినందించారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి చిన్నసాని శ్రీనివాసరెడ్డి, తహశీల్దార్ శివారెడ్డి, ఎంపిడిఓ శ్రీనివాసరావు, సత్తార్, పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

# వికేంద్రీకృత గ్రామీణ ఘన వ్యర్థాల నిర్వహణపై మండల స్థాయి శిక్షణా కార్యక్రమం

**రాజుపాలెం, నవంబర్ 17 ప్రభాతవార్త :** మండల పరిషత్ కార్యాలయం నందు గ్రామ సమాఖ్య ఎగ్జిక్యూటివ్ సభ్యులకు ఐటిసి బంగారు భవిష్యత్తు, సెర్చ్ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో వికేంద్రీకృత గ్రామీణ ఘన వ్యర్థాల నిర్వహణపై మండల స్థాయి శిక్షణా కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఘన వ్యర్థాలతో రకాలు, విభజన విధానం, వినియోగ రుసుము గురించి, గ్రామాలలో ఇంటి వద్దనే తడి చెత్త నుండి హోమ్ కంపోస్ట్ ఎరువు తయారు చేయు విధానం, డ్వాక్రా మహిళలను భాగస్వామ్యం, వారి యొక్క పాత్ర తదితర అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ జగనన్న స్వచ్ఛ సంకల్పం విజయవంతం అవ్వడంతో మహిళలది ప్రముఖ పాత్ర అన్నారు. డ్వాక్రా మహిళలందరూ ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్త వేరు చేయుట, వినియోగ రుసుము వసూలులో ప్రజలలో అవగాహన కల్పించడం ద్వారా కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్ళాలన్నారు. ఐటిసి, సెర్చ్ స్వచ్ఛంద సంస్థలు గ్రామీణ ప్రాంతాలలో ఘన వ్యర్థాల నిర్వహణలో చాలా ప్రాముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయని ప్రశ్నించారు. ఈఓపిఆర్‌డి మాట్లాడుతూ గ్రామాలలో ఎస్‌డబ్ల్యూపిసి షెడ్ వాటి యొక్క వినియోగం గురించి వివరించి బహిరంగంగా చెత్త వేయడాన్ని నిర్మూలించి గ్రామాల్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ప్రజల ఆరోగ్యం మెరుగుపరచుటకు ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం సునీత, సెర్చ్ కమ్యూనిటీ ఆర్గనైజర్ చక్రవర్తి, ఐటీసీ రిసోర్స్‌పర్సన్ బొల్లయ్య, మండల సమాఖ్య అధ్యక్షులు, యానిమేటర్లు, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# 'రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను మరోసారి వమ్ముచేసిన ప్రధాని'

**గుంటూరు కల్చరల్, నవంబర్ 17, ప్రభాతవార్త :**

ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆంధ్రప్రదేశ్ పర్యటన రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను వమ్ము చేసిందని మోడీ పర్యటన కోసం ఎపి ప్రభుత్వం ఖర్చుచేసిన కోట్లాది రూపాయల డబ్బు,లక్షలాది మంది ప్రజల సమయం వృధా అయిందని అవగాహన సంస్థ సభ్యుల సమావేశంలో పాల్గొన్నవారు విమర్శించారు.సమావేశంలో విద్యావేత్త,విశ్లేషకులు ఆర్.వి.సింగరయ్య మాట్లాడుతూ ప్రధాని రాష్ట్రానికి వస్తున్నారంటే ఏమేమి వరాలిస్తారోనన్న ఆసక్తి ప్రజల్లో సహజంగానే కలుగుతుందని,రాష్ట్ర విభజనతో సతమతవుతున్న ఏపి వాసులకైతే ఆ ఉత్సాహం,ఆశ ఇంకా ఎక్కువగా ఉంటుందన్నారు.విశ్రాంత ప్రధానోపాధ్యాయులు చంద్రయ్య మాట్లాడుతూ హైదరాబాదును కోల్పోవడంతో ఏపి పారిశ్రామికంగా ఏమిలేనిదైందని,పెట్టుబడులను ఆకర్షించటానికి రాష్ట్రానికి ప్రత్యేకహోదా ఇస్తామని చెప్పిన మాట విస్మరించారన్నారు.సమావేశంలో విశ్రాంత ప్రిన్సిపాల్ రవిబాబు,వాణిజ్యవేత్త వెంకటరత్నం,తదితరులు ప్రసంగించారు.

# 'జీవో 27ను సవరించి పిఆర్సీని పునరుద్ధరించాలి'

**తాడేపల్లి, నవంబర్ 17, ప్రభాతవార్త :** రాష్ట్రప్రభుత్వం జీవో నంబర్ 27ను సవరించి పిఆర్సీనీ పునరుద్ధరించాలని ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ సర్వీస్ ఎంప్లాయిస్ వెలేఫ్ర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎల్ మణికాంత్, ఎల్.కరుణాకర్‌రెడ్డి అన్నారు.నగరంలోని ఐబిఎన్ భవన్ ప్రెస్ క్లబ్‌లో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.ఫార్మాసిస్ట్,స్టాఫ్ నర్సు క్యాడర్లలో కాంట్రాక్ట్ పద్ధతిన గత 20సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి రీ డిప్లయిమెంట్ ద్వారా వెసులుబాటు కల్పించి చిరుద్యోగుల బదిలీ ఆశను నెరవేర్చిన సజ్జల రామకృష్ణారెడ్డి,ఐఎఎస్ అధికారులు ఎంటి కృష్ణబాబు,జె.నివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో కోశాధికారి ఎస్.రమేష్ పాల్గొన్నారు.



# చికిత్స పొందుతూ వివాహిత అనుమానాస్పద మృతి

**తాడేపల్లి, నవంబర్ 17, ప్రభాతవార్త :** నగరంలోని భార్గవపేటలో వివాహిత అనుమానాస్పద స్థితిలో అగ్ని ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ మృతి చెందింది.సేకరించిన వివరాల మేరకు భార్గవపేటకు చెందిన వివాహిత గురువారం అగ్ని ప్రమాదానికి గురైంది.స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు గాయపడిన వివాహితను హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు.ఈ క్రమంలో చికిత్స పొందుతూ వివాహిత మృతి చెందింది.చికిత్స పొందుతున్న సమయంలో తనకు పిల్లలు లేరనే నెపంతో తన అత్త,మరిది తనపై పెట్రోల్ పోసి నిప్పంటించినట్లు పోలీసులకు మహిళ తెలిపినట్లు తెలుస్తుంది.నిప్పంటించి బాత్‌రూమ్‌లో బందించి వాటర్ హీటర్ ప్రమాదం చిత్రీకరించే ప్రయత్నం చేసినట్లు తెలుస్తుంది.ఈ క్రమంలో కేసు నమోదు చేసిన పట్టణ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సాఫ్ట్ స్కిల్స్‌పై వర్క్‌షాప్

**తాడేపల్లి, నవంబర్ 17, ప్రభాతవార్త :** రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో యువజన ఉత్సవాల సందర్భంగా స్థానిక విటిజెయం డిగ్రీ కళాశాలలో సాఫ్ట్ స్కిల్ మీద వర్క్‌షాప్ జరిగింది.యువతలో చదువుతోపాటు ఇతర నైపుణ్యాలు కూడా అలవర్చుకుంటేనే సమాజంలో ఎదురయ్యే పరిస్థితులను పోటీ తత్వాన్ని ఎదుర్కొనగలమని,సాఫ్ట్ స్కిల్ ట్రైనర్ టిఆర్‌కె సింగ్ వివరించారు.ఇంటర్వ్యూ ఎలా ఫేస్ చేయాలి,మనకి ఎదురయ్యే ప్రశ్నలు మరియు వారికి మనం చెప్పాల్సిన సమాధానాలు,సివి ఎలా రాయాలి అనే విషయాలపైశ్రద్ధ చూపాలని అవే మన గురించి తెలియజేసే ప్రథమ సాధనమని పిల్లలందరూ వీటిపై దృష్టి పెట్టి నేర్చుకోవాలని తెలియజేశారు.కార్యక్రమంలో మంగళగిరి పట్టణంలోని విజె కళాశాల,నిర్మల డిగ్రీ కాలేజ్,విటిజెం డిగ్రీ కాలేజ్ విద్యార్థులు సుమారు 300మంది పాల్గొన్నారు.రోటరీ క్లబ్ మంగళగిరి అధ్యక్షులు త్రిపురమల్లు సతీష్‌బాబు అధ్యక్షత వహించగా విటిజెఎం డిగ్రీ కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ గోలి రామ్మోహనరావు,విశిష్ట అతిధిగా విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.ఈ కార్యక్రమంలో అనిల్ చక్రవర్తి తులిమిల్లి రామకృష్ణ,జొన్నాదుల భిక్షారావు,వడ్లమూడి శ్రీనివాసరావు,వీసం వెంకటప్రసాద్,ప్రగఢ రాజశేఖర్,గాజుల శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.




# రాజకీయ దురుద్ధేశ్యంతోనే 'కొమ్మాలపాటి'పై అసత్య ప్రచారం

## -'అభినందన' చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ గాలి చాణక్య ఆరోపణ

**మంగళగిరి, నవంబర్ 17, ప్రభాతవార్త :** రాజకీయ దురుద్దేశ్యంతోనే మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్‌పై ఆరోపణలు,అభినందన సంస్థపై అసత్య ప్రచారం జరుగుతోందని అభినందన హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ గాలి చాణక్య అన్నారు.మంగళగిరి రత్నాలచెరువు అభినందన భూములపై అధికార పార్టీ నేతల ఆరోపణలపై గురువారం మంగళగిరి కార్యాలయంలో సంస్థ ప్రతినిధులు వివరాలను ఆధారాలతో వెల్లడించారు.హైకోర్టు ఉత్తర్వుల మేరకు రిట్ పిటీషన్ అర్డర్ ప్రకారం మంగళగిరి సర్వేనెం 134లో రెవెన్యూ, సబ్ రిజిస్ట్రార్ వారికి రిజిస్ట్రేషన్లు చేయవద్దని ఆదేశ్యాలు జారీ చేసే అధికారం లేదని హైకోర్టు సూచించినట్లు చెప్పారు.రెవెన్యూ వారి అభ్యంతరాలను పట్టించుకోకుండా సర్వే నెం 134లో హైకోర్టును అశ్రయించిన 23మందికి చెందిన భూములను రిజిస్ట్రేషన్ చేయాలని సంబంధిత అధికారులకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు.అభినందన హౌసింగ్ ప్రైవేట్ సంస్థ మంగళగిరి రత్నాలచెరువు,లక్ష్మీనరసింహాస్వామి కాలనీలో 2004లో సర్వేనెం 134లో 4.70ఎకరాల భూమిలో మాత్రమే లబ్ధిదారుల నుంచి కొనుగోలు చేయడం జరిగిందన్నారు.ఆయా ఉత్తర్వులను సేల్ డీడ్‌లో పొందుపరిచి రిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరిగిందన్నారు.23.06.2005న గుంటూరు రెవెన్యూ డివిజన్ అధికారి హైకోర్టు ఉత్తర్వులు,రిట్ పిటిషన్లు ప్రకారం మంగళగిరి సర్వే నెం.134లో భూముల రిజిస్ట్రేషన్‌కు ఎటువంటి అభ్యంతరం కలుగచేయవద్దని మంగళగిరి సబ్‌రిజిస్ట్రార్‌కు లేఖలో పేర్కొన్నారు.అభినందన సంస్థవారు హైకోర్టును ఆశ్రయించగా రిట్ పిటిషన్ దాఖలు చేయగా 04.10.2017న పై విధంగా ఉత్తర్వులు జారీ చేయడంతో పాటు స్టేటస్‌కో ఉత్తర్వులు కూడా జారీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు.ఇప్పటికి స్టేటస్ కో ఉత్తర్వులు అమల్లో ఉన్నట్లు గాలి చాణక్య తెలిపారు.అభినందన సంస్థ ఎవరిని మోసం చేయలేదని,నిబంధనలు ప్రకారమే అన్ని అనుమతులతో క్రమ విక్రయాలు జరిపినట్లు గాలి చాణక్య పేర్కొన్నారు.

# కార్పొరేషన్ ఎన్నికలకు మేం సిద్ధం...జరిపే సత్తా మీకుందా?

## --'జనసేన' నేత చిల్లపల్లి శ్రీనివాసరావు

**మంగళగిరి, నవంబర్ 17, ప్రభాతవార్త :** వైసీపీ ప్రభుత్వం మంగళగిరిలో ఏ భయంతో అయితే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు పెడతలేదో,ప్రజలకు సమాధానం చెప్పాలి.మేము సిద్ధం ఎన్నికలకు,అధికారం మీచేతిలో ఉండి కూడా మున్సిపల్ ఎన్నికలు పెడతానికి ఎందుకంత భయం అని జనసేన నాయకులు చిల్లపల్లి శ్రీనివాసరావు ప్రశ్నించారు.జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కల్యాణ్ ఆమోదం పొందిన మంగళగిరి–తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ జనసేన పార్టీ కమిటీ నియామక సమావేశం జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ కార్యాలయంలో మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జీ చిల్లపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన గురువారం ఉదయం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జనసేన చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ...ఎంటిఎంసి కమిటికీ అధ్యక్షులుగా మారుతీరావును నియమించి,కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందించమన్నారు.మంగళగిరి–తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ కి అధ్యక్షులు,కార్యదర్శులుగా 47మందితో కమిటీ నియమించడం జరిగిందని తెలిపారు.నూతన అర్బన్ అధ్యక్షులు మారుతీరావు రాజకీయంగా మంచి అనుభవం కలిగిన వ్యక్తి అందరూ సహకరించి పార్టీని ముందుకు నడిపించాలని కోరారు.మరింత ఉత్సాహంతో మీ మీ ప్రాంతాల్లో పార్టీ బలోపేతానికి మరింత కృషిచేసి 2024లో పవన్ కల్యాణ్‌ని ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసే విధంగా కృషిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంటిఎంసి నగర అధ్యక్షులు మునగపాటి వెంకటమారుతీరావు,చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి జంజనం వెంకట సాంబశివరావు,ఎంటిఎంసీ మైనార్టీ సెల్ కో–ఆర్డినేటర్ షేక్ సుభాని,మంగళగిరి మండల అధ్యక్షులు వాసా శ్రీనివాసరావు,తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు,పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



# 5టన్నుల రేషన్ బియ్యం పట్టివేత

**వట్టిచెరుకూరు, నవంబర్ 17, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గారపాడు గ్రామ రేషన్‌షాపుకు సంబంధించిన 5000కేజీల రేషన్ బియ్యం ప్రత్తిపాడు ఎన్టీఆర్ బస్టాండ్ వద్ద అధికారుల సోదాలో పట్టుబడిన వైనం.ప్రత్తిపాడు ఆర్ఐ ఎస్.వి.వి.ప్రసాదరావు తెలిపిన వివరాల మేరకు,స్థానిక ఎన్టీఆర్ బస్టాండ్ వద్ద విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ప్రత్తిపాడు రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా గారపాడు నుంచి ప్రత్తిపాడుకు వస్తున్న ఏపి 39 టిఎక్స్ 7414 నెంబరు గల వాహనంలో రేషన్ బియ్యం కలిగి ఉండాలని గుర్తించి వాహనాన్ని సీజ్ చేసినట్లు 5000కిలోల రేషన్ బియ్యాన్ని స్వాధీనపరుచుకున్నట్లు ప్రత్తిపాడు రెవెన్యూ ఆర్ఐ ఎస్‌వివి ప్రసాదరావు తెలిపారు.వాహన డ్రైవరున్,యజమానిని విచారించగా,గారపాడు గ్రామ రేషన్‌షాపు డీలర్ ముప్పాళ్ళ శివకుమారి వద్ద నుండి రేషన్ బియ్యం లోడ్ చేసుకొని ప్రత్తిపాడుకు చెందిన తన్నీరు నాగేశ్వరరావు తండ్రి నరసింహ కి అందించడానికి తన్నీరు నాగేశ్వరరావు వద్ద బేరం కుదుర్చుకుని రేషన్‌బియ్యం తరలించినట్లు దర్యాప్తులో తెలిపారు.రెవెన్యూ ఆర్ఐ ఇచ్చిన రిపోర్టు మేరకు ఎస్సై సిహెచ్ ప్రతాప్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# గ్రంథాలయ వారోత్సవాల్లో కవి సమ్మేళనం

**వట్టిచెరుకూరు, నవంబర్ 17, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో జరుగుతున్న జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గురువారం కవి సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రంథాలయ అధికారిణి ఎన్.కనకదుర్గ ఆధ్వర్యంలో కార్యక్రమం కొనసాగింది.ప్రాచీన కవిత్వం, ఆధునిక కవిత్వం,అభ్యుదయ కవిత్వం,గేయ కవిత్వం,విప్లవ కవిత్వం గురించి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత నాదెండ్ల అప్పారావు మాస్టారు విపులంగా,అర్థవంతమైన శ్లోకాలతో వివరించి సభికులను మంత్రముగ్ధుల్ని చేశారు.గ్రంథాలయ అధికారిణి ఎన్.కనకదుర్గ దుశ్శాలువా,పుష్పగుచ్ఛంతో నాదెండ్ల అప్పారావు మాస్టారును సన్మానించారు.కార్యక్రమంలో విద్యార్థులు,పాఠకులు పాల్గొన్నారు.



# 'నారాయణమూర్తి సేవలు అభినందనీయం'

**గుంటూరు విద్య, నవంబర్ 17, ప్రభాతవార్త :** రాష్ట్రంలో పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాలు పూర్తిస్థాయిలో సేవలు అందించడంలో నవరత్నాల ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ ఏ.నారాయణమూర్తి ప్రత్యేక చొరవతో అందిస్తున్న సేవలు అమోఘమని వినుకొండ రాజారావు కొనియాడారు.గురువారం రాష్ట్ర సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వినుకొండ రాంజారావు బృందం ప్రత్యేక అభినందనలు తెలియజేసింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మచ్చ నాగరాజు,డాక్టర్ సిద్ధార్థ మహారాజ్,ఏ.శివరామకృష్ణ,ఎన్‌వికె ప్రసాద్,కూరపాటి సత్యంరాజు,వేమవరపు శివకుమార్,డాక్టర్ టి.శ్రీనివాసులు,బి.చంద్రశేఖర్,కోటా రవి,నవరత్నాల కార్యాలయపు అధికారి కె.నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# 'జి-20 సారధ్యంలో భారత్ సఫలీకృతం కావాలి'

**గుంటూరు కల్చరల్, నవంబర్ 17, ప్రభాతవార్త :** రెండురోజుల పాటు జరిగిన 20దేశాల సదస్సులో జి–20 సారధ్యాన్ని స్వీకరించిన భారత్ కూటమి సభ్యదేశాలను సమన్వయం చేసుకుంటూ ప్రపంచ సవాళ్ళకు పరిష్కారాలను అన్వేషించడం సఫలీకృతం కావాలని అవగాహన సంస్థ సభ్యుల సమావేశం ఆకాంక్షించింది.సంస్థ కార్యాలయం లో జి–20దేశాల సదస్సు–భారత్ నాయకత్వం అంశంపై పాల్గొన్నవారు మాట్లాడారు. సమావేశంలో విశ్లేషకులు సిహెచ్ ప్రసాద్ మాట్లాడుతూ బహుముఖ సంక్షోభాలను సమిష్టిగా ఎదుర్కొంటూ తిరిగి బలంగా నిలబడదామని నినదిస్తూ ఇండోనేషియాలో జరిగిన జీ–20రాజ్యాలు కొలువుతీరి మొత్తం మీద యుద్ధానికి వ్యతిరేకంగా ఓ తీర్మానం చేయగలిగాయన్నారు.విద్యావేత్త ఎస్.రవిబాబు మాట్లాడుతూ తీవ్ర ఆర్థికమాంధ్యంలోకి యావత్ ప్రపంచం కుంగిపోతుందన్న హెచ్చరికలు వస్తున్న నేపథ్యంలో భారత్ తన మధ్యవర్తిత్వంలో యుద్ధాన్ని నివారించి అంతర్జాతీయస్థాయిలో ఆర్థిక సహకారానికి పర్యావరణ పరిరక్షణకు మేలు బాటలువేయగలిగితే ఈ ఏడాది సారధ్యం చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు.సమావేశంలో ఆర్.వి.సింగరయ్య,సుబ్బారెడ్డి తదితరులు ప్రసంగించారు.




# 'జనాభా పెరుగుదల విషయం వేడుక కాదు'

**గుంటూరు కల్చరల్, నవంబర్ 17, ప్రభాతవార్త :** ప్రపంచ జనాభా విస్పోటనం చెందుతోందని ప్రస్తుతం జనాభా 800కోట్లను దాటిందని ఐక్యరాజ్య సమిత తాజా నివేదికతో సంబరపడవలసిన సందర్భం ఏమిలేదని అవగాహన సంస్థ నిర్వహించిన చర్చా కార్యక్రమంలో మేధావులు అభిప్రాయపడ్డారు.జనాభా పెరుగుదల వరమా? శాపమా? అన్న అంశంపై అవగాహన సంస్థ కార్యాలయంలో జరిగిన చర్చా కార్యక్రమానికి సీనియర్ అధ్యాపకులు సి.సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు.కార్యక్రమంలో ఏపి లాయర్ల ఫోరం కన్వీనర్ అవధానుల హరి మాట్లాడుతూ జనాభా వేగంగా పెరుగుతుందే కానీ భూమి విస్తీర్ణం ఏమి పెరగదని జనాభా పెరుగుతున కొద్ది సమస్యల సుడిగుండాలు ప్రజల జీవనాన్ని దుర్భరం చేస్తాయన్నారు.పి.ఎస్.మూర్తి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులు జనాభా పెరుగుదల విషయం వేడుక చేసుకునేది కాదన్నారు.ప్రస్తుతం మనం అనుభవిస్తున్న కష్టాలు బాధలు భవిష్యత్ తరం అనుభవించరాదన్నారు.చర్చలో వాణిజ్యవేత్త వెంకటరత్నం,మురళీకృష్ణలు ప్రసంగించారు.




# అన్నప్రసాద (సద్ది) వితరణ ప్రారంభం

**గుంటూరు కల్చరల్, నవంబర్ 17, ప్రభాతవార్త :** స్థానిక శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం మల్లారెడ్డి నగర్‌లో ఎం.కె.ఆర్.అయ్యప్ప ఫౌండేషన్ ఛైర్మన్ మెట్టు కృష్ణారెడ్డి,అన్నదాన కమిటీ ఛైర్మన్ గుంటూరు వేమారెడ్డి తదితర పాలకమండలి ఆధ్వర్యంలో నేటి నుంచి డిసెంబర్ 27వరకు నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణ ప్రారంభమైంది.తొలుత అయ్యప్పస్వామికి విశేష పూజలు నిర్వహించి,అయ్యప్ప శరణుఘోషతో విశేష హారతులు అందించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.అయ్యప్ప శరణుఘోషతో అన్నదాన ప్రాంగణం మారుమ్రోగింది.కార్యక్రమంలో వార్డుకార్పొరేటర్ సుబ్బారెడ్డి,సీతారామరెడ్డి,కొండారెడ్డి తదితర పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.



# ఆట



## సంజూడౌట్.. శ్రేయాస్ ఇన్

### నేడు కివీస్‌తో మొదటి టి20 మ్యాచ్

**వెల్లింగ్టన్:** మూడు టి20ల సిరీస్‌లోభాగంగా తొలి టి20ని న్యూజిలాండ్ జట్టుతోఆడేందుకు సిద్ధం అవుతోంది. టి20 సిరీస్‌కోసం భారత జట్టులో కొందరు బ్యాటర్లు ఆస్ట్రేలియానుంచి న్యూజిలాండ్‌కు చేరుకున్నారు. ఇక సంజూ శాంసన్, శుభమన్‌గిల్, ఇషాన్‌కిషన్‌లతోపాటు మరికొందరు యువప్లేయర్లు భారత్‌నుంచి కివీస్‌చేరారు. ఈ క్రమంలోమూడు టి20ల సిరీస్‌లోభాగంగా తొలి 20 జరుగుతోంది. ప్రపంచకప్ సాధిస్తాడని ఏరికోరి తెచ్చుకున్న రోహిత్‌శర్మయ టీమిండియా కెప్టెన్‌గా టి20 కప్‌లో నిరాశపరిచాడు. ఈసిరీస్‌లో కెప్టెన్సగా నిరూపించుకునేందుకు హార్ధిక్‌కు ఇది సరైన వేదిక. ఐపిఎల్‌లో గుజరాత్ టైటాన్స్ ఆడుతున్న తొలిసీజన్‌లోనే ఛాంపియన్‌గా నిలిపాడు. ఇక ఐర్లాండ్‌తో జరిగిన టి20 సిరీస్‌లోకూడా కెప్టెన్‌గా రాణించాడు. ఐపిఎల్‌ప్రదర్శనను బట్టి కెప్టెన్‌గా నూరుమార్కులువేయలం, ఐపిఎల్‌లోరాణించి టీమిండియాతరపున ఫెయిల్ అయిన వారిజాబితాకూడా ఎక్కువే ఉంది. అయితే ఈసారి హార్ధిక ఐర్లాండ్ లాంటి చిన్నజట్టుకాకుండా న్యూజిలాండ్‌లాంటి బలమైన జట్టుతో జరిగే టి20 సిరీస్‌కు కెప్టెన్‌గా ఉన్నాడు. సక్సెస్ అయితే 2014 టి20ప్రపంచకప్‌లో భారత్‌ను నడిపించే కెప్టెన్లరేసులో ఉంటాడు. ఇక తొలి టి20లో స్టార్ వికెటర్ సంజూశాంసన్ డౌటే. వికెట్‌కీపర్‌గా రిషబ్ పంత్ బరిలోకి వస్తున్నాడు. ఓపెనర్‌గా ఇషాన్‌కిషన్, శుభ్‌మన్‌గిల్‌లు ఉంటారని అంచనా. ఆల్‌రౌండర్‌గా వాషింగ్టన్‌సుందర్, సూర్యకుమార్, హార్ధిక్ పాండ్యా శ్రేయస్ అయ్యర్ చాహల్‌లతోపాటు పేస్‌త్రయం అర్షదీప్‌సింగ్, భువనేశ్వర్‌కుమార్, హర్షల్‌పటేల్‌లు ఉన్నారు. ఈక్రమంలో సంజూశాంసన్‌తోపాటు దీపక్ హుడాకు కూడా చోటు దక్కే ఛాన్స్‌లేదు.



## శ్రీలంక క్రికెటర్ గుణతిలకకు బెయిల్

**సిడ్నీ:** అత్యాచారంకేసులో అరెస్టు అయిన శ్రీలంక క్రికెటర్ దనుష్క గుణతిలకకు భారీ ఊరట లభించింది.షరతులతోకూడిన బెయిల్‌ను సిడ్నీకోర్టు మంజూరుచేసింది. సోషల్‌మీడియాకు దూరంగా ఉండాలని హెచ్చరించింది. టి20 ప్రపంచకప్ కోసం ఆస్ట్రేలియాకు వచ్చిన గుణతిలక డేటింగ్ యాప్ ద్వారా పరిచయం అయిన మహిళపై అత్యా చారంచేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ మహిళ ఫిర్యాదుతో రంగంలోకి దిగిన సిడ్నీపోలీసులు గుణతిలక హోటల్‌కువచ్చి అరెస్టుచేసారు. గత 11రోజులుగా జైలులోనే ఉండగా బెయిల్ ఇచ్చేందుకు స్థానికకోర్టు నిరాకరించింది. దానితో గుణతిలక ఉన్నతన్యాయస్థానాన్ని కోరాడు. శ్రీలంక క్రికెట్‌బోర్డు కూడాజోక్యంచేసుకోవడంతో 11రోజులతర్వాత షరతులతోకూడిన బెయిల్ లభించింది. కేసు పూర్తయ్యేంతవరకూ దేశం విడిచి వెళ్లరాదని, 1.50 లక్షల ఆస్ట్రేలియన్‌డాలర్ల జరిమానాతోపాటు పాస్‌పోర్టును కూడా స్వాధీనంచేసుకుంది. రెండు రోజులకోసారి పోలీసులకు రిపోర్టుచేయాలని, సోషల్‌మీడియాజోలికి వెళ్లవద్దని ఆదేశించింది. రాత్రి తొమ్మిదినుంచి ఉదయం ఆరుగంటలవరకూ గుణతిలకపై నిఘా ఉంటుందని, తనపై ఫిర్యాదుచేసిన మహిళతో ఎలాంటి కాంటాక్ట్‌పెట్టుకోకూడదని హెచ్చరించి తదుపరి విచారణ జనవరి 12వ తేదీకి వాయిదావేసింది. టి20 ప్రపంచకప్‌నుంచి లీగ్‌దశలోనే వైదొలిగిన శ్రీలంకజట్టు స్వదేశానికి వెళుతున్నతరుణంలో నవంబరు ఆరున దనుష్క గుణతిలకను సిడ్నీపోలీసులు అరెస్టుచేసారు. దీనితో గుణతిలకను అక్కడే వదిలేసిన శ్రీలంకజట్టు స్వదేశానికిరాగా అన్నిఫార్మాట్లనుంచి శ్రీలంక క్రికెట్‌బోర్డు సస్పెండ్‌చేసింది. గతంలోకూడా నార్వేమహిళపై అత్యాచారంచేసినట్లు ఆరోపణలు రావడంతో శ్రీలంకబోర్డు ఆరుమ్యాచ్‌లునిషేధించింది.

## మరడోనా హ్యాండ్ ఆఫ్ గాడ్ బంతికి వేలంలో రూ.19.5 కోట్లు!



**బ్యూనస్ ఏరీస్:** అర్జంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం డిగో మరడోనా అనగానే ముందు గుర్తుకొచ్చేది హ్యాండ్‌ఆఫ్ గాడ్ గోల్. ఆనాడు మరడోనా హ్యాండ్‌ఆఫ్ గాడ్‌గోల్ కొట్టిన బంతికి తాజాగా నిర్వహించిన వేలంలో కళ్లుచెదిరే మొత్తానికి అమ్ముడుపోయింది. లండన్‌లో నిర్వహించిన వేలంలో ఆ బంతి అక్షరాల 19.5 కోట్లధరకు అమ్ముడైంది. అయితే ఇంతకాలం ఆ బంతి అప్పటి మ్యాచ్‌కు రిఫరీగా వ్యవహరించిన అలీబిన్‌నాసర్(ట్యునీసియా)వద్దనే ఉంది. తాజాగా వేలానికి పెట్టడంతో భారీ ధరకు అమ్ముడుపోయింది. 1986 సాకర్ వరల్డ్‌కప్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన క్వార్టర్‌ఫైనల్‌మ్యాచ్‌లో మరడోనా రెండుగోల్స్ చేసాడు. అందులో ఒక గోల్‌ను చేతితో కొట్టడం అధికారులెవరూ గుర్తించలేదు. తర్వాత మరడోనా కొట్టిన ఆగోల్ హ్యాండ్ ఆఫ్‌గాడ్ గోల్‌గా ప్రసిద్ధిచెందింది. ఈగోల్ అప్పట్లో వివాదాస్పదమైనా మరడోనా తన ఆటతో అర్జంటీనాను విశ్వవిజేతగా నిలపడంతో అందరూ ఆ వివాదాన్ని మరిచిపోయారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో నిర్వహించిన వేలంలోకూడా 1986 ఫిఫా వరల్డ్‌కప్‌లో మరడోనా ధరించిన జెర్సీకి భారీ మొత్తం వచ్చింది. ఇంగ్లండ్‌తోమ్యాచ్‌ముగిసాకా మరడోనా తన జెర్సీని ఇంగ్లండ్‌ప్లేయర్ స్టీవ్ హాడ్జ్‌కు అందించాడు. దాచుకున్న హాడ్జ్ ఏప్రిల్‌నెలలో సోతీబై అనే ఆన్‌లైన్‌వేలం సైట్‌లో అమ్మకానికిపెట్టగా ఒక అజ్ఞాతవ్యక్తి 71 లక్షల పౌండ్లకు కొనుగోలుచేసాడు.




## వన్డేలో ఇంగ్లండ్‌కు ఘోరపరాజయం

### 3.1 ఓవర్లు ఉండగానే ఆసీస్‌జట్టు గెలుపు

**అడిలైడ్:** ఆస్ట్రేలియాతో వన్డే మ్యాచ్‌లకు సిద్ధం అయిన టి20 ప్రపంచకప్ విజేత ఇంగ్లండ్‌కు వన్డే తొలిమ్యాచ్‌లో ఓటమి ఎదురయింది. తొలి వన్డేలోనే ఆస్ట్రేలియా జట్టు ఆరువికెట్ల తేడాతో విజయంసాధించింది. ఇంగ్లండ్ బ్యాటర్ డేవిడ్‌మలాన్ క్లాస్ ఇన్నింగ్స్ వృధా అయింది. ఇంగ్లండ్ విధించిన 297 పరుగుల లక్ష్యాన్ని ఆసీస్‌జట్టు నాలుగు వికెట్ల నష్టానికి 3.1 ఓవర్లు మిగిలి ఉండగానే సాధించింది. మూడు వన్డేల సిరీస్‌లో 1:0తో ఆధిక్యంలో నిలిచింది. డేవిడ్‌మలాన్‌సెంచరీ వృధా అయింది. మలాన్ ఈ మ్యాచ్‌లో 128 బంతుల్లో 12ఫోర్లు, నాలుగు సిక్స్‌లతో 134 పరుగులుచేసాడు. 287పరుగుల ఛేదనలో ఆసీస్ ఓవర్లు మిగిలి ఉండగానే ఇంగ్లండ్‌ను చిత్తుచేసింది. కంగారూ బ్యాటర్లు డేవిడ్ వార్నర్ 86 పరుగులచేసాడు.

పదిఫోర్లు ఒకసిక్స్‌కూడా సాధించాడు. స్టీవ్‌స్మిత్ 78 బంతుల్లో తొమ్మిదిఫోర్లు, ఒకసిక్సర్‌తో 80 పరుగులుచేసాడు. దీనికతోడు ట్రావిస్ హెడ్‌కూడా 69 పరుగులుచేసాడు. 57 బంతుల్లో పది ఫోర్లు ఒకసిక్స్ తన ఖాతాలో వేసుకున్నాడు. అలెక్స్ కేరీ కూడా 28 బంతుల్లోమూడుఫోర్లతో 21 పరుగులుచేసాడు. కామరెనూన్‌గ్రీన్ 20 పరుగులుచేసి జట్టు విజయంలో తమ పాత్రను నిలబెట్టుకున్నారు. ఇంగ్లండ్ బౌలర్లలో డేవిడ్ విల్లీ రెండు వికెట్లు, క్రిస్‌జోర్డా లియామ్ డాసన్ చెరోవికెట్‌తీసారు. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ నిర్ణీత 50 ఓవర్లలో తొమ్మిది వికెట్లనష్టానికి 287 రుగులుచేసింది. డేవిడ్‌మలాన్ క్లాస్ ఇన్నింగ్స్ సెంచరీ జట్టుకు మంచి స్కోరు అందించింది. చివరిలో డేవిడ్ విల్లీ 34పరుగులుచేసి నాటౌట్‌గానిలిచాడు. ఇద్దరుమినహా జట్టులో ఇతర బ్యాటర్లు విఫలం అయ్యారు. ఆడమ్‌జంపా, ఇంగ్లండ్ కొత్త కెప్టెన్ ప్యాట్ కమిన్స్ తలో మూడు వికెట్లుతీసారు. మిచెల్‌స్టార్క్, మార్కస్ స్టొయినిస్ చెరోవికెట్ పడగొట్టారు.



## ఉప్పల్‌స్టేడియంలో మరో అంతర్జాతీయ మ్యాచ్?

**న్యూఢిల్లీ:** హైదరాబాద్‌లోని ఉప్పల్ రాజీవ్‌గాంధీ స్టేడియం మరో అంతర్జాతీయ మ్యాచ్‌కు అతిథ్యం ఇస్తోంది. బిసిసిఐ ఈమేరకు చర్చలుకూడాజరిపారు. టి20 ప్రపంచకప్ ముందు హైదరాబాద్‌వేదికగా భారత్‌ఆస్ట్రేలియా మధ్య టి20 మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్ టికెట్లకోసం భిమానులు ఎగబడి తొక్కిసలాటకూడా జరిగింది. వచ్చే ఏడాది ఫిబ్రవరి మార్చినెలలో బోర్డర్ గవాస్కర్‌సిరీస్‌కోసం భారత్‌కు ఆసీస్‌జట్టు వస్తోంది. ఈ సిరీస్‌లోభాగంగా నాలుగు టెస్టులు జరుగుతాయి. అందులో ఓమ్యాచ్‌కు ఢిల్లీ వేదికగా నిలవడం ఖాయం. మిగిలిన మ్యాచ్‌లకోసం అహ్మదాబాద్,ధర్మశాల, నాగ్‌పూర్, చెన్నై, హైదరాబాద్ రేసులో ఉన్నాయి. ధర్మశాలలో ఇప్పటివరకూ ఒకే ఒక్క టెస్టుమ్యాచ్ జరిగింది. 2017 మార్చిలో ఆస్ట్రేలియాతో ఒకే మ్యాచ్‌జరిగింది.ఐదేళ్లక్రితం హైదరాబాద్‌లో శ్రీలంకతో టీమిండియా టెస్టుమ్యాచ్ ఆడింది. రొటేషన్‌పద్ధతిలో ఈసారి ఢిల్లీలో ఒకసారి మ్యాచ్ ఖచ్చితంగా ఆడాల్సి ఉంటుంది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లోభాగంగా ఈసిరీస్ జరుగుతుండగా ఈ టోర్నీ ఫైనల్‌కు భారత్‌చేరాలంటే ఆసీస్‌ను 4:0తో క్లీన్‌స్వీప్‌చేయాల్సి ఉంటుంది. అయితే హెచ్‌సిఎలో ఉన్న వివాదాలతోపాటు టి20 మ్యాచ్ వైఫల్యంతో ఈసారి ఈమ్యాచ్ డౌటేనని చెపుతున్నారు.

## నా సక్సెస్‌కు కారణం భార్య సపోర్ట్

### నంబర్‌వన్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్



**వెల్లింగ్టన్:** క్రికెటర్‌గా తాను సాధించే విజయాలవెనుక తన సతీమణి దేవిషా శెట్టి ప్రోత్సాహమేనని టి20ప్రపంచ నంబర్‌వన్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ అన్నాడు. తన భార్యే తనను ముందుకు నడిపిస్తోందని సోషల్‌మీడియాలో అన్నాడు. దేవిషాశెట్టి జన్మదినం కావడంతో ఇన్‌స్టావేదికగా తన శుభాకాంక్షలు తెలిపాడు. ప్రస్తుతం కివీస్ పర్యటనలో ఉన్నసూర్య సతీమణి దేవిషాతో అక్కడికివెళ్లాడు. ప్రాక్టీస్ అనంతరం అక్కడి టూరిస్టుప్రాంతాల్లో ఎంజాయ్‌చేస్తున్నాడు. తనభార్యే తన ప్రపంచమని నాసమస్యలన్నింటికీ ఆమే పరిష్కారమని తనను నిరంతరం మోటివేట్‌చేస్తూ ముందుకు నడిపిస్తుందని పోస్టుచేసాడు. ఆటపై ఫోకస్‌పెట్టేలా, పొగరు తలకెక్కకుండా నిరంతరం తనను పర్యవేక్షిస్తున్నదని అందుకే రాణించగలుగుతున్నట్లు సూర్యకుమార్ అన్నాడు. ఆమె నాకు భార్యగా దొరకడం నేనుచేస్తున్న అదృష్టం అని సూర్య తన ఇన్‌స్టాపోస్టులో వెల్లడించాడు.

## ఇక అన్ని ఫోన్లకు ఒకే ఛార్జర్లు

**ముంబై, నవంబరు 17:** భారత్‌లో అప్పట్లో ఎక్కువగా నోకియా ఫోన్లు వాడేవారు. అప్పుడు ఛార్జర్లు ఒక రకంగా ఉండేవి. ఆ తర్వాత నోకియా ఛార్జర్‌ను మార్చింది. శాంసంగ్ స్మార్ట్‌ఫోన్ ఎంట్రీతో ఛార్జర్ మళ్లీ మారింది. ఇక ఆపిల్ ఫోన్ ఛార్జరు కూడా డిఫరెంట్‌గా ఉంటుంది. తాజాగా ఇప్పుడు సీపోర్ట్ చార్జర్లు వస్తున్నాయి. దీంతో మనం అనుకోకుండా ఎక్కడికైనా వెళ్తే అక్కడ మన ఫోన్ సరిపోయే ఛార్జర్ దొరకడం లేదు. దీంతో అడప్టర్ కొనాల్సి వచ్చేది. అయితే ప్రతి కంపెనీ ఛార్జర్ ఒకేవిధంగా ఉంటే ఎలాగుటుంది అని ఇప్పుడు అదే దిశగా మొబైల్ పరిశ్రమ పయణిస్తుంది. యూనిఫాం ఛార్జింగ్ పోర్ట్‌ని తయారుచేయడానికి స్మార్ట్‌ఫోన్ కంపెనీలు, పరిశ్రమ సంస్థలు సన్నాహాలు చేసినట్లు వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాక తెలియచేసింది. స్మార్ట్‌ఫోన్ కంపెనీలు, పరిశ్రమల శాఖతో మంత్రిత్వ శాఖ సమావేశంలో దీనికి సంబంధించి నిర్ణయం తీసుకుంది. ఇది వినియోగదారులకు నేరుగా ప్రయోజనం చేకూరుస్తుంది. అన్ని పరికరాలకు ఒకే రకమైన ఛార్జర్‌ని ఇవ్వడం వల్ల వినియోగదారులు సౌకర్యంగా ఉంటుంది. స్మార్ట్‌ఫోన్‌లు, బ్లూటూత్ ఇయర్‌బడ్‌లు, బ్లూటూత్ హెడ్‌ఫోన్‌లు లేదా పవర్ బ్యాంకులతో సహా టాబ్లెట్‌లు వంటి మరిన్ని పరికరాలను కలిగి ఉన్న వినియోగదారులు ఈ పరికరాలను ఛార్జ్ చేయడానికి వివిధ రకాల ఛార్జర్‌లను తమ వద్ద ఉంచుకోవాల్సి వచ్చేది. వినియోగదారులకు సమస్యలను దృష్టిలో ఉంచుకుని స్మార్ట్‌ఫోన్ తయారీ కంపెనీలు ఈ కొత్త నిబంధనను ఒకే రకంగ ఛార్జర్ తయారు చేయాల్సి ఉంటుంది.




## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 17:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని బలహీన సంకేతాలతోపాటు వారాంతపు డెరివేటివ్స్ ఎక్స్‌పైరీ సూచీలపై ప్రభావంచూపింది. ఉదయమే ప్రతికూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లు రోజంతా ఒడుదుడుకుల్లోనే కొనసాగాయి. చివరి అరగంటల్లో అమ్మకాలు జోరందుకొని నష్టాల్లో ముగిసాయి. చివరికి సెన్సెక్స్ 230.12 పాయింట్లు నష్టపోయి 61,750.60 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ 76.25 పాయింట్లు క్షీణించి 18,343.90 పాయింట్ల వద్ద స్థిరపడింది. ఎల్‌అండ్‌టి, ఐసిఐసిఐ బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, యాక్సిస్ బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టైటాన్ కంపెనీ, మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతి సుజుకీ, హెచ్‌డిఎఫ్‌సి, డాక్టర్ రెడ్డీస్, బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఇన్ఫోసిస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, కోటక్ మహీంద్రా బ్యాంకు, ఎన్‌టిపిసి, సన్‌ఫార్మా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.81.57 వద్ద నిలిచింది. కిర్లోస్కర్ గ్రూప్‌నకు చెందిన కంపెనీలు గురువారం ఏడు శాతానికిపైగా లాభపడి యేడాది గరిష్టానికి చేరాయి. అత్యధికంగా కెఇఎల్, కెపిసిఎల్ వంటి షేర్లు చెరో 7శాతం, కిర్లోస్కర్ ఇండస్ట్రీస్ మూడు శాతం చొప్పున పుంజుకున్నాయి. టాటా మోటార్స్‌కు హరియాణా రోడ్డు రవాణా విభాగం నుంచి 1000 బస్సులకు ఆర్డర్ అందింది. అయినప్పటికీ ఈ షేరు 2శాతం క్షీణించి రూ.422.90 వద్ద స్థిరపడింది. బిపిసిఎల్ మాజీ ఛైర్మన్ అరుణ్ కుమార్‌ను ఓఎన్‌జిసి ఛైర్మన్‌గా ప్రభుత్వ నియామక కమిటీ ఎంపిక చేసింది. ఈ షేరు గురువారం 0.28శాతం పెరిగి 143.30 రూపాయల వద్ద నిలిచింది.




## మీడియా, వినోద రంగాల్లో వృద్ధి వేగవంతం

**న్యూఢిల్లీ, నవంబరు 17:** ఇండియాలో మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ పరిశ్రమ వేగంగా వృద్ధి చెందుతుంది. మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ రంగం విలువ 2022 లో యుఎస్‌డి 27-29 బిలియన్ల మధ్య ఉంటుందని ఒక నివేదిక అంచనా వేసింది. ఇది 2030 నాటికి యుఎస్‌డి 55-65 బిలియన్లకు వృద్ధి చెందుతుందని పేర్కొంది. మహమ్మారి సమయంలో కొన్ని ఎదురుదెబ్బలు చవిచూసిన పరిశ్రమ, కొవిడ్‌కు పూర్వపు వృద్ధిని అందుకుందని ఇండస్ట్రీ బాడీ సిఐఐ, బిసిజి సంయుక్త నివేదిక తెలిపింది. ఇంటర్నెట్ తక్కువ ధరకే దొరుకుతుండడం, దేశంలో స్మార్ట్‌ఫోన్ వినియోగం భారీగా పెరగడంతో 2022తో డిజిటల్ వీడియో అండ్ గేమింగ్ విభాగం మీడియా వినియోగంలో 40శాతానికిపైగా పెరిగిందని నివేదిక వివరించింది. 2020-2022 మధ్య ఇండియా మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ పరిశ్రమ మొత్తంవృద్ధి యుఎస్‌డి 6బిలియన్లుగా అంచనా వేశారు. సబ్‌స్క్రిప్షన్ వీడియో ఆన్ డిమాండ్ సబ్‌స్క్రిప్షన్‌లు 2022లో 85-90 మిలియన్లకు పెరుగుతాయని నివేదిక అంచనా వేసింది. ఇది ఇంకా ప్రారంభ దశ లోనే ఉన్నప్పటికీ, మీడియా సంస్థలు,కంటెంట్ సృష్టికర్తలు వీక్షకులకు మరింత దగ్గరయ్యే దిశగా ఇప్పటికే ముందుకు సాగుతున్నారని పేర్కొంది.




## వడ్డీరేట్లు పెంచిన కోటక్ మహీంద్రా

**ముంబై, నవంబరు 17:** ప్రైవేట్ రంగ బ్యాంకులలో ఒకటైన కోటక్ మహీంద్రా బ్యాంకు లోన్ గ్రహీతలకు షాక్ ఇచ్చింది. వివిధ రుణ కాలవ్యవధి కోసం దాని మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేట్‌ని పెంచింది. అదే సమయంలో బెంచ్‌మార్క్ ఒక సంవత్సరం టేనర్ రేటును 20 బేసిస్ పాయింట్లు తగ్గించింది. కోటక్ మహీంద్రా బ్యాంకు వెబ్‌సైట్‌ప్రకారం, పెంచిన ఎంసిఎల్‌ఆర్ రేట్లు అమల్లోకి వచ్చాయి. బ్యాంకు బేస్ రేట్ 7.40శాతానికి పెరిగింది. మార్జినల్ కాస్ట్ ఓవర్‌నైట్ వ్యవధికి ఫండ్స్ ఆధారిత లెండింగ్ రేటు 7.80శాతం ఉండగా, నెల కాలవ్యవధికి 8.05శాతం, 3 నెలల కాలవ్యవధికి 8.20శాతం, 6నెలల కాలవ్యవధికి 8.40శాతం, ఒక సంవత్సరం కాలవ్యవధి 8.55శాతం, రెండు సంవత్సరాల ఎంసిఎల్ ఆర్ ఇప్పుడు 8.85శాతంగా ఉంది. ఎంసిఎల్‌ఆర్ రేట్లను పెంచడంతో పాటు కోటక్ మహీంద్రా బ్యాంకు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీరేట్లను పెంచింది. రూ.2 కోట్ల కంటే ఎక్కువ ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీరేట్లను సవరించింది.




## ఉద్యోగులకు చుక్కలు చూపిస్తున్న మస్క్

**వాషింగ్టన్, నవంబరు 17:** ఎలాన్ మస్క్ ట్విట్టర్‌ను కొనుగోలు చేసిన తర్వాత, సంస్థ ఉద్యోగులకు కంటి మీద కునుకులేకుండా అయింది. దాదాపు సగం మంది ఉద్యోగులను ఆయన పీకిపారేశారు. దీంతో ఉన్న ఉద్యోగులపై పనిభారం మొత్తం పడింది. అంతేకాకుండా దీనికి అదనంగా అద్భుతమైన, అసాధారణ పనితీరు చూపించాలంటూ ఉద్యోగులకు ఆదేశాలు జారీ చేశారు. ట్విట్టర్ 2.0ను నిర్మించేందుకు ఉద్యోగులు ఎంతో కష్టపడి చేయాల్సిందేనని స్పష్టం చేశారు. లేదంటే మూడు నెలల పాటు వారికి ఎటువంటి వేతనాలు చెల్లించేది లేదని తేల్చి చెప్పారు. ఈ మేరకు ఉద్యోగులకు ఇ-మెయిల్ పంపించారు. ట్విట్టర్ 2.0 ఆవిష్కరణకు, ఎంతో పోటీతో కూడిన ప్రపంచంలో విజయవంతంగా రాణజంచేందుకు మనం ఎంతో కష్టపడాలి. దీని కోసం ఎక్కువ గంటల పాటు, ఉత్సాహంతో పనిచేయాలి. ప్రత్యేకమైన పనితీరు తోనే దీన్ని అధిగమించగలం. ట్విట్టర్ ఇంజినీరింగ్ ఆధారితంగా పనిచేసే ప్లాట్‌ఫామ్‌గా ఉండాలి. డిజైన్, ఉత్పత్తుల మేనేజ్‌మెంట్ ఎంతో కీలకం. కొత్త ట్విట్టర్‌లో భాగంగా కావాలని మీరు కచ్చితంగా భావిస్తుంటే కింద ఉన్న లింక్‌పై యస్ అని క్లిక్‌చేయండి. సాయంత్రం 5 గంటలవరకు యస్ చెప్పనివారికి మూడు నెలల పాటు తొలగింపు ఉంటుంది అంటూ మస్క్ ఇ-మెయిల్‌లో తెలిపారు. అసాధారణ పనితీరుతో కూడిన ప్రతిభావంతులను అట్టి పెట్టుకుని, ట్విట్టర్‌ను సరికొత్తగా తీర్చిదిద్దే సంకల్పంతో మస్క్ ఉన్నట్లు కనిపిస్తోంది.



## కొత్త సిమ్ కార్డులకు యాక్టివేషన్‌లో మార్పులు

**ముంబై, నవంబరు 17:** ఎస్ఎంఎస్‌ల మోసాలను నివారించేందుకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ (డాట్) షార్ట్ మెసేజ్ సర్వీస్ సేవలకు సంబంధించి కొత్త నిబంధనను ప్రవేశపెట్టింది. దీని ప్రకారం రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియాతో పాటు టెలికం ఆపరేటర్లను సిమ్ మార్పిడి లేదా అప్‌గ్రేడ్ ప్రక్రియలో ఎస్ఎంఎస్ సౌకర్యాన్ని నిలిపివేయాలని ఆదేశించింది. కొత్త సిమ్ కార్డులను యాక్టివేట్ చేసిన తర్వాత 24 గంటల పాటు ఎస్ఎంఎస్ సేవలు నిలిపివేయాలని సూచించింది. కొత్త నిబంధన ప్రకారం, సిమ్ కార్డు లేదా నంబర్‌ను మార్చమని రిక్వెస్ట్ వచ్చిన తర్వాత, టెలికం ఆపరేటర్లు, కస్టమర్లకు అభ్యర్థనకు సంబంధించిన నోటిఫికేషన్‌ను కూడా పంపాలి. సిమ్ కార్డ్ హోల్డర్ ఐవిఆర్ఎస్ కాల్ ద్వారా ఈ అభ్యర్థనను మరింత ధృవీకరించాలి. కస్టమర్ ఏదైనా సమయంలో సిమ్‌కార్డు అప్‌గ్రేడ్ అభ్యర్థనను తిరస్కరిస్తే, వెంటనే దీన్ని నిలిపివేయాలి. సిమ్ స్విచ్ స్కామ్‌లు, ఇతర సంబంధిత సైబర్ నేరాలను తగ్గించేందుకు టెలికం శాఖ ఈ కొత్త మార్గదర్శకాలు అమల్లోకి తెచ్చింది. వీటిని అమలు చేసేందుకు టెలికం సర్వీస్ ప్రొవైడర్లకు 15 రోజుల గడువు కూడా ఇచ్చింది.

# వాణిజ్యం

## పెరిగిన పసిడి, తగ్గిన వెండి ధరలు..

**ముంబై, నవంబరు 17:** బులియన్ మార్కెట్లో ఇటీవల కాలంలో బంగారం, వెండి ధరలు పరుగులు పెడుతున్న విషయం విదితమే. తాజాగా బంగారం ధరలు స్వల్పంగా పెరగ్గా, వెండి ధరలు స్వల్పంగా తగ్గాయి. దేశంలో 22 క్యారెట్లపై రూ.200, 24 క్యారెట్ల ధర రూ.210 మేర పెరిగింది. దేశీయంగా కిలో వెండి రూ.700 మేర తగ్గి రూ.62వేలుగా కొనసాగుతోంది. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల 10గ్రాముల ధర రూ.48,150, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.52,510గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.48వేలుగా, 24 క్యారెట్ల ధర రూ.52,360గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.49,700గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.54,210గా ఉంది. కోల్‌కతాలో 22 క్యారెట్ల ధర రూ.48వేలుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.52,410గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.48,050గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.52.410గా ఉంది. కేరళలో 22 క్యారెట్ల ధర రూ.48వేలుగా ఉండగా, 24 క్యారెట్లు రూ.52,360గా ఉంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల ధర రూ.48వేలుగా ఉంది. 24 క్యారెట్ల ధర రూ.52,360గా ఉంది. విజయవాడ 22 క్యారెట్లు రూ.48వేలుగా ఉండగా, 24 క్యారెట్ల రూ.52,360గా ఉంది. విశాఖపట్నంలో 22 క్యారెట్ల ధర రూ.48వేలుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.52,360గా ఉంది. ఢిల్లీలో వెండి ధర కిలో రూ.62 వేలు, ముంబైలో రూ.62వేలు, చెన్నైలో కిలో వెండి రూ.68,500, బెంగళూరులో రూ.68,500, హైదరాబాద్‌లో కిలో వెండి రూ.68,500, విజయవాడలో రూ.68,500, విశాఖపట్నంలో రూ.68,500లుగా కొనసాగుతోంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14